
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
19-8-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 201 పేజీలు: 10+4 వెల: 6.50

దేశంలో గంటకు నలుగురిపై అత్యాచారం 5
సఫాయి కర్మచారికి 9 లగ్జరీ కార్లు 7

# సింఘ్వీతో రాష్ట్రానికి మేలు



ఆదివారం సిఎల్పీ సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో డి.సిఎం భట్టి, సింఘ్వీ

## అందుకే తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపుతున్నాం
## విభజన చట్ట సమస్యలను ఆయన పరిష్కరించగలరు
## సిఎల్పీ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు సింఘ్వీని పరిచయం చేసిన ముఖ్యమంత్రి రేవంత్
## ఆయన రాజ్యసభ అభ్యర్థిత్వాన్ని ఆమోదించిన రాష్ట్ర కాంగ్రెస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు18:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం అమలులో అనేక రాజ్యాంగ,న్యాయపరమైన చిక్కులు,అవాంతరాలు ఉత్పన్నమయ్యాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 2014 పునర్విభజన చట్టాన్ని పదేళ్ల పాటు కేంద్రం అమలు చేయలేదని, పునర్విభజన చట్టంలోని అంశాలను చట్టసభలతో పాటు సుప్రీంకోర్టులో బలంగా వాదన వినిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అందుకే రాజ్యాంగ నిపుణుడు, న్యాయకోవిదుడు అభిషేక్ మనుసింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలని అధిష్ఠానాన్ని కోరామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ పేరును ప్రతిపాదించిన వెంటనే ఆమోదించినందుకు అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఆదివారం సాయంత్రం గచ్చిబౌలిలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో జరిగిన సిఎల్పీ సమావేశంలో అభిషేక్ మను సింఘ్వీని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలకు సిఎం పరిచయం చేశారు.కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి సిఎల్పీ నేతలు మద్దతు తెలపగా, వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిగా అభ్యర్థిత్వాన్ని సింఘ్వీని ఆమోదించినందుకు అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలుపుతూ సిఎల్పీ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అపరిష్కృతమైన సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో న్యాయస్థానాల్లో అభిషేక్ మను సింఘ్వీ గట్టిగా వాదిస్తారని తెలిపారు. మాజీ ఎంపీ కె.కేశవరావు పెద్ద మనుసుతో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారన్నారు. సోమవారం ఉదయం అసెంబ్లీలో

>>2

సింఘ్వీ హైదరాబాద్‌లో బిజీబిజీ 7



## కోల్‌కతా హత్యాచారంపై 'సుప్రీం' విచారణ
## కేసును సుమోటోగా స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం
## సిజెఐ చంద్రచూడ్ ఆధ్వర్యంలోని ధర్మాసనం రేపు విచారణ
## కాలేజీ మాజీ ప్రిన్సిపల్‌ను ప్రశ్నిస్తున్న సిబిఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** కోల్‌కతా ఆర్జీకార్ ఆసుపత్రిలోని ట్రైనీ మెడికల్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారం కేసును సుప్రీం కోర్టు విచారణకు స్వీకరించింది. చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోనిబెంచ్ సువోమోటోగా ఈకేసును విచారణచేస్తుంది. పిటిషన్ మంగళవారం బెంచ్‌పైకి వస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.మరోవైపు వైద్యులు తమ నిరసనలను కొనసాగిస్తూనే ఉన్నారు. భారతీయ వైద్యుల సంఘం (ఐఎంఎ) ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా 24 గంటల సమ్మెనిర్వహించిన వైద్యులు, పారామెడికల్ సిబ్బంది,నర్సులు కొన్ని చోట్ల విధుల్లోకి చేరినట్లు వార్తలు వస్తున్నా మరికొన్ని చోట్ల ఇప్పటికీ సమ్మెలోనే ఉన్నట్లు తేలింది. ఇదిలా ఉంటే కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ తన దర్యాప్తును వేగంచేసింది. ప్రధాననిందితుడు సంజయ్‌రాయ్ మానసికస్థితిపై పరీక్షలు

>>2

# ఆరారార్‌కు అన్నీ 'బ్రేక్'లే!



## ముందుకు సాగని భూ సేకరణ
## భూ సర్వేలను సైతం వ్యతిరేకిస్తున్న రైతులు
## కోర్టు వాజ్యాలు, అటవీ అనుమతులపై ఇంకా అనిశ్చితి
## బడ్జెట్‌లో కేటాయింపులు రూ.1525కోట్లు

**హైదరాబాద్,ఆగస్టు 18,ప్రభాతవార్త:** హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్‌కు భూసేకరణకు అటవీశాఖ అనుమతులు,కోర్టువాజ్యాలు రాష్ట్ర ప్రభుత్వంకు ప్రతిబంధకంగా మారింది. రాష్ట్రప్రభుత్వం ఉత్తరభాగంలో దాదాపు 87.95శాతం భూమిని రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కోసం సేకరించింది. కేంద్ర రహదారి రవాణశాఖ మంత్రి నితిన్ గడ్కారి రాష్ట్రప్రభుత్వం భూసేకరణ చేసి ఇస్తే వెంటనే రహదారి పనులు నిర్మిస్తామని ప్రకటించారు క్షేత్రస్థాయిలో చూస్తే భూనిర్వాసితుల నుంచి వ్యతిరేకత, కోర్టు కేసులు, పర్యావరణ అటవీశాఖ అనుమతులు వంటి సవాళ్ళు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రీజినల్ రింగ్ రోడ్ ఎలాగైనా నిర్మాణంపనులు త్వరగా చేపట్టాలనే తపనతో ఉంది. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ప్రభుత్వం ఇస్తుండగా మారోవైపు భూనిర్వాసితులు కూడా అంతే పట్టుదలతో భూమిని చేజార్చుకోకుండా ఉండేందుకు వ్యతిరేకిస్తున్నారు. సంగారెడ్డి పట్టణ సమీపంలోని పెద్దాపూర్‌లో సర్వేకు వచ్చిన రెవెన్యూ అధికారులను నిరసనలతో గత వారం రోజు క్రితం నిలువరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేసిసెప్టెంబర్ రెండోవారంలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకొని కోర్టుకేసులు త్వరగా పరిష్కారం చేసేందుకు తగిన వ్యూహారచన చేయాలని ఆమె కోరారు. కేంద్ర ప్రభుత్వం భూసేకరణ జరిపితేనే పనులు ప్రారంభిస్తామని ఖరాఖండిగా చెప్పడంతో రంగారెడ్డి,మెదక్, సంగారెడ్డి, యాదాద్రి,సిద్దిపేట, జిల్లాల కలెక్టర్ల రోడ్లుభవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వివాస్‌రాజు,ప్రభుత్వ సలహాదారులు శ్రీనివాసరాజు,రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీశాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, ఆర్అండ్‌బి ప్రత్యేక కార్యదర్శి హరిచందన,సంయుక్త కార్యదర్శి హరీష్‌లు ప్రత్యేకంగా సమావేశం కావడం రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణ అంశంకు ఎంత ప్రాధన్యత ఉందో తెలుపుతోంది. మరోవైపు లోక్‌సభలో నితిన్‌గడ్కారి ఈటెల రాజేందర్ ప్రశ్నకు సమాధానం చెబుతున్న సమయంలోనే సంగారెడ్డి జిల్లా పెద్దాపూర్‌లో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి త్రిపుల్‌ఆర్ రోడ్‌కోసం భూసర్వే ప్రక్రియ మొదలు పెట్టగా రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. రైతులు సర్వేను అడ్డుకొన్నారు తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ చేసిన తరువాతనే ప్రాంతీయ రింగ్ రోడ్ చేపడుతామని కేంద్రప్రభుత్వం

>>7



# రోల్ మోడల్‌గా కాకతీయ టెక్స్‌టైల్ పార్కు
### -మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హన్మకొండ(పరకాల)- ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో రూ. 5కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు, రూ.11.74 కోట్లతో అమృత్ 2.0 పథకానికి సంబంధించిన పనుల ప్రారంభోత్సవానికి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా పరకాలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేరుకోగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య తదితరులు పూలమొక్కలు పుష్పగుచ్ఛాలను అందించి ఘనంగా స్వాగం పలికారు. మున్సిపాలిటీ ఆవరణంలో అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాపలకాలను ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పరకాల మున్సిపాలిటీ కార్యాలయంఒల పరకాల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార

>>2




# త్వరలోనే రైతు కృతజ్ఞత సభ
### ఢిల్లీకి వెళ్లి సోనియా, రాహుల్‌ను పిలుస్తా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు18:** వరంగల్ ఆర్ట్స్ కాలేజీ వేదికగా 2022 మే 6న రాహుల్‌గాంధీ ప్రకటించిన డిక్లరేషన్‌లోని హామీ మేరకు రెండు లక్షల రూపాయల వరకు రుణాలున్న రైతులకు మాఫీ చేశామని, విజయోత్సవ సభగా అదే వేదికపై రాహుల్‌గాంధీ కృతజ్ఞతా సభకు ఇంకా తేదీలు ఫిక్స్ కాలేదని,తొందర్లోనే ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సచివాలయం ముందు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహా విష్కరణ కార్యక్రమాన్ని తొలుత ఈనెల 20న నిర్వహించాలని బావించామని, కానీ అనుకున్నట్లుగా డేట్‌లు ఖరారు కాకపోవడంతో వాయిదా వేసుకున్నామని సిఎం వివరణ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం సిఎల్పీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణతో పాటు రైతు కృతజ్ఞతా సభ తొందరల్లోనే ఉంటుందని,ముఖ్య అతిథులుగా వచ్చే సోనియాగాంధీ,రాహుల్ గాంధీని డిల్లీ వెళ్లి కలిసి మాట్లాడిన తర్వాత స్పష్టత వస్తుందన్నారు. మొదట్లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ఈనెల 20న

>>2


ఆదివారం రవీంద్రభారతిలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నంప్రభాకర్ తదితరులు

# పాపన్న పర్యాటక కేంద్రానికి 4.7 కోట్లు
### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
## కులగణన తర్వాతే స్థానిక ఎన్నికలు : మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 18 ప్రభాతవార్త:** సర్దార్ పాపన్న జీవితం స్ఫూర్తిదాయకంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు నుండి పాపన్న పుట్టిన సర్వాయిపేట గ్రామం నుండి కిలాషాపూర్ ప్రాంతాల వరకు పెద్దయెత్తున అభివృద్ధిపరిచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది రాష్ట్ర ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజలందరూ దర్శించి ఆయన జీవితచరిత్ర తెలుసుకొని ఆదర్శంగా స్ఫూర్తిపొందుతారన్న ఆలోచనతో ప్రభుత్వం 4కోట్ల70లక్షల రూపాయలను ఈ కేంద్రాన్ని అభివృద్ధిపరచడానికి ఈరోజే జీఓ విడు దల చేశామని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు

>>2

# 40% మందికే రుణమాఫీ!
### ఖర్గే, రాహుల్‌కు కెటిఆర్ లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు18:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ అంశంలో రైతుల పట్ల నమ్మక ద్రోహానికి పాల్పడిందంటూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని

>>2

# 40% మందికే రుణమాఫీ!

>> బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు రుణమాఫీపై ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే,ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఆదివారంనాడు లేఖ రాశారు. రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరఫున లేఖ రాస్తున్నట్లు పేర్కొన్నారు. సిఎం చెబుతున్న లెక్కలకు,క్షేత్ర స్థాయి వాస్తవాలకు మధ్య తేడా ఉంది. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతుందరికీ రూ.2లక్షల రుణమాఫీ హామి ఇచ్చారు.కానీ,రాష్ట్రంలో 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారు. రూ.40వేల కోట్ల రుణమాఫీ అని కేవలం, రూ.17వేల కోట్లే చేశారు. రుణమాఫీ చేయకుండా రైతులను నట్టేట ముంచారు. వారి తరఫున బిఆర్ఎస్ పోరాడుతుందని కెటిఆర్ లేఖలో పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన మాటను రాహుల్‌గాంధీ నిలబెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారని,ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. రైతులదరికీ రుణమాఫీ చేయకుంటే వారి తరఫున కాంగ్రెస్ పార్టీపై పోరాడతామని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని కెటిఆర్ చెప్పారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తేనే రూ.17వేల కోట్లు ఖర్చయిందని... ఏకంగా 36లక్షల మంది రైతులు రుణవిముక్తులై లబ్ధి చేకూరిందన్నారు. అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని నమ్మబలికి, మూడు విడతలుగా మోసం చేస్తూ చివరికి రైతులను ఉసూరుమనిపించారని తెలిపారు. 47లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి, కేవలం 22 లక్షల మందికి తూతూ మంత్రంగా చేయడం కాంగ్రెస్ సర్కారు అసమర్థతకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందన్నారు. కాంగ్రెస్ సర్కార్ తన వైఖరి మార్చుకొని రాష్ట్రంలోని అన్నదాతలందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, అన్నదాతల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నేడు రాఖీ పౌర్ణమి.. నేడే సూపర్ బ్లూ మూన్



## ఆకాశంలో మరో అద్భుతం
## భూమికి చేరువలో చంద్రుడు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సోమవారం నాడు ఆకాశంలో మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది. శ్రావణమాస పౌర్ణమి సందర్భంగా ఆకాశంలో సోమవార ం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు చంద్రుడు సాధారణ సమయాలలో కంటే మరింత ప్రకాశవంతంగా కనిపించనున్నాడు. ఈ ఏడాది ఇదే మొదటి సూపర్ బ్లూ మూన్ కావడం గమనార్హం. గత ఏడాది అధిక శ్రావణ మాసంలో ఇదే ఆగస్టు నెలలో పౌర్ణమి రోజున సూపర్ బ్లూ మూన్ సంభవించగా ఏడాది తరువా త తిరిగి ఆగస్టు నెలలో శ్రావణ మాసంలో మరోదఫా ఇది పునరావృత్తమవుతోంది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ అరుదైన దృశ్యం కనువిందు చే యనుంది. సాయంత్రం ఆరు గంటల సమయంలోనే పౌర్ణమి చంద్రుడు ఆకాశంలో దేదీపమానంగా ప్రకాశించనున్నా రాత్రి ఎనిమిది గంటల తరువాత సూపర్ బ్లూ మూన్ తేజోమయంగా కనిపించనుంది. మంగళవారం తెల్లవారుజామున 5.32 గంటల వరకు ఇది కనిపిస్తుంది. అయితే పౌర్ణమితరువాత వరుసగా 3రోజుల పాటు సూపర్ బ్లూ మూన్ ప్రభావం వల్ల చంద్రుడు సాధారంకన్నా ఎక్కువ వెలుగులు చిమ్మనున్నాడు. ఇంతకు బ్లూ మూన్, సూపర్ మూన్ అంటే ఏమిటో ఒకసారి పరిశీలిస్తే...సూపర్ మూన్ అంటే చంద్రుడు భూమికి దగ్గరగా వచ్చినపుడు సంభవిస్తుంది. ఆ సమయంలో చంద్రుడు కాస్త నీలం రంగులో సాధారణం కంటే 14 శాత ం పెద్దదిగా 40 శాతం ప్రకాశవంతంగా కనువిందు చేస్తాడు. సాధారణంగా బ్లూ మూన్ వ్యవధి ఐదారు గంటలు మాత్రమే వుండగా సోమవారం నాటి సూపర్ బ్లూ మూన్ దీనికి భిన్నంగా తొమ్మిదిన్నర గంటలకు పైగా కనువిందు చేయనుంది. ఇంత ఎక్కువ కాలంపాటు చంద్రుడు ప్రకాశించడాన్ని శాస్త్రవేత్తలు సూపర్ మూన్‌గా స్టర్జ న్ మూన్ అని కూడా పిలుస్తుంటారు. నిండు పున్నమి రోజున 25 శాతం బ్లూ మూన్‌లు సంభవిస్తుంటాయి. కానీ ఇందులో మూడు శాతం నిండు పున్నమిలే సూపర్ బ్లూ మూన్స్‌గా వుంటాయి. సోమవారం నాటి సూపర్ బ్లూ మూన్ ఇలాంటిదేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. సోమవారం నాడు ఆవిష్కృతం కానున్న సూపర్ బ్లూ మూన్ ఇదే ఏడాదిలో సెప్టెంబర్ 18, అక్టోబర్ 17, నవంబర్ 15 తేదీల్లోనూ కనువిందు చేయనున్నాయి. కాగా సూపర్ బ్లూ మూన్ రోజున చంద్రుడు ఎక్కువ ప్రకాశ వంతంగా కనిపించినా కొంతమేర నీలం రంగు మినహా మిగతా విషయంలో పెద్దగా తేడా వుండదని శాస్త్రవేత్తలు అంటున్నారు. సగటున రెండు నుంచి రెండున్నర సం వత్సరాలకు ఒకసారి ఆకాశంలో బ్లూ మూన్ ఏర్పడుతుందని అయితే చాలా కాలం తరువాత వరుసగా రెండవ ఏడాది కూడా ఇది ఏర్పడిందని శాస్త్రవేత్తలు చెబుతు న్నారు. ఇదంతా ఖగోళంలో ఏర్పడే మామూలు పరిణామాలేనని వారంటున్నారు. చంద్రుడు భూమికి కొంత దగ్గరగా వచ్చే క్రమంలో ఇటువంటివి సంభవిస్తుంటాయని వారంటున్నారు.




బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆదివారం ఆందోళన చేస్తున్న పలు హిందు సంస్థల సభ్యులు

# పర్యాటక కేంద్రంగా పాపన్న సర్వాయిపేట

>> భట్టివిక్రమార్క తెలిపారు. రాజ్యాన్ని అధిష్టించాలని, పాలించాలని బడుగులకు అవకాశాలు ఇవ్వాలని చెప్పిచూపించిన సర్వాయి పాపన్న జీవితం ఇందిరమ్మ రాజ్యానికి ఆదర్శం, స్ఫూర్తిదాయకమని, అందుకే ప్రభుత్వ పరంగా సర్వాయిపాపన్న 374వజయంతిని బలహీనవర్గాలకు సందేశంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. పాపన్న విగ్రహాన్ని నగరంలో ప్రధాన ప్రాంతంలో తప్పక ప్రతిష్టిస్తామని హామీనిచ్చారు. పాపన్న జీవితచరిత్రను ప్రచారం చేయడానికి నిధుల కొరత లేదని, బిసి సంక్షేమశాఖ ప్రణాళికలు రూపొందిస్తే ఆమోదిస్తామని భరోసానిచ్చారు. విద్య సామాన్యులకు చేరాలనే ధ్యేయంతో గ్రామాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుచేసి వాటిని నాలెడ్జ్ సెంటర్లుగా ఏర్పాటుకు 5వేల కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు. చివరిగా పాపన్నగౌడ్ ఆలోచనలనే ఈ రాష్ట్ర ప్రజాప్రభుత్వం అమలు చేస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తన సందేశంగా తెలుపుమన్నట్లు మల్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమశాఖ, శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ, తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆదివారం ఉదయం కమిటీ ఛైర్మన్ శ్రీకాంత్‌గౌడ్ నిర్వహణలో శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 374వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, విశిష్ట అతిథి మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తదితర ప్రముఖులతో కలిసి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గోల్కొండ కోటనుకొట్టిన పులిబిడ్డ అని, ఆనాడే సామాజిక ఆలోచనతో, సామాజిక దృక్పథంతో అన్నికులాలను కలుసుకొని రాజ్యాధికారం కోసం పోరాడారని అన్నారు. గౌడ్‌లు కూడా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నివర్గాలను కలుపుకొని విజయంవైపు అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, బిసి సంక్షేమశాఖ మంత్రిగా తానూ రాష్ట్రవ్యాప్తంగా కులగణనకు సిద్ధమయ్యామని, ఇప్పటికే 150కోట్లు కేటాయించడం జరిగిందని, కులగణన తర్వాత రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని పొన్నం స్పష్టం చేశారు. అలాగే ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహాన్ని తప్పక ప్రతిష్టిస్తామని హామీనిచ్చారు. సర్దార్ పాపన్న జీవితం, చరిత్ర, ఆశయాలు మార్గదర్శకమని, సమాజం కోసం అందరూ పనిచేయాలన్నారు. తన నియోజకవర్గంలో ఎల్లమగుడి, ఎల్లమ్మ చెరువులను సర్వాయి పాపన్న కట్టారని చెప్పారు. ఇక గీత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, గీతకార్మికులెవ్వరూ చనిపోకూడదని మొదటిదశలో 10వేలమందికి సేఫ్టీ మోకులు అందిస్తున్నామని, 2లక్షలకుపైగా మందికి ఇవి అందిస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మోపెడ్‌లు కూడా అందిస్తామని భరోసానిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారద, సత్యనారాయణగౌడ్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, జి.బాలమాయదేవి, బి.సైదులు, కె.అరోల్‌కుమార్, డా. మల్లయ్యభట్, ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోల్ మోడల్‌గా కాకతీయ టెక్స్‌టైల్ పార్కు

>> పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆయా శాఖ అధికారులతో సమీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుతో ఈ ప్రాంత అభివృద్ధి రూపురేఖలు మారనున్నాయని అన్నారు. రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కొరియా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి టెక్స్‌టైల్ పార్కుకు సంబంధించి పెద్ద కంపెనీలతో చర్చలు జరుపాలని, ఆయ సంస్థల ప్రతినిధులు కొద్ది రోజుల్లో ఇక్కడ పర్యటించి టెక్స్టైల్ పార్కులో పరిశ్రమలు పెట్టడానికి సముచిత వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇది శుభవార్త అని అన్నారు. వరంగల్, హన్మకొండ మీదుగా వెళ్తున్న జాతీయ రహదారికి భూసేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం విలువైన భూములు అనేది వాస్తవమని, ప్రజలకు, రైతులకు ఎవరికి ఇబ్బంది లేకుండా పరిహారం అందిస్తామన్నారు. భూములు ఇస్తున్న రైతులకు మంచి పరిహారం అందిస్తుందని, ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజలకు రైతులకు అనుకూలంగా ఉండే విధంగా మంచి పరిహారం అందించాలని ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు. హైవే కోసం భూములు ఇస్తున్న రైతులకు 40 శాతం వరకు పరిహారం అందించినట్లు పేర్కొన్నారు. మిగతా పరిహారాన్ని అందించేందుకు స్థానిక శాసన సభ్యులు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి రాభోయే కొద్ది రోజుల్లో గ్రీన్ పీల్డ్ హైవే కోసం కావాల్సిన మొత్తం ఏరియాను కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌హెచ్‌కు రాష్ట్ర ప్రబుత్వం తరుపున అందజేయనున్నట్లు తెలిపారు. వాటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేస్తుందన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 18/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 757845
2nd Prize Rs.7000/- 31852
3rd Prize Rs.3500/-
12508 13785 33535 43935 51895
55748 65471 79483 80887 85874
4th Prize Rs.200/-
0121 0260 2545 2857 4442
5731 6502 8233 9293 9365
5th Prize Rs.100/-
0006 0628 2301 2418 4835
5343 5493 5904 7066 8388
6th Prize Rs.50/-
0009 1653 3508 5136 7534 9092
0024 1658 3715 5552 7575 9178
0103 1687 3816 5862 7615 9288
0131 1755 3906 5939 7794 9301
0172 1795 3950 6099 7931 9337
0485 2019 4213 6123 8071 9419
0625 2042 4343 6153 8095 9532
0735 2204 4382 6157 8165 9578
0766 2239 4388 6327 8223 9594
0977 2820 4661 6439 8275 9677
0987 2840 4680 6458 8321 9733
1074 2982 4702 6567 8740 9768
1153 3084 4750 6629 8783 9770
1352 3148 4890 6689 8890 9874
1399 3353 4986 7012 8924 9954
1472 3395 5039 7158 8938
1513 3439 5092 7417 9003

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 026582
2nd Prize Rs.7000/- 50225
3rd Prize Rs.3500/-
05505 11955 23181 23312 27647
27840 42901 61107 75067 87424
4th Prize Rs.200/-
0209 1354 1619 3338 3831
4524 4583 6601 7675 9111
5th Prize Rs.100/-
0381 0404 3036 3837 3894
3899 4132 4979 5485 5874
6th Prize Rs.50/-
0161 1664 3197 5552 7529 8911
0331 1682 3202 5955 7554 8920
0349 1712 3286 5993 7562 8936
0498 1960 3397 6138 7584 9018
0591 1969 3566 6180 7767 9043
0654 2114 3574 6326 7776 9124
0783 2360 3604 6334 7777 9319
0838 2424 3605 6517 7805 9418
1026 2535 3836 6518 7929 9423
1052 2601 4096 6546 8026 9580
1068 2609 4177 6752 8242 9653
1253 2658 4302 6768 8340 9699
1341 2669 4322 6792 8360 9732
1377 2741 4868 7117 8552 9849
1424 2975 5013 7256 8619 9895
1471 3028 5339 7277 8662
1493 3150 5458 7298 8873

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 792722
2nd Prize Rs.7000/- 30318
3rd Prize Rs.3500/-
05407 06128 06411 15292 19272
23599 45858 46819 56166 70208
4th Prize Rs.200/-
0846 1151 1973 2203 2496
6814 8205 9152 9375 9975
5th Prize Rs.100/-
0395 1057 1739 2431 2434
2981 4172 5345 5980 9162
6th Prize Rs.50/-
0049 1531 3247 4854 6428 8253
0061 1626 3379 4856 6794 8505
0072 1753 3454 4936 6898 8582
0138 1773 3477 5150 7141 8620
0154 1864 3488 5176 7276 8697
0169 1917 3572 5227 7318 8842
0454 1941 3584 5386 7363 8901
0582 2017 3676 5546 7377 9024
0583 2035 3791 5549 7455 9053
0697 2115 3864 5599 7514 9077
0770 2435 3946 5614 7697 9282
0771 2821 4000 5932 7749 9594
0795 2866 4141 5939 7804 9886
1091 2900 4479 5990 8128 9923
1105 2978 4494 6035 8153 9943
1348 3121 4499 6192 8211
1379 3180 4763 6383 8220

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 326235
2nd Prize Rs.7000/- 70490
3rd Prize Rs.3500/-
01954 06302 38384 41921 45094
47905 61963 63307 93098 94255
4th Prize Rs.200/-
0285 2378 3459 4051 4278
4561 4660 5118 6446 8070
5th Prize Rs.100/-
1851 2038 2680 3940 3967
4109 5402 6835 8762 8961
6th Prize Rs.50/-
0042 1248 3233 4505 6152 7801
0146 1250 3320 4553 6153 8060
0157 1572 3321 4610 6255 8262
0211 1690 3559 4637 6404 8330
0213 1820 3576 4667 6485 8377
0315 1836 3657 4775 6526 8524
0458 1928 3737 4965 6555 8796
0524 1932 3807 4978 6597 8846
0570 1957 3929 5029 6601 9025
0665 2001 3937 5033 6847 9055
0733 2230 4166 5039 6849 9088
0762 2253 4193 5058 7101 9402
0837 2292 4194 5069 7218 9503
0897 2362 4355 5501 7243 9625
1023 2577 4404 5555 7382 9939
1125 2875 4413 5647 7421
1174 2901 4491 5959 7776

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 719143
2nd Prize Rs.7000/- 73041
3rd Prize Rs.3500/-
04315 12352 32934 33380 36813
46440 82106 88099 97361 98611
4th Prize Rs.200/-
0138 0447 2522 2886 3335
4798 4821 5495 6068 6553
5th Prize Rs.100/-
0055 0643 2554 4141 4609
4699 5454 5707 8710 9793
6th Prize Rs.50/-
0073 2288 3904 5346 7008 8595
0299 2411 3947 5385 7051 8613
0320 2590 4024 5445 7068 8715
0712 2598 4217 5664 7302 8747
0741 2670 4258 5706 7422 8769
0868 2682 4330 5765 7450 8856
1080 2738 4368 5966 7626 8884
1083 2782 4535 6089 7633 8951
1154 2795 4615 6296 7758 8985
1213 2882 4809 6298 7867 9027
1236 3007 4835 6451 8116 9128
1401 3026 4859 6510 8203 9452
1627 3217 4934 6533 8263 9511
1895 3399 4936 6892 8364 9650
1932 3522 5148 6903 8408 9837
2191 3599 5218 6937 8463
2256 3844 5229 6949 8584

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 664914
2nd Prize Rs.7000/- 59678
3rd Prize Rs.3500/-
00119 07260 08909 26514 46102
61143 63305 67329 71098 97655
4th Prize Rs.200/-
0083 6168 6692 6808 8583
8695 8726 8783 8933 8970
5th Prize Rs.100/-
0460 0739 1153 1869 2793
6383 6583 8659 8852 9388
6th Prize Rs.50/-
0021 1362 3476 5204 6683 8798
0087 1664 3532 5353 6853 8886
0191 1893 3597 5513 6856 8935
0204 2010 3614 5554 6923 8937
0220 2052 3841 5645 7015 8954
0266 2109 3879 5648 7221 9028
0331 2320 3919 5973 7347 9081
0401 2450 4052 6029 7425 9197
0409 2479 4230 6041 7472 9305
0449 2630 4253 6097 7566 9417
0647 2659 4269 6210 7925 9429
0834 2728 4304 6218 7982 9646
0877 2783 4459 6341 8087 9760
0927 3045 4604 6357 8096 9786
0959 3090 4632 6384 8421 9858
1139 3235 4982 6492 8622
1150 3412 5179 6680 8678

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/08/2024
M.R.P. ₹.2/-

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 568269
2nd Prize Rs.7000/- 01114
3rd Prize Rs.3500/-
03458 09570 12392 18699 19480
71705 75759 79339 80319 94006
4th Prize Rs.200/-
1157 1469 3467 3599 5081
7378 7467 8290 9174 9939
5th Prize Rs.100/-
0213 0342 3236 3343 4253
4343 5401 7169 9191 9374
6th Prize Rs.50/-
0111 2261 3986 5199 6570 8270
0203 2399 3990 5211 6663 8466
0235 2419 3998 5279 6698 8476
0470 2445 4079 5305 6742 8541
0506 2596 4204 5319 6807 8677
0644 2641 4346 5365 6999 9029
0917 2654 4357 5369 7249 9205
0921 2687 4370 5466 7260 9302
1214 2766 4377 5570 7323 9338
1404 2877 4412 5704 7451 9554
1678 2973 4539 5801 7561 9686
1683 3210 4579 5907 7608 9707
1885 3295 4585 5934 7614 9720
1896 3329 4652 6143 7635 9800
1962 3377 4672 6195 7656 9833
2117 3390 4802 6201 7708
2213 3394 5143 6255 7749

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 442690
2nd Prize Rs.7000/- 69165
3rd Prize Rs.3500/-
19565 32640 33010 35370 35743
37292 55683 74033 74145 88984
4th Prize Rs.200/-
1619 2502 3214 3566 4234
4615 7421 7948 8154 8345
5th Prize Rs.100/-
0164 0303 0711 2606 3071
3299 3539 4789 6193 9885
6th Prize Rs.50/-
0112 1492 2763 4680 6458 8502
0116 1618 2766 4860 6730 8599
0129 1629 2851 4941 6744 8610
0159 1821 2864 5182 6769 8833
0209 1917 3103 5185 6898 8891
0223 1928 3208 5208 6970 8974
0570 1964 3228 5333 7033 9029
0651 2016 3498 5696 7059 9177
0677 2022 3587 6019 7656 9179
0853 2108 3684 6066 7664 9225
1084 2268 3987 6261 7671 9458
1139 2490 4001 6262 7782 9601
1142 2584 4167 6297 7834 9743
1200 2652 4375 6332 7963 9747
1337 2666 4429 6348 7974 9922
1433 2715 4577 6421 8418
1455 2741 4619 6422 8459

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 138765
2nd Prize Rs.7000/- 37958
3rd Prize Rs.3500/-
09885 11863 13944 25442 38714
45843 45912 68114 89827 97784
4th Prize Rs.200/-
0845 1298 1892 2462 3516
4398 4886 6095 8208 9691
5th Prize Rs.100/-
1876 2587 2901 3353 4328
4501 6578 9007 9637 9760
6th Prize Rs.50/-
0028 2139 3445 5633 7719 8630
0109 2190 3844 5748 7737 8660
0112 2323 3964 5973 7740 8746
1015 2466 3965 6000 7837 8788
1097 2515 4035 6034 7840 8819
1101 2669 4073 6149 8091 8870
1141 2735 4091 6209 8096 8953
1186 2780 4333 6421 8220 9163
1242 2822 4641 6728 8230 9293
1363 2891 4656 6729 8307 9388
1497 2895 4705 6782 8310 9436
1529 2899 4831 7014 8319 9563
1618 3100 4851 7197 8357 9583
1736 3135 5121 7365 8431 9624
1819 3182 5299 7416 8600 9932
1943 3319 5445 7481 8624
2081 3427 5459 7704 8629

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 859770
2nd Prize Rs.7000/- 94389
3rd Prize Rs.3500/-
15519 26738 37652 48491 59294
61249 61815 72475 83580 94235
4th Prize Rs.200/-
0388 0959 4374 5244 6128
8032 8106 8694 8992 9359
5th Prize Rs.100/-
0192 1981 2966 3143 3951
4048 5293 5514 5735 6571
6th Prize Rs.50/-
0002 1461 3324 4152 5938 8011
0045 1539 3413 4254 6439 8104
0170 1703 3450 4491 6516 8165
0188 1729 3453 4513 6670 8185
0292 1790 3561 4940 6706 8414
0435 1828 3612 5004 6884 8457
0493 1832 3618 5320 7109 8573
0675 1914 3712 5367 7204 8699
0749 1935 3808 5484 7245 9182
0872 2242 3818 5494 7329 9270
0962 2284 3837 5571 7362 9341
1066 2492 3888 5602 7463 9749
1082 2506 4052 5625 7556 9805
1241 2721 4062 5688 7700 9812
1295 3021 4109 5747 7799 9905
1405 3180 4130 5792 7885
1427 3192 4149 5893 8004

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 836723
2nd Prize Rs.7000/- 58179
3rd Prize Rs.3500/-
14239 25138 36334 47466 58811
69566 71504 82523 82797 93810
4th Prize Rs.200/-
0008 1259 1973 5483 5775
5801 7857 9150 9613 9877
5th Prize Rs.100/-
0270 3336 3387 5312 5511
7623 8339 8367 8927 9954
6th Prize Rs.50/-
0106 2013 3721 5153 6474 8119
0298 2094 3788 5195 6497 8167
0456 2095 3966 5557 6635 8193
0549 2231 4335 5575 6818 8217
0826 2516 4404 5598 7027 8331
0982 2525 4407 5644 7201 8384
0997 2704 4415 5723 7336 8534
1169 2876 4446 5732 7347 8671
1260 2889 4528 5743 7510 8696
1263 2984 4577 5791 7515 8748
1278 2995 4767 5819 7578 8838
1281 3070 4839 5863 7701 9035
1580 3239 4848 5960 7819 9368
1670 3447 4905 6307 7821 9766
1834 3457 4931 6366 7900 9874
1899 3490 4996 6400 8010
2012 3640 5003 6456 8069

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 933408
2nd Prize Rs.7000/- 63579
3rd Prize Rs.3500/-
08903 23459 25182 33171 37988
38715 61407 62014 88814 92335
4th Prize Rs.200/-
0592 2600 2814 2844 3352
5606 6181 6793 7511 9143
5th Prize Rs.100/-
1449 1904 4361 5956 6093
8015 8136 8352 8653 9302
6th Prize Rs.50/-
0052 2460 4191 5422 7055 9295
0189 2529 4195 5450 7309 9324
0326 2537 4351 5536 7365 9330
0346 2817 4617 5777 7433 9466
0602 2838 4741 5835 7735 9477
0707 2925 4849 5901 8014 9487
0739 2981 4888 5976 8050 9540
1041 3012 4895 6064 8091 9600
1313 3119 4901 6164 8119 9615
1330 3236 4905 6187 8162 9678
1412 3479 4907 6188 8327 9681
1684 3596 4958 6638 8345 9870
1718 3886 4973 6651 8534 9875
2061 3957 5110 6758 8747 9940
2142 3958 5171 6835 8991 9992
2193 4132 5370 6896 8994
2357 4140 5375 6983 9095




రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన అభిషేక్ సింఘ్వీకి అభినందనలు తెలుపుతున్న సిఎం రేవంత్

# సింఘ్వీతో రాష్ట్రానికి మేలు

>> అభిషేక్ సింఘ్వీ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేస్తారని తెలిపారు.అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులందరూ అసెంబ్లీకి రావాలని, నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు. విభజన హామీలలో మనకు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చట్టబద్ధత కల్పించారని, కానీ అవి ఏవీ అమలు కాలేదన్నారు. వాటిపై చట్టసభలలో మాట్లాడటంతో పాటు కోర్టులలో కూడా అభిషేక్ సింఘ్వీ మాట్లాడుతారన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు అసెంబ్లీలోని సిఎల్పీ కార్యాలయానికి ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీలంతా హాజరు కావాలని, తనతో పాటు,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సమక్షంలో 11 గంటలకు అభిషేక్ మనుసింఘ్వీ నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. సిఎల్పీ సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి,కాలే యాదయ్య తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

అభిషేక్ మను సింఘ్వీ రాజ్యసభ ఎంపీ కావడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి మేలు జరుగుతుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన న్యాయవాదిగా తెలంగాణకు సంబంధించిన పలు కేసులలో సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారని గుర్తు చేశారు. భారతదేశంలో నంబర్ వన్ న్యాయవాదుల్లో ఆయన కూడా ఒకరని మంత్రి తెలిపారు. అలాంటి వ్యక్తి రాష్ట్రం నుంచి పోటీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఆయన తండ్రి ఎలెన్ సింఘ్వీ బ్రిటన్ దేశానికి భారత రాయబారిగా వ్యవహరించారని, లోక్‌సభ ఎంపీగా ఉంటూనే సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పనిచేశారని మంత్రి తెలిపారు. తండ్రి అడుగుజాడల్లోనే అభిషేక్ సింఘ్వీ నడుస్తూ కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

**ఎఐసిసి పెద్దలకు కృతజ్ఞతలు: అభిషేక్ సింఘ్వీ**

నాకు రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించినందుకు ఎఐసిసి పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అభిషేక్ సింఘ్వీ ప్రకటించారు.మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను,ఎమ్మెల్సీలను రాజ్యసభ సభ్యులను, ఎంపీలను కలిశారు. రాష్ట్రంకు రావాల్సిన హక్కుల విషయంలో తాను మాట్లాడుతూనే ఉంటానన్నారు.



ఆదివారం సిఎల్పీ సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు

## వారం - వర్జ్యం

తేది : 19-08-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి రా.11.56,
శ్రవణం ఉ.8.10, ధనిష్ట తె.5.45,
వర్జ్యం ఉ.11.45-1.12,
దు.మ.12.45-1.36, 2) మ.3.17-4.08
శుభసమయం : ఉ.6.30-7.10,
సా.4.10-5.01
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**వృషభం :** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**మిథునం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. బాధ్యతలు నెర వేరుస్తారు.

**సింహం:** నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. పరపతి పెరుగుతుంది.

**కన్య :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు.

**తుల :** రాజకీయ, కళారంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు.

**ధనుస్సు:** ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు కలిసి వస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం:** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సాంకేతిక విద్యాలపై ఆసక్తి.

**కుంభం:** సొంత ఆలోచనలతో ముందుకు సాగడం మంచిది. ప్రత్యర్థులపై పట్టు సాధిస్తారు.

**మీనం :** ఉద్యోగులకు ఏర్పడిన చికాకులు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రైతు కృతజ్ఞత సభ

>> రాష్ట్రంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ నేతలకు సమాచారం అందింది. ఈనెల 20న రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సచివాలయం ముందు ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు సోనియాగాంధీని సిఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఆమెతో పాటు రాహుల్‌గాంధీ కూడా వస్తున్నందున అదే రోజున వరంగల్‌లో రైతు రుణమాఫీ విజయోత్సవ సభను నిర్వహించాలని భావించారు. కానీ,కొన్ని అనివార్య కారణాలతో వరంగల్‌సభను వాయిదా వేశారు.కానీతేదీలు ఇంకా ఖరారు కాకపోవడంతో రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమం వాయిదా పడింది.

# 'సుప్రీం' విచారణ

>> నిర్వహించింది. కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ లైబొరేటరీస్‌కు చెందిన ఐదుగురు నిపుణుల బృందం సిబిఐ పర్యవేక్షణలో నిందితుడు సంజయ్‌రాయ్‌కు మానసిక పరీక్షలునిర్వహించనున్నారు. నగరానికి చేరిన ఈ బృందం ముందుగా సిద్ధంచేసిన జాబితానుంచి ప్రశ్నలు అడుగుతారు. ఈపరీక్షల అనంతరం కోర్టు అనుమతితో బ్రెయిన్ మ్యాపింగ్, లైడిటెక్టర్, నార్కో అనాలిసిస్ వంటిపరీక్షలు నిర్వహించినున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కోల్‌కత్తా ఆర్జీకార్ ఆసుపత్రి వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపాల్‌ను మూడోరోజు కూడా ప్రశ్నించింది. అంతేకాకుండా ప్రిన్సిపాల్‌కాల్ వివరాలను సేకరించింది. ఇదిలా ఉంటే తృణమూల్ ఎంపి సుఖేందుర్ శేఖర్‌రాయ్‌ను కోల్‌కత్తాపోలీసులు విచారణకు పిలిచారు. వైద్యవిద్యార్థిని రేప్‌హత్యకు సంబంధించి అవాస్తవాలనుప్రచారంచేయడంపై పోలీసులు ఆయనకు సమన్లుజారీచేసారు. ఈనెల 9వ తేదీ మృతురాలి దేహాన్ని గుర్తించిన తర్వాత మూడురోజులకు నేరం జరిగిన ప్రాంతానికి పోలీస్ జాగిలాలను పంపించారని సుఖేందు వ్యాఖ్యలుచేసారు. ఇందుకు సంబంధించి రాయ్‌కు నోటీసులు జారీచేసినట్లు కోల్‌కత్తాపోలీసులు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, కోల్‌కత్తా పోలీస్ కమిషనర్లను కస్టోడియల్ విచారణచేస్తే తప్ప విచారణ సవ్యంగా సాగదని సిబిఐ నిష్పాక్షికంగా వ్యవహరించాలంటూ వ్యాఖ్యలు చేసారు. మూడురోజుల తర్వాత జాగిలాలు వచ్చి ఏంచేసాయన్నది సుఖేందుశేఖర్‌రాయ్ ప్రశ్నలు గుప్పించారు. అయితే పార్టీలో సిటీ కమిషనర్ గోయల్ ఇంటరాగేషన్‌ను అన్నివర్గాలు అంగీకరించలేదు. కునాల్‌ఘోష్ అయితే తీవ్రంగా వ్యతిరేకించారు. కమిషనర్ తన శాయశక్తులా కృషిచేస్తున్నారని, ఆయన స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, తన పార్టీ సీనియర్ నాయకుడినుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం బాధాకరమని, వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కునాల్‌ఘోష్ చెప్పారు. కోల్‌కత్తా పోలీసులు సుఖేందుతోపాటు బిజెపి నాయకురాలు లాకెట్ ఛటర్జీ, మరో ఇద్దరు ప్రముఖ వైద్యులకు కూడా నోటీసులు జారీచేసారు.

## తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18:** తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ మహావీరుడికి నివాళి అర్పించారు. శతాబ్దాల కిందటి రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి, రాజకీయ-సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తిగా సర్వాయి పాపన్న చరితం అసామాన్యమైందని ముఖ్యమంత్రి కొనియాడారు. సర్వాయి పాపన్న స్పూర్తితో ప్రజాప్రభుత్వం వారి ఆశయాలను కొనసాగిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

## మహిళలను మహారాణులుగా చూడటమే ప్రభుత్వ లక్ష్యం

### డిప్యూటీ సిఎం భట్టి రాఖీ శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో మహిళలను మహారాణులుగా చూడటమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ అక్కాచెల్లెమ్మలకు ప్రజా ప్రభుత్వం పెద్దన్నగా అండగా ఉంటుందని తెలిపారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా వారి రక్షణే ధ్యేయంగా ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు. ఎన్నికలకు ముందు మహిళలకు హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ బస్సు రవాణా పథకాన్ని ప్రారంభించిందనీ, అలాగే, రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను మహిళలకు అందిస్తున్నదని పేర్కొన్నారు. అదే విధంగా డ్వాక్రా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను ఇచ్చామన్నారు. మహిళలకు ఆర్థికంగా స్వావలంబన కల్పించడానికి ఈ ఐదు సంవత్సరాల్లో వడ్డీ లేని రుణాలు రూ.లక్ష కోట్లను అందిస్తామన్నారు. ఒక అన్నగా, తమ్ముడిగా ఎప్పుడూ అండగా ఉంటాననీ, రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర సోదరీమణులకు డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు.

## అర్హులైన రైతుల రుణమాఫీ బాధ్యత సర్కారుదే: మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** అర్హత ఉన్న ప్రతీ రైతుకు వారి పంట రుణాలను మాఫీ చేసే బాధ్యత తమదేనని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో ఇప్పటి వరకూ కేవలం 2 లక్షల రూపాయల వరకూ కుటుంబ నిర్ధారణ జరిగిన ఖాతాదారులందరికీ పథకాన్ని వర్తింప చేశామని చెప్పారు. 2 లక్షల రూపాయల లోపు మిగిలి ఉన్న ఖాతాలకు కుటుంబ నిర్ధారణ చేసి వారికి కూడా చెల్లిస్తామన్నారు. ఇక 2 లక్షల రూపాయల పైన ఉన్న ఖాతాలకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వారు ముందు అంతకు మించి ఉన్న బాకీని చెల్లించినట్లయితే తదుపరి అర్హతను బట్టి మిగిలిన రుణాన్ని మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకర్ల నుండి వచ్చిన డేటా తప్పుగా ఉన్న వివరాలను మరల రైతుల నుండి సేకరిస్తున్నామని చెప్పారు.

## కుల గణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్ అమలుచేయాలి

### కల్లు గీత కార్మిక సంఘం, టిపిఎస్‌కె సంయుక్త ఆధ్వర్యంలో సభ



సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎం.వి.రమణ, బాలగౌని బాలరాజ్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా కులగణన చేపట్టి స్థానిక సంస్థ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ, తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయకమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బహుజన వీరుడు సర్దార్‌సర్వాయి పాపన్న 374 జయంతి కార్యక్రమం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం, టిపిఎస్‌కె సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పాపన్నకు 'తాటి ఈత కమ్మల దండ' వేశారు. ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని నెలకొల్పాలని, జనగాం జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని పిలుపునిచ్చారు. గౌడుల ఆరాధ్యుడు కాటమయ్య స్పూర్తితో వనసంరక్షణ చేపట్టాలని, పాపన్న స్పూర్తితో రాజకీయాలలో రాణించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదంర్శి ఉడుత రవీందర్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడిరాజు నరేశ్, కెజికెఎస్ హైదరాబాద్ కన్వీనర్ ఎం.కృష్ణస్వామి తదతరులు పాల్గొన్నారు.

## సుంకిశాల ఘటనలో అధికారులపై చర్యలు సరే

# కాంట్రాక్టరుపై చర్యలు ఉండవా?

### బ్లాక్ లిస్టులో పెట్టాలంటూ ప్రతిపక్షాల డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సుంకిశాల ఘటనకు సంబంధించి ఒక్కోక్కరిగా అధికారులపై వేటు పడుతుంది. సుంకిశాల ఘటనకు బాధ్యుతలను చేస్తూ ప్రాజెక్టు డైరక్టర్ సుదర్శన్‌ను నాన్‌ఫోకల్ స్థానానికి బదిలీ చేయగా, సర్కిల్ - 3 అధికారులపై సస్పెన్షన్ చేసింది. సిజిఎం కిరణ్‌కుమార్, జిఎం మారియారాజ్, డిజిఎం ప్రశాంత్, మేనేజర్ లతను సస్పెండ్ చేశారు. శనివారం ఈడి సత్యనారాయణు సైతం బదిలీ వేటు వేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కానీ పనులు నిర్వహించిన కాంట్రాక్టరుపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగామారింది. సుంకిశాల విషయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, కాంట్రాక్టరుపై సైతం చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారు. మరోవైపు సుంకిశాల ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉంది? టన్నెల్‌గోడతో పాటు ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉందో అధికారులు వివరాలు వెల్లడించడం లేదు. ప్రాజెక్టు వాస్తవ పరిస్థితులతో పాటు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి నిపుణులతో తనిఖీ చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా సుంకిశాల ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలంటూ బిజెపితో పాటు బిఆర్ఎస్ నేతలు గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నారు.

సుంకిశాల ఘటనలో టన్నెల్ గోడకు కాంట్రాక్టరే భరిస్తాంటూ ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులు ప్రకటించారు. కానీ ప్రాజెక్టులో ఒక టన్నెల్ గోడ పరిస్థితే ఇలా ఉందా? మిగిలిన పనులన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారన్న లేదా అన్నది ప్రస్తుతం చర్చనీయాశంగా మారింది. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం సుంకిశాల వద్ద ఈ ప్రాజెక్టును నిర్మించతలపెట్టగా 2021 జూన్ 11న మెఘా ఇంజనీరింగ్ సంస్థ కాంట్రాక్టు దక్కించుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా పంపుహౌజ్, సంపు, మూడు టన్నెల్, పంపుహౌజ్ సూపర్ స్ట్రక్చర్ నిర్మిస్తున్నారు. పంపింగ్ మెయిన్స్ 50 కిలోమీటర్లమేరకు మూడువరసల 2,325 ఎంఎం దయా పైపులైన్ నిర్మాణం చేస్తున్నారు. ఎలక్ట్రోమెకానికల్, పనుల్లో భాగంగా పంపులు, మోటార్లు సబ్‌స్టేషన్ పవర్ ట్రాన్స్ మిషన్ మెయిన్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. జూలై 2021 నుంచి పనులు నడుస్తున్నాయి.

60-70 శాతం పనులు దాదాపు పూర్తి అయ్యాయని అధికారులు పేర్కొంటుంది. దాదాపు సగానికిపైగా పనులు పూర్తయ్యాయి. ఈ పనుల్లో ఎంత మేర నాణ్యతా ప్రమాణాలు పాటించారో ప్రభుత్వం విచారణ జరిపితే తప్ప నాణ్యత పరిస్థితి, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కావు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న ప్రాజెక్టు పనుల్లో నిర్లక్ష్యం జరగడం చర్చనీయాంశంగా మారుతుంది. సుంకిశాల ఘటనకు సంబంధించి అధికారులపై చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, కాంట్రాక్టరుపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

## త్వరలో రోడ్డెక్కనున్న ఎలక్ట్రిక్ సూపర్‌లగ్జరీ బస్సులు

### తొలి దశలో 48 నడపనున్న టిజిఎస్‌ఆర్టీసీ

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రయాణికులకు త్వరలో ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. తొలిదశలో కరీంనగర్ హైదరాబాద్, నిజామాబాద్ హైదరాబాద్ మార్గాలలో తిప్పాలని టీజీఎస్‌ఆర్టీసి నిర్ణయించింది. వీటికి ఈ సూపర్ లగ్జరీగా సంస్థ నామకరణం చేసింది. ఇప్పటికే కరీంనగర్ 2 డిపోకు 35, నిజామాబాద్ 2 డిపోకు 13 బస్సులు చేరుకున్నాయి. త్వరలో వీటిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించనున్నారు. కాగా, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను అద్దె పద్ధతిలో తీసుకుంటోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో సిటీ బస్సులుగా, హైదరాబాద్ విజయవాడ మధ్య అంతర్రాష్ట్ర సర్వీసులుగా నడిపిస్తోంది. ఇందులో ఏసీ, నాన్‌ఏసీ మెట్రో డీలక్స్ బస్సులు ఉన్నాయి. సూపర్ లగ్జరీలో ఎలక్ట్రిక్ బస్సులు రానుండటం ఇదే తొలిసారి కానుండటం గమనార్హం. ఇదిలా ఉండగా, కాలం చెల్లిన బస్సుల స్థానంలో ఆర్టీసీ ఎప్పటికప్పుడు కొత్తవి ప్రవేశపెట్టాలి. కానీ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవసరమైన మేర కొత్త బస్సులను కొనుగోలు చేయలేకపోతోంది. ప్రత్యామ్నాయంగా డీజిల్ బస్సుల నుంచి ఎలక్ట్రిక్ బస్సులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త బస్సుల కొనుగోలు ఖర్చు భారం లేకుండా అద్దె పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకుంటోంది. వీటిల్లో డ్రైవర్లుగా బస్సు తయారీ సంస్థ సిబ్బందే ఉంటారు. కండక్టర్లు ఆర్టీసీ నుంచి ఉంటారు. ప్రైవేట్ సంస్థల నుంచి తీసుకునే బస్సులకు ఆర్టీసీ యాజమాన్యం కిలోమీటర్ ప్రాతిపదికన అద్దె చెల్లించనుంది. మరోవైపు, లక్ష కిలోమీటర్లు పైబడి తిరిగిన బస్సులను కాలం చెల్లినవిగా పరిగణిస్తారు. వీటితో వాతావరణ కాలుష్యంతో పాటు ప్రయాణికులకు సురక్షితంగా గమ్య స్థానాలకు చేరవేసేందుకు భద్రతాపరంగా కూడా అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.

## ఆపరేషన్ ధూల్‌పేటపై సమీక్ష

### 31 నాటికి గంజాయి నిర్మూలన లక్ష్యం

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో ఆగస్టు 31 నాటికి గంజాయి పూర్తి స్థాయి నిర్మూలన లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ కార్యాచరణను ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆపరేషన్ ధూల్‌పేటలో భాగంగా తీసుకున్న చర్యల కారణంగా ఆ ప్రాంతంలో గంజాయి విక్రయదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఈమేరకు ఆదివారం ధూల్‌పేట ఎక్సైజ్ కార్యాలయంలో పోలీసు ఉన్నతాధికారులు ఆపరేషన్ ధూల్‌పేటపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి మాట్లాడుతూ ధూల్‌పేటలో ప్రధానమైన నిందితుల్లో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామనీ, మిగిలిన వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆగస్టు 31 వరకు పటిష్టమైన ప్రణాళికతో దాడులు నిర్వహంచాలని సూచిం చారు. ఇందులో భాగంగా ఎన్ని అడ్డం కులు వచ్చినా ధూల్‌పేటలో గంజాయి లేకుండా చేయడం లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ గంగలో కలిసిన పార్టీ

### కెసిఆర్, కెటిఆర్ పేరెత్తితేనే జనం రాళ్లతో కొట్టే పరిస్థితి

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ గంగలో కలిసిన పార్టీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ కోఠిలోని యంగ్ మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటీ నూతన భవనంలోని వివిధ బ్లాకులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ విలీనం పొత్తులు గంగలో కలవనీయండి, వాటితో ప్రజలకు ఏం సంబంధం అన్నారు. కెసిఆర్, కెటిఆర్ పేరెత్తితేనే జనం రాళ్లతో కొట్టే పరిస్థితి నెలకొందన్నారు. బిఆర్ఎస్ త్వరలోనే కాంగ్రెస్‌లో విలీనం కాబోతుందన్నారు. అందుకే కొంత మంది ఎమ్మెల్యేలు ఇప్పటికే చేరారన్నారు. బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్‌కే ఉందన్నారు. అవినీతి పార్టీ బిఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకోవాల్సిన ఖర్మ బిజెపికి లేదన్నారు. రుణమాఫీకాక రైతులు కాంగ్రెస్ దిష్టిబొమ్మలు కాల్చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. రుణమాఫీతో సహా ఆరు గ్యారెంటీలపై చర్చను పక్కదారి పట్టించేందుకు విలీన డ్రామాలు ఆడుతున్నారన్నారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి ఆడుతున్న డ్రామాలు అన్నారు. రుణమాఫీపై కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. 64 లక్షల మంది రుణాలు తీసుకుంటే 22 లక్షల మందికే మాఫీ చేస్తారా అంటూ ప్రశ్నించారు. రైతులందరికి రుణాలు మాఫీ చేస్తామని హామి ఇచ్చి ఎన్నికల్లో 40వేల కోట్ల రుణమాఫీ చేస్తామని ప్రకటించి బడ్జెట్‌లో రూ.26వేలకోట్లు కేటాయించి, చివరకు రూ.17వేల కోట్ల రూపాయలు మాత్రమే మాఫీ చేశారన్నారు. కాంగ్రెస్ మోసాలు ప్రజలకు అర్థమయ్యాయని తెలిసి వీలన డ్రామాలాడుతూ చర్చను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. మాజీ సిఎం కెసిఆర్ ప్రస్థానం కాంగ్రెస్‌నే మొదలైందన్నారు. మాకు ఎవరి మద్దతు అవసరం లేదని, ప్రజలు మద్దతు ఉంటే చాలు అన్నారు. ఆరు గ్యారెంటీలను పక్కదారి పట్టించడానికి ఇలా చేస్తునాన్రన్నారు. రుణమాఫీపై రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. రైతులకు బ్యాంక్‌ల నుంచి ఎన్‌ఓసిలు ఇప్పించాలన్నారు. రైతుల పక్షాన బిజెపి కొట్లాడుతుందన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై ప్రజానాట్యమండలి కళాయాత్ర

### 21 నుంచి సెప్టెంబర్ 21 వరకు కొనసాగింపు

### కళాయాత్రను ప్రారంభించనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనపై ప్రజానాట్య మండలి కళా యాత్రను నిర్వహించనుంది. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం- సమాజాన్ని మేలుకొల్పుదాం పేరుతో కళాయాత్రను చేపట్టనున్నట్టు కళాయాత్ర ఆహ్వానసంఘం ప్రధాన కార్యదర్శి మారన్న తెలిపారు.

కళాయాత్ర ఈ నెల 21న ప్రారంభమవుతుందని తెలిపారు. 21న ఉదయం 10 గంటలకు రవీంద్ర భారతిలో టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కళాయాత్రను ప్రారంభించనున్నారు. ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ 21 వరకు కళాయాత్రను కొనసాగించనున్నారు. కళాయాత్రలో భాగంగా హైదరాబాద్ నగరంలోని అన్ని విద్యాసంస్థల్లో కళా ప్రదర్శనలను ఇవ్వనున్నట్టు తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో బస్తీలో కళా ప్రదర్శనల ద్వారా డ్రగ్స్ ప్రమాదాన్ని వివరిస్తూ కళా ప్రదర్శనలను ఇవ్వనున్నట్టు మారన్న తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ప్రజానాట్యమండలి కూడా తమవంతు బాధ్యతగా ఈ కళాయాత్రను చేపడుతున్నట్టు మారన్న తెలిపారు.

## రాష్ట్రంలో అర్హులందరికీ రుణమాఫీ, ఆందోళన వద్దు

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అర్హులైన వారందరికీ రుణమాఫీ కచ్చితంగా చేస్తామని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో హామి ఇచ్చారు. సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణమాఫీ కాలేదని అలాంటి వారు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని ఆయన ఆ ప్రకనటలో పేర్కొన్నారు. మూడు విడుతల్లో ఇప్పటి వరకు రెండులక్షల రూపాయల వరకు రుణమాఫి చేశామని ఇక రెండులక్షలపై రుణం ఉంటే రెండులక్షలకు పైగా ఉన్నరుణం కట్టగానే మిగితా రెండు లక్షలు మాఫీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లు వ్యవసాయ శాఖ ద్వారా సమస్యను పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. మాఫీ కానీవారు వ్యవసాయ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు ఎవరు అందోళన, అధైర్య పడొద్దని ఆయన తెలిపారు.

## రుణాల ఎగవేతదారులు, మనీలాండరింగ్ కేసుల్లో నిందితులపై ఇడి దాడులు

### దేశవ్యాప్తంగా 1,160 కేసుల్లో రూ.65,279 కోట్ల నగదు జప్తు

**హైదరాబాద్, ఆగస్టు 18,ప్రభాతవార్త:** జాతీయ బ్యాంకుల నుంచి వందల కోట్ల రూపాయల రుణాలు తీసుకుని వాటిని చెల్లించకుండా ఎగ్గొడుతున్న వ్యక్తులు, సంస్థల తో పాటు మనీలాండరింగ్ కేసుల్లో నిందితులుగా వున్న వారిపై గడచిన కొన్ని రోజులుగా కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) వరుసగా దాడులు చేబట్టింది. బ్యాంకుల రుణాలు ఎగ్గొట్టిన కేసులతో పాటు మనీలాండరింగ్‌కు సంబంధించిన మొత్తం 1160 కేసుల విషయంలో దేశంలోని పలు నగరాలలో నిర్వహించి న దాడుల్లో 65 వేల279 కోట్ల రూపాయలను ఈడీ జప్తు చేసింది. ఈ మేరకు ఈడీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా 174 మందిని అరెస్టు చేశారు. జప్తు చేసిన నిధుల్లో కోర్టు కేసులు ముగిసిన కేసుల్లో 15 వేల 185 కోట్ల రూపాయలను బ్యాంకులకు తిరిగి ఇచ్చేశారు. దీంతో పాటు ఆర్థిక నేరాలకు పాల్పడిన వ్యక్తుల నుం చి 725 కోట్ల రూపాయలను ఈడీ జప్తు చేసింది. మరోవైపు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద వచ్చే కేసుల కోసం ఏర్పాటు చేసిన కోర్టులో 473 ప్రొవిజి నల్ ఆర్డర్స్, 314 ప్రాసిక్యూషన్ ఛార్జిషీట్లను ఈడీ దాఖలు చేసింది. ఇందులో ఎనిమిది కేసుల్లో నిందితులు దోషులుగా తేలారని, వీరి నుంచి 15.295 కోట్ల రూపా యల నగదును జప్తు చేసినట్లు ఈడీ వెల్లడించింది.



## ఎసిబి వలలో గుంజేడు ఆలయ ఇఒ

**కొత్తగూడ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండలంలోని గుంజేడు ముసలమ్మ దేవాలయ ఆవరణలో పూజ సామాగ్రి విక్రయిస్తున్న యజమాని నల్లపు సాంబయ్య నుండి దేవాలయ గర్భగుడిలోనే లంచం తీసుకుంటుండగా దేవాలయ ఈవో బోగోజు బిక్షమాచారీ ఎసీబి డిఎస్పీ సాంబయ్య కు అడ్డంగా దొరికాడు. ఎసీబి డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాలు ఇలా ఉపన్నాయి. పూజ సామాగ్రి విక్రయిస్తున్న దుకాణ యజమాని సాంబయ్యను గత మూడు సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ తన నుండి ప్రతి సంవత్సరం డబ్బులు ఇవ్వవా ఇవ్వాలని లేకుంటే ఇకనుండి దుకాణం తీసేయమని బెదిరిస్తుండడంతో ఏసీబి అధికారులను ఆశ్రయించానని అన్నారు.

ఆదివారం దేవాల యంలోని అమ్మవారి గర్భగుడి పక్కన కౌంటర్ వద్ద పూజారి బిక్షమాచారీకి 20 వేలు ఇస్తుండగా ఏసీబి దొరికి పోవడంతో అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని అన్నారు. ఆయన తో పాటు ఎస్సై శ్యాంసుందర్, రాజులు ఉన్నారని తెలిపారు. ఇదిలా ఉండగా ఇఒ స్వగృహంలో కూడా ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించి 240 గ్రాముల వెండి, రూ.1.25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.


BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL - II, HYDERABAD
1stFloor, Triveni Complex, Abids, Hyderabad - 500 001.
O. A. No.:327 OF 2024
Between :
Indian Overseas Bank, Branch: Sainikpuri. ... Applicant Bank
AND
M/s Sri Lakshmi Kubera CNC Carving & Jali Cuttings& Another ... Defendants
To,
1.M/s Sri Lakshmi Kubera CNC Carving & Jali Cuttings., Rep. by its Proprietor Mr. T. Praveen Kumar, S/o T. Sadanand, Aged about 32 Yrs., Occ : Business, Plot No.3, H.No.5-3-10/1, Shed No.1, Near Rampally 'X' Roads, Nagaram (V), Keesara (M), Medchal-Malkajgiri District - 500 083.
2.Mr. T. Praveen Kumar., Proprietor, M/s Sri Lakshmi Kubera CNC Carving & Jali Cuttings, Plot No.3, H.No.5-3-10/1, Shed No.1, Near Rampally 'X' Roads, Nagaram (V), Keesara (M),Medchal-Malkajgiri District - 500 083.
Please take notice that the Applicant Bank has filed the above O.A. No.327/2024 for recovery of Rs.22,35,722.93/- against you on the file of Hon'ble Debt Recovery Tribunal-II, Hyderabad. The Hon'ble DRT-II, Hyderabad was pleased to order notice through Paper Publication for your appearance. You are therefore directed to appear either in person or through Advocate on 24.09.2024 at 10.30 a.m., before Hon'ble Debts Recovery Tribunal-II, Hyderabad without fail or else the matter would be decided Ex-Parte.
"BY ORDER OF THE TRIBUNAL"
Sd/- ARCOT SRINIVAS., Advocate
Counsel for Applicant Bank



తెలంగాణ ప్రభుత్వం
సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ కార్యాలయం
లేఖ నెం.125/GGH-SRD/2024 | టెండర్ ప్రకటన | తేది: 14.08.2024
ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకులకు మరియు సిబ్బందికి టీ మరియు స్వల్పాహారాల క్యాంటీన్ రెండు సంవత్సరాల నిర్వహణకు సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి. 02) టెండర్ ఫారాలు 19.08.2024 నుండి 22.08.2024కు అన్ని పని రోజులలో ఉ.11.00 గం. నుండి మ.2.00 గం. మధ్య విక్రయం. 02) టెండర్ ఫారాల విక్రయానికి చివరి రోజు 22.08.2024 మ.2.00 గం. వరకు. 03) సీల్డ్ టెండర్ల దాఖలు 23.08.2024న లేదా ముందు మ.2.00 గం. వరకు. 04) టెండర్ 24.08.2024 మ.3.00 గం. వద్ద తెరువబడును. 06) సూపరింటెండెంట్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సంగారెడ్డి పేరిట తిరిగి చెల్లింపులేని లేదా బదిలీ లేని రూ.5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) మరియు రూ.900/- జిఎస్టీ సెపరేట్ DD చెల్లింపుపై 19.08.2024 ఆపై నుండి కార్యాలయ పని రోజులలో ఉ.11.00 గం. నుండి మ.2.00 గం. మధ్యలో కార్యాలయం నుండి టెండర్ ఫారాలు, నియమాలు & నిబంధనలు మరియు అద్దె వివరాలు మరియు ఇతర వివరాలు పొందవచ్చును. సం/- సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, సంగారెడ్డి
DIPR.No.2921-PP/CL/Advt/1/2024-25, తేది: 16.08.2024



IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL - II AT HYDERABAD
OA NO . 2936 OF 2017
Stressed Assets Stabilization Fund and others — Applicants
Versus
M/s Galada Power & Telecommunication Limited and others — Defendants
D-8) Smt.Snehalata Galada, W/o.D.C. Galada,R/o.Plot No.427, Road No.20,Jubilee Hills, Hyderabad - 500033.
D-9) Sri Shail Galada, S/o.D.C. Galada, R/o.Plot No.427, Road No.20, Jubilee Hills, Hyderabad-500033.
D-10) Sri Shashi Galada, S/o.D.C. Galada,R/o.Plot No.427, Road No.20, Jubilee Hills, Hyderabad — 500033.
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
Please take the Summons in the above OA No.2936/2017 filed by Applicants for Recovery of Money of Rs.584,02,75,452/- against you. The Hon'ble ordered Summons to you by way of paper publication in "Vaartha"Telugu Daily Newspaper, Hyderabad edition and posted the matter to 25.9.2024.
In accordance with Sub-Section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v)You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on Date: 25.9.2024 at 10.30 A.M. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad — 500001, in Person or by Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that, in case of default, the application will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this day of August, 2024.
( BY COURT ORDER )
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL - II , HYDERABAD - 500001


# అక్రమ నిర్మాణదారులను హడలెత్తిస్తున్న 'హైడ్రా'



ఖానాపూర్ గ్రామం వద్ద గండిపేట చెరువు బఫర్ జోన్‌లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న హైడ్రా అధికారుల దృశ్యం

### గండిపేట చెరువు బఫర్‌జోన్‌లో వెలిసిన నిర్మాణం నేలమట్టం

### అడ్డుకునేందుకు వచ్చిన వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్ (నార్సింగి), ఆగస్టు 18, ప్రభాతవార్త :** హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణదారులను హడలెత్తిస్తున్నారు. చెరువులు, కుంటలు, వరద కాలువలను ఆక్రమించుకొని భారీ బహుళ అంతస్థులు నిర్మించుకున్న వారు ఎంతటి పరపతి కలవారైనా హైడ్రా అధికారులు వదిలిపెట్టడం లేదు. అక్రమ నిర్మాణమని, పూర్తి ఆధారాలు లభిస్తే చాలు భారీ పోలీసు బందోబస్తుతో వెళ్లి భారీ క్రేన్‌లు, జేసీబీలతో నిర్దాక్షిణ్యంగా కూల్చి వేస్తున్నారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఇతర పరపతి కలిగిన రాజకీయ నాయకులు, బడా బిల్డర్లు ఇలా ఎవరైనా కానీ చెరువులు, కుంటలను ఆక్రమించి, బఫర్ జోన్‌లలో నిర్మాణాలు చేపడితే ఇక ఆశలు వదులుకోవాల్సిందే. కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి అక్రమ భవనాలు నిర్మించిన వారంతా హైడ్రాను ఎలా ఆపాలా అని తలలు బద్దలు కొట్టుకుంటున్నారు. రాజేంద్రనగర్‌లోని ఓ చెరువులో వెలిసిన అక్రమ నిర్మాణంను కూల్చి వేస్తుంటే ఓ ఎమ్మెల్యే వచ్చి ఆపేందుకు యత్నిస్తే పోలీసులతో అక్కడి నుంచి పంపించి, ఆ భవనంను పూర్తిగా కూల్చి వేశారు. మొన్న శాస్త్రీపురం... నిన్న బాచుపల్లి... నేడు గండిపేట ఇలా వరుసగా భారీ భవనాలను హైడ్రా అధికారులు కూల్చి వేసి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నారు. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఎక్కడా అక్రమార్కులను వదిలి పెట్టడం లేదు. వరుసగా భారీ భవంతులను కూలుస్తూ తమ మార్కును చూపిస్తున్నారు. హైడ్రా అధికారుల తీరును సామాన్య ప్రజలు అంతా అభినందిస్తున్నారు. ఇలాంటి వ్యవస్థలకు మరిన్ని అధికారాలు ఇచ్చి అవినీతి అధికారులు, అక్రమ నిర్మాణం దారుల భరతం పట్టాల్సిన అవసరం ఉందని కోరుకుంటున్నారు. అక్రమ నిర్మాణాల పట్ల ఇలా నిక్కచ్చిగా వ్యవహరిస్తే, కొత్త వారు అక్రమాలు చేసేందుకు భయపడిపోతారు. గత సర్కారు హయాంలో పట్టించుకునే వారు లేక అక్రమ నిర్మాణం దారులు, చెరువులు, కుంటలు, వరద కాలువలను కబ్జా చేసే వారు పెట్రేగి పోయారు. వందల ఏళ్ల నుంచి చెరువు బఫర్ జోన్ ఉన్నా, తమ చేయి తడిపిన వారికి ఇరిగేషన్ అధికారులు ఎన్‌ఓసిలు ఇవ్వడంతో భారీగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. హైడ్రా అధికారులు చేపడుతున్న కూల్చివేతల పట్ల అన్ని వర్గాల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. కూల్చివేతలతో పాటు ఈ నిర్మాణాలకు అనుకూలంగా వ్యవహరించిన అధికారులు, ఎన్‌ఓసిలు, అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా వేటు వేయాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. అప్పుడే మరో అధికారి ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకునే సాహసం చేయడన్న వాదనలు వినిపిస్తున్నాయి.

గండిపేట మండలం పరిధిలోని ఖానాపూర్ గ్రామ సర్వే నెంబర్ 63.లో వెలిసిన జి+2 భవనం, రెండు షెడ్లు, సర్వే నెంబర్ 241.లో వెలిసిన అనుమతి లేని సునీల్‌రెడ్డి లేఔట్, సర్వే నెంబర్ 233/2లో వెలిసిన అన్నపూర్ణ ఇళ్లు, సర్వే నెంబర్ 245/పి246పిలలోని గండిపేట్ చెరువును ఆనుకొని వెలిసిన డిఆర్‌ఓ స్పోర్ట్స్ వంటి నిర్మాణాలు కూల్చివేశారు. ఆదివారం తెల్లవారు ఝామున నుంచే అధికారులు తమ కూల్చివేతలను ప్రారంభించారు. అడ్డు పడ్డ కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కానీ కూల్చివేతలను మాత్రం ఆపలేదు. ఈ కూల్చి వేతలలో హైడ్రా టీం ఆర్ఎఫ్ఓ పాపారావ్, ఏఈలు సతీష్, సంతోష్, మల్లిఖార్జున్, ఎస్ఎఫ్ఓ చరణ్, జల మండలి జిఎం డేవిడ్, నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, టిపిఓ హారికలు పాల్గొన్నారు.


వార్త

కఠినంగా ఉన్నదాన్ని సరళంగానూ, సరళంగా ఉన్నదాన్ని అలవాటుగానూ, అలవాటుగా ఉన్నదాన్ని ఆహ్లాదంగానూ తయారు చేసుకో.

-కె.స్టాన్‌స్లావిస్కి


# మరో ముప్పు 'ఎంపాక్స్'!

కరోనాలాంటి భయంకర మహమ్మారిని చవిచూసిన ప్రపంచం ఇప్పుడు మరో భయంకర వ్యాధి బారినపడుతోంది. చుట్టపుచూపుగా వస్తున్న ఈవైరస్ మహమ్మారులు రానురాను దేశాలు చుట్టేస్తున్నాయి. ఏడుదశాబ్దాలక్రితమే ఈ వైరస్‌ను గుర్తించినా అంతగా పట్టించుకోలేదు. సింగపూర్ నుంచి దిగుమతి చేసుకున్న కోతుల నుంచి వచ్చిందని ముందు పరీక్షల్లో తేల్చారు. రెండుదశాబ్దాలక్రితం అమెరికాలో 70 మందికి ఈవ్యాధి సోకినప్పుడు ఈవైరస్‌పట్ల పరిశోధనలుమరింత పెరిగాయి. అంతేకాకుండా యూకే,ఇజ్రాయెల్, సింగపూర్, ఇతర ఆఫ్రికా దేశాలనుంచి వచ్చినవారిలోనూ ఈ వైరస్ కనిపిస్తోందని ఆనాడే ప్రకటించారు. అదే మంకీపాక్స్‌ను ఆధునికంగా ఎంపాక్స్ అని పిలుచుకుంటున్నాం.15 ఏళ్ల లోపున్న వారికి ఈ వైరస్ సోకితే మరణాలశాతం కూడా ఎక్కువే. తూర్పు ఆఫ్రికాదేశాల్లో బహుముఖంగా విస్తరించిన ఈవైరస్ ఇప్పుడు ప్రపంచానికి మరో ఆరోగ్యముప్పును తెచ్చిపెడుతోంది. మొట్టమొదటగా ఉధృతంగా కనిపించిన ఆఫ్రికాదేశంలో ఈవైరస్ బారినపడి 450 మందివరకూ చనిపోయారు. ఇతర ఆఫ్రికాదేశాల్లోనే కాదు ఆసియా దేశాలకు సైతం విస్తరిస్తోంది.పాకిస్థాన్‌లో కూడా ముగ్గురికి ఈ మంకీపాక్స్ సోకిందని అక్కడివైద్యులు ధృవీకరించారు. యూరోప్,ఆసియా,ఆఫ్రికా దేశాల్లో విస్తరించిందంటే ఇక ప్రపంచం మొత్తం అలుముకున్నట్లే. అందుకనే ప్రపంచ ఆరోగ్యసంస్థ మంకీపాక్స్‌పై ప్రపంచ దేశాలను అప్రమత్తంచేస్తూ ఆరోగ్య అత్యయిక స్థితిని ప్రకటించింది. 1950లోనే ఈవైరస్ వ్యాప్తిలోకి వచ్చినా సరైన ఔషధం ఇప్పటికీ రాలేదంటేపాలకుల నిర్లక్ష్యాన్ని మనంగుర్తించాలి. కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తికి ఆనాడు పెద్దదేశాలన్నీ పోటీపడి మరీ ఉత్పత్తిచేసాయి. ఆ పోటీతత్వం ఇప్పుడు ఎక్కడుంది?ఈ ఎంపాక్స్ విస్తరిస్తున్న తీరుచూస్తుంటే అన్ని కోణాలనుంచి పరిశోధనలు పూర్తిచేయాలి. ప్రత్యేకించి శృంగారేచ్ఛ కూడా ఒక కారణంగా చెపుతున్నందున ఆ కేటగిరీ వ్యాధుల్లోకి రోగులు మారకముందే వ్యాక్సిన్‌ను మార్కెట్‌కు తీసుకురావాలి.ఒక్క ఏడాదిలోనే ఇప్పటివరకే 16వేల మందికిపైగా ఈ వ్యాధి బారినపడ్డారు. శరీరంపై నీటితోకూడిన చిన్నచిన్న బొబ్బలుగాకనిపించే ఈ వ్యాధికి చికిత్సలో కొంతమేర ఉపశమనం కలిగించే ముందులు లభించడం అదృష్టం అనేచెప్పాలి.మశూచికి వినియోగించే మందులనే ఈ వ్యాధికి వినియోగించడంద్వారా కొంత మేర వ్యాప్తిని కట్టడిచేయగలుగుతున్నారు. కోతులనుంచే వచ్చిన వైరస్‌గా చెపుతుండటంతో ఇప్పుడు జంతువుల నుంచి అంటువ్యాధిగా సోకుతుందన్నది వాస్తవం. వైరస్ సోకినవారితో శృంగారం చేసినా వారికి సమీపంగా వెళ్లి మాట్లాడటం వల్లకూడా ఎంపాక్స్ వచ్చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కండరాల నొప్పులు, తలనొప్పి,జ్వరం వణుకు, దద్దుర్లు, నిస్సత్తువ వంటివి అమితంగా కనిపిస్తాయి. ఈ లక్షణాలతో ఉన్నవారే ఇప్పుడు ఆఫ్రికాదేశాల్లో ఎక్కువగా ఆసుపత్రుల్లో చేరుతున్నారు. రెండు రకాలుగా ఈ ఎంపాక్స్‌ను వర్గీకరించిన వైద్యరంగం తీవ్రస్థాయిలో ఉన్నదే ఇప్పుడు ఆఫ్రికా దేశాలను వణికిస్తోందని వెల్లడి అయింది. ఇక స్వల్ప లక్షణాలున్న వైరస్ అయితే రెండేళ్ల క్రితమే ప్రపంచదేశాల్లో గుర్తించారు. ఈవైరస్ యూరోప్, ఆస్ట్రేలియా, అమెరికాతోపాటు మరికొన్నిదేశాల్లో విస్తరించింది. కేవలం శృంగారం వల్లనే ఎక్కువ వ్యాపిస్తున్నట్లు అప్పట్లో తేల్చారు. స్వలింగ సంపర్కులకు సైతం ఈ వైరస్ ఉన్నట్లయితే అది మరింతగా విస్తరిస్తుందని డబ్ల్యుహెచ్‌ఒ తేల్చింది.70 దేశాలకుపైగా విస్తరించిన ఈవైరస్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు తగిన ఔషధాలేమీ లేవు. మశూచికి వినియోగించేమందులే దిక్కయ్యాయి.అవికూడా ఆఫ్రికాదేశాల్లో సరఫరా తక్కువగానే ఉంది.కొవిడ్ మహమ్మారిని నిర్మూలించేందుకు అభివృద్ధిచెందిన దేశాలుఆఘమేఘాలమీద వ్యాక్సిన్లు తెచ్చారు.భారత్‌కూడా వ్యాక్సిన్లు ఉత్పత్తిచేసి ప్రపంచదేశాలకు సైతం సరఫరా చేసింది. ఒక విధంగా చెప్పాలంటే కొవిడ్ వ్యాక్సిన్‌పరంగా ప్రపంచానికి దిక్సూచిగా మారిందనే చెప్పాలి. అలాంటిది మరో మహమ్మారి ప్రపంచాన్ని కబళించేందుకు వేగంగా పరుగులు తీస్తోంది. కొవిడ్ వైరస్ ఊపిరితిత్తులపై ప్రభావంచూపిస్తే ఈఎంపాక్స్ శరీరం మొత్తం ప్రభావం చూపిస్తోంది. అందువల్ల యుద్ధప్రాతిపదికన ఔషధ కంపెనీలు తక్షణ ఉపశమన మందులు వెలికితీయాల్సిన తక్షణ కర్తవ్యం వచ్చిపడింది. వ్యాధిసోకినవారిని చూసేందుకే భయంకరంగా కనిపించే ఈఎంపాక్స్ ప్రపంచదేశాల్లో మరింతవిస్తరిస్తే మానవాళికి ఆరోగ్యపరంగా కోలుకోలేని ముప్పు ఏర్పడుతుంది. ఆర్థికవ్యవస్థలు అంతంతమాత్రంగానే ఉన్నదేశాల్లోఈవ్యాధి విస్తరిస్తే ఆదేశం మొత్తం కోలుకోలేని స్థితికి చేరిపోతుంది. అందువల్ల అభివృద్ధిచెందిన దేశాలు ఔషధ తయారీలో అందెవేసిన కంపెనీలున్న దేశాలు ఈవ్యాధిని మట్టుబెట్టేందుకు ఔషధాలపై పరిశోధనలను మరింత వేగవంతం చేయాలి.తాత్కాలిక ఉపశమనం కోసం మశూచి వ్యాక్సిన్లు పనిచేస్తున్నట్లు చెపుతున్నా పూర్తిస్థాయి నిరోధక ఫలితాలు వచ్చాయని ఎక్కడా చెప్పడంలేదు. అందువల్ల ఇప్పుడు ప్రపంచ ఫార్మారంగానికి ఈఎంపాక్స్‌ద్వారా మరోసవాలు ఎదురవుతున్నదనే చెప్పుకోవాలి.ఎంత సత్వరమేఈ మహమ్మారి నిర్మూలనకు ఔషధంవస్తే అంతమంచిది. అందుకోసమే ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆరోగ్య అత్యవసరస్థితిని ప్రకటించింది. దీనివల్ల నివారణకు అవసరమైన మందులు సరఫరా వేగవంతం అవుతుంది. వ్యాధిసోకిన చిట్టచివరి ప్రాంతానికి సైతం వెళుతుంది. కొవిడ్ మహమ్మారితో ఏర్పడిన ఉపద్రవం మరిచిపోకముందే ప్రపంచాన్ని ఇప్పుడు ఈఎంపాక్స్ మహమ్మారి భయపెడుతున్నది. పరిస్థితులు చేజారకముందే అంతర్జాతీయ సంస్థలు మేలుకుని వ్యాక్సిన్ల అభివృద్ధికి యుద్ధప్రాతిపదికన ప్రోత్సాహం ఇవ్వకపోతే ఈ వైరస్‌తో మరింతగా మృత్యుఘోష పెరుగుతుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.



ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.

ఎలైన్ గ్లాస్గో



తన కోసం శ్రమించువాడు సామాన్యుడు. ప్రజల కోసం శ్రమించువాడు మాన్యుడు, మహనీయుడు.

బైరన్

# రాజ్యాధికారం కోసం బహుజన బలం అవసరం!

**ఆర్థిక పురోభివృద్ధికి దోహదం చేసే విద్య సంపదగా చేజిక్కుతున్న ఈవిలువైన తరుణంలో ఒక స్థాయికి వచ్చిన వారు స్వలాభాలు ప్రక్కనపెట్టి వారిలోని పేద జాతుల వారందరి స్థాయిని పెంచాల్సిన బాధ్యత దృఢమైన సంకల్పంతో నిర్మాణాత్మక చర్యలతో రాజకీయంగా వ్యూహాత్మకంగా అడుగులువేస్తేనే వారి జనా భాకు తగ్గట్టుగా అన్ని విధాలా ఆదరణతోపాటు రాజకీయ లబ్ధి చేకూరుతుంది. చెప్పటం తేలికే కాని ఆచరణ కష్టమే కానీ అసాధ్యంకాదు. అంబేద్కర్‌ను ప్రతి సమావేశంలో జ్ఞాపకం చేసుకుంటే సరిపోదు.అంబేద్కర్ జాతికి అందించిన సిద్ధాంతాలు, నిజాయితీతో కూడిన దృఢత్వం అమలులో పెట్టినప్పుడే అంబేద్కర్ కలలు నిజాలుగా మారుతాయి.**



రావులపాటి సీతారాంరావు

రాజకీయ మనుగడ కోసం చారిత్రాత్మిక కలయిక వెనుకబడిన వారందరికీ ముఖ్యంగా బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీలుగా పిలవబడే బిసిలతోపాటు ఎస్సీలు, ఎస్టీలకు అవసరం ఉందని ఆ జాతుల మేధావులు,మేలు కోరేవారు భావిస్తున్నారు. ఆ కోరికలో ప్రగాఢతవుండాలి. తీవ్రమైన సంకల్ప బలం ఉండాలి. అందరినీ కలుపుకొని పోయే నేర్పుతోపాటు లౌక్యం, ఓపిక ఉండాలి. ఉత్తరప్రదేశ్‌లో చాలా సంవత్సరాల కిందట బహుజన సమాజ్ పార్టీ కాన్షీరాం నేతృత్వంలో అటు తర్వాత మాయావతి అడుగుజాడలలో వెనుకబడిన వర్గాలే కాకుండా, ఆర్థికంగా వెనుకబడినఅగ్రకులాల వారు ఒకటై, మూడు నాలుగు పర్యాయాలు ఆ రాష్ట్రంలో రాజకీయ అధికారం సాధించుకున్నారు. మాకే రాజ్యార్హత ఉందని చెప్పుకొనే అగ్రకులాలవారికి దీటుగా పాలన సాగించడమే కాకుండా మాయావతి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పటిష్టమైన పాలన ప్రజలకందించిందన్న మంచి పేరును కూడా గడించుకున్నారు. ఇప్పుడు అది ఎందుకు సాధ్యపడటం లేదు.? ఏ రాజకీయ పార్టీఅయినా విజయం సాధించిన తర్వాత స్వార్థానికి చోటిస్తుంది. తమ జాతులను ప్రగతి పథంలో నడిపించడానికి కొద్దిపాటి స్వార్థం చూపిస్తే పర్వాలేదు కానీ యధావిధిగా అధికారం చవిచూసిన నాయకులు అధికారం శాశ్వతం అనుకొని స్వీయాపేక్ష, స్వలాభంచూపించడంతో,అదునుకోసం ఎదురుచూస్తున్న, ఏళ్లతరబడి సమాజంలో చోటు చేసుకున్న రాజకీయ పార్టీలు గట్టి దెబ్బలు తీసాయి. కుదేలయినా బహుజన సమాజాలు ఎదురుదాడి చేయడంలో విఫలమవటమేకాకుండా బలహీనతను కప్పిపుచ్చుకోటానికి పెద్దపార్టీలతో అవసరాలమేర, సమయానుకూలంగా చేతులు కలపటంతో ఈ తరగతుల నాయకత్వ బలం క్షీణించడంతోపాటు ప్రభావం సన్నగిల్లింది. 2024 సార్వత్రిక ఎన్నికలలో బి.యస్.పి ప్రాభవం యు.పిలో తగ్గింది.వంచిత్ బహుజన్ అగాడి (వి.బి.ఏ) మహారాష్ట్రలో వెనుకడుగు వేసింది. దాంతో ఆ రాష్ట్రాలలో అటు బహుజనుల, దళితుల రాజకీయ పురోగతి కుంటుబడసాగింది. అయితే లోక్‌జనశక్తి పార్టీ (యల్.జె.పి) బీహార్‌లో విడుతలై చిరుతై గాక కట్చి (వి.సి.కె) తమిళనాడులో దళిత్ రాజకీయాలను ముందుకు తీసుకొని వెళ్లటమే కాకుండా, జాతీయ స్థాయిలో రాజకీయ పార్టీలతో జతకట్టే ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ రాజకీయ ప్రస్థానం ముందుకు వెళ్లగలదనే సంకేతం ఇచ్చాయి. బహుజనులకు కాన్షీరాం, వెనుకబడిన తరగతులతోపాటు ముఖ్యంగా దళితులకు అంబేద్కర్ సామాజిక, రాజకీయ విలువలను సంతరించిపెట్టారు. విలువలతోపాటు సిద్ధాంతాలను, చెక్కు చెదరని రాజకీయ పరిజ్ఞానాన్ని అమర్చారు.నిజానికి బాబూ అంబేద్కర్ దేశంమొత్తానికి రాజ్యాంగాన్ని అందించడంతోపాటు అట్టడుగు వారిని ఇతర వర్ణాలకు సమానంగా సమాజంలో స్థానం సంపాదించే దిశగా రిజర్వేషన్ల ప్రయోగాన్ని తీర్చిదిద్దటమే కాకుండా రాజకీయంగా కొన్ని వెలకట్టలేని ప్రమాణాలను జాతికి అందించిన మహనీయుడు కాబట్టే ఇప్పటికీ ఎప్పటికీ కలకాలం భారత దేశం స్మృతి పథంలో ఉండే విధంగా ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగిన ఉజ్వలమూర్తి, స్ఫూర్తి ప్రదాత. అయితే ఆ స్ఫూర్తిని అవకాశంగా తీసుకొని సంఘటితంగా సమాజంలో చెక్కుచెదరని ఎవరూ కదపలేని స్థానానికి దళిత బహుజన, బిసి సోదరులు ఎందుకు ఎదగలేకపోతున్నారు? లోతుగా ఈ విషయంలో తరచితరచి చూడాల్సిన అగత్యం ఆ జాతులన్నిటికీ ఏర్పడిన మాట వాస్తవం. పునరాలోచనతోపాటు పునర్వికాసానికి మార్గాలు ఏర్పరుచుకోవాల్సిన బాధ్యత ఆ





వర్గాల నాయకుల మీద ఉంది. ఇప్పుడు ఈ దేశంలో వారి ఆకాంక్షలతోపాటు రాజ్యాధికారాన్ని కనీసం రెండు,మూడు రాష్ట్రాలలోనైనా సాధించుకోవాల్సిన సమయంఆసన్నమైంది. ఎన్.డి.ఏ బలహీన పడటంతోపాటు ఇండియా కూటమిలోని లుకలుకలు సర్దుకొనే స్థితిలేకపోవడంతో ఈవర్గాల వారు బలమైన రాజకీయ శక్తిగా ఎదగటానికి సంఘటితంగా ప్రయత్నాలు చేయక తప్పదు. ఆధునిక ప్రజాస్వామ్యంలో సాంప్రదాయ రీతులన్నీ కాలగర్భంలో కలిసిపోతాయని, సామాజికంగా ప్రక్కకు తోసివేయబడ్డ జాతులన్నీ ముందుకు వచ్చి రాజకీయంగా ఎదగటమేకాకుండా అధికారాన్ని కొన్ని రాష్ట్రాలలోనైనా సాధించగలుగుతారని బిసి,దళిత, బహుజన మేధావులు భావించి ఉండవచ్చు. కానీ అది జరగలేదు. కారణం వారి బలహీనత వల్లే సంఘటితం కావాలన్న సంకల్పం 'ఈగో'ల గొడవల మధ్య పల్చబడిందేమో అన్న అనుమానం వారిలోని కొందరికి ప్రజాస్వామ్యంలో రాజ్యాధికారం సంపాదించుకోవాలని నిజాయితీతో అభిలషించిన వారికి కలుగుతుండటంలో ఆశ్చర్యంలేదు. ఈ మధ్యకాలంలో వెనుకబడిన వారి రాజకీయాలు సామాజిక న్యాయాన్ని ఆదర్శాలను ప్రక్కకు నెట్టేయటంతో పూర్తి రొట్టెలో కనీసం సగభాగాన్నైనా దక్కించుకోకుండా, చిన్నచిన్న ముక్కలతో సంతృప్తి పడటం, చాలా మందికి ఆశాభంగం కలిగిస్తున్నది. దళితులు ఈదేశంలో పెద్ద సంఖ్యలో ఉన్నారు. రాజకీయాలు దళితుల మధ్య పెరుగుతుండటం శోచనీయం. కలిసివుంటేనే కలదు లాభం అన్న సూక్తిని కొంతలో కొంతైనా ప్రత్యక్షంగా ఆచరిస్తేనే సమన్యాయంతోపాటు సమాజంలో అన్నివర్గాల వారితో సమానస్థాయిలో ఎదగటానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. వందల సంవత్సరాల క్రితం ఉన్న అసమానతలు క్రమేపీ తొలుగుతున్నాయి. విద్య అట్టడుగు వర్గాల వారికి కొంతలో కొంతైనా అందుబాటులోకి రావటంతో పరిస్థితులు గమనించేస్థాయికి వారిలోని యువత వచ్చింది. ఏదికావాలో ఏదిపోరాడి సాధించుకోవాల్నో తెలుసుకొనే జ్ఞానసంపద లభ్యపడుతున్నది. ఆర్థిక పురోభివృద్ధికి దోహదం చేసే విద్య సంపదగా చేజిక్కుతున్న ఈవిలువైన తరుణంలో ఒక స్థాయికి వచ్చిన వారు స్వలాభాలు ప్రక్కనపెట్టి వారిలోని పేద జాతుల వారందరి స్థాయిని పెంచాల్సిన బాధ్యత దృఢమైన సంకల్పంతో నిర్మాణాత్మక చర్యలతో రాజకీయంగా వ్యూహాత్మకంగా అడుగులువేస్తేనే వారి జనాభాకు తగ్గట్టుగా అన్ని విధాలా ఆదరణతోపాటు రాజకీయ లబ్ధి చేకూరుతుంది. చెప్పటం తేలికే కాని ఆచరణ కష్టమే కానీ అసాధ్యంకాదు. అంబేద్కర్‌ను ప్రతి సమావేశంలో జ్ఞాపకం చేసుకుంటే సరిపోదు.అంబేద్కర్ జాతికి అందించిన సిద్ధాంతాలు, నిజాయితీతో కూడిన దృఢత్వం అమలులో పెట్టినప్పుడే అంబేద్కర్ కలలు నిజాలుగా మారుతాయి. అంబేద్కర్ తరువాత అంతటి మార్గదర్శకత్వాన్ని దళిత జాతులకూ, బహుజనులకూ అందించిన వాడు కాన్షీరాం. కాన్షీరాం ప్రణాళికబద్ధంగా రాజ్యాధికారం కోసం తనను అనుసరించిన వారిని ముందుకు తీసుకొని వెళ్లటంలో కృతకృత్యులయ్యారు. పోరాటమనేది బహటంగా చేసే ముష్టి యుద్ధం కానేకాదు.కాన్షీరాం దృష్టిలో అగ్రవర్ణాల వారి మనసులలో తమ పోరాటాన్ని చొచ్చుకొనిపోయేట్లు చేయగల్గటం వల్లనే ఆయన యుపిలో, బీహార్‌లో చాలావరకు విజయాన్ని సాధించగలిగారు. అగ్రవర్ణాలలోని పేదవారిని తమలో కలుపుకోవటం రాజకీయ అవసరంగా మాయావతి గుర్తించటం చేత అన్నివర్గాల పేదలను ఒక్కత్రాటి మీదికి తెచ్చి రాజ్యాధికారాన్ని యుపిలో కొన్ని సంవత్సరాలు, అట్టడుగు వర్గాలు అనుభవించేట్లు చేయగలిగారు. అదే రకమైన పట్టుదల కార్యాచరణ ఈ సంధికాలంలో అవసరం. తెలుగు రాష్ట్రాలలో రాజకీయంగా సక్రమ రీతిలో ప్రణాళికబద్ధంగా నిజాయితీతో కార్యాచరణ ఏర్పర్చుకొని అమలు చేసుకోగలుగుతే కొంతమేర బహుజన సమాజం తమ ఉనికిని ఏర్పర్చుకోగలదు. బహుజన సమాజానికి విస్తృతార్థాన్ని కల్పించాల్సిన అవగాహన ఈ రాష్ట్రాలలో పనిచేస్తున్న నాయకులు ఇప్పుడిప్పుడే తెచ్చుకుంటున్న దాఖలాలు కనపడుతున్నాయి. తెలుగు రాష్ట్రాలలోని నాయకులు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ మధ్యన నియమించబడ్డ పూర్వ డి.జి.పి పూర్ణచంద్రరావు బి.యస్‌పి కోఆర్డినేటర్‌గా వేగంగానే సక్రమ దిశగా అడుగులు వేయటం రాజకీయ పార్టీలు గమనిస్తున్నాయి. కేవలం దళిత సమాజాన్నే కాకుండా పేరుకు తగ్గట్టు వివిధ వర్గాల వారిని బీసీలనూ రకరకాల కులాల వారిని కల్పుకొని పోయే ప్రయత్నం బియస్‌పి కొత్త నాయకుడు చేయడం గమనార్హం. బహుజనులు అప్పుడే రాజ్యాధికారం దిశగా సరైన అడుగులు వేయగలరు. •

# పెను ప్రమాదంలో ప్రపంచ ప్రజాస్వామ్యం

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

గత మూడు దశాబ్దాలుగా షేక్ హసీనా నాయకత్వంలో బంగ్లాదేశ్ ఆర్థిక, సామాజిక అభివృద్ధి పథంలోనే పయనించిందని వివరాలు స్పష్టం చేస్తున్నాయి. బంగ్లాదేశ్‌తలసరి ఆదాయం,మానవ అభివృద్ధి సూచికలు, శిశుమరణాల రేటు లాంటి అంశాల్లో ఇరుగు పొరుగు దేశాలైన భారత్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక దేశాలతో పోల్చితే మెరుగైన ఫలితాలను సాధించిందని తెలుస్తున్నది. ఇటు ప్రగతిరథం పరుగిడినప్పటికీ, ప్రజాస్వామ్యవిలువలతో ఎన్నికల నిర్వహణ జరగలేదని, న్యాయస్థానాలు స్వతంత్రంగా సేవలు అందించలేదని, పోలీసుల లాఠీలకు పని పెరిగిందని, ప్రజలకు పూర్తిస్వేచ్ఛ దొరకలేదనే పలు అపవాదులను షేక్ హసీనా ప్రభుత్వం మూటకట్టుకుంది.బంగ్లాదేశ్‌లో నిరుద్యోగ సమస్య పెరగడం సమానత్వ భావన పలుచబడడం, వివక్ష పాలనకు రెక్కలు రావడం, ప్రతిపక్ష పార్టీలను పాతరేసే కుయుక్తులు పెరగడం,స్వపక్షాలకు పెద్దపీట వేయడం,స్వాతంత్ర్య పోరు చేసిన యోధుల కుటుంబాలకు 30 శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కల్పన, ప్రతిపక్ష గళాలను నొక్కివేయడం లాంటి అవలక్షణాలతో విద్యార్థులు ప్రారంభించిన చిన్నచిన్న నిరసనలు క్రమంగా పెరుగుతూ ఉప్పెన వలె ఎగిసిపడి, షేక్ హసీనా రాజీనామా చేస్తూనే దేశాన్ని వదిలి పారిపోయే దుస్థితి రావడం విచారకరం. ఈ ఆందోళనలు తీవ్ర రూపం దాల్చి ప్రభుత్వ కార్యాలయాలు, అవామీపార్టీ నాయకుల ఇళ్లు, కార్యాలయాలను మంటలకు ఆహుతి చేయడం, ప్రధాని నివాసం పూర్తిగా దాడికి గురి కావడం లాంటి దుర్ఘటనలు చూస్తుండగానే జరిగిపోయాయి. ఆందోళనల ధాటికి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తితోసహా ఇతర న్యాయమూర్తులు కూడా రాజీనామా చేయడం, తాత్కాలిక ప్రధానిగా నోబెల్ పురస్కార విజేత మహమ్మద్ యూనిస్ ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం చకచకా జరిగిపోయాయి. నేడు తిరిగి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వం ఏర్పడుతుందో లేదా మిలటరీ పాలనకు దారి తీస్తుందో తెలియడం లేదు. నేడు బంగ్లాదేశ్ ఎదుర్కొంటున్న పరిస్థితులే పలు ప్రపంచదేశాల్లో కూడా నెలకొన్నాయని తెలుస్తున్నది. ప్రజాస్వామ్యం పట్టు తప్పుతోంది.ముష్కర మూకల దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయి. ప్రపంచ శాంతి గాల్లో దీపం అవుతున్నది. యూఎస్. యూకె, భారత్ లాంటి దేశాల్లో కూడా పలు సందర్భాల్లో ప్రజాస్వామ్యం గాడితప్పిన ప్రతిసారి సరైన నిర్ణయాలు సకాలంలో తీసుకొని ప్రజాస్వామ్య పాలనలకు తిరిగి పట్టం కట్టడం చూస్తున్నాం. పత్రికల స్వేచ్ఛ, నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ, స్వతంత్రమైన న్యాయవ్యవస్థ, ప్రజల నిబద్ధత వంటివితోడై ఆయా దేశాల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఎన్నిక కావడం జరుగుతున్నది. వైవిధ్యభరిత భారతంలో కూడా ప్రజాస్వామ్య పాలనను ప్రజలు గౌరవిస్తున్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి.సమస్యలకు పరిష్కారాలు వెతుకుతున్నారు. ప్రజల అభిప్రాయాలకు విలువ పెరుగుతున్నది. నిరసన ఎన్నడూ అదుపు తప్పడంలేదు. ప్రపంచ కుగ్రామంలో అప్రజాస్వామిక శక్తులు రెచ్చిపోతున్నాయి. ఇలాంటి అసాంఘిక శక్తులకు స్వార్థరాజకీయ పార్టీలు,విదేశీ కుతంత్ర హస్తాలు,మత ఛాందస వాదులు వంత పలుకుతున్నాయి. ప్రపంచంలో శాంతిస్థాపన జరగాలంటే పలు దేశాల్లో తిరిగి ప్రజాస్వామ్యపాలనలు పునరుద్ధరించబడాలని మూర్ఖమూకలు తెలుసుకోవాలి.విశ్వశాంతి దీపానికి ఆజ్యంపోయాలి. •

## ప్రజావాక్కు



### ఓటరు జాబితా తయారీకి ఆదేశించాలి

స్థానిక ఎన్నికల నిర్వహణపై పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కసరత్తు ప్రారంభంచేయాలి. ఎన్నికల నిర్వహణలోప్రధానమైన వార్డుల విభజనపై ప్రభుత్వం మొదటగా దృష్టిసారించాలి.ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామపంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరుజాబితాను తయారు చేయాలని అధికారులు ఇందుకు సంబంధించి ఇటీవల జిల్లాలోప్రజాపాలనలో కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లాలోని ఎంపిడివో,ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులకు గతంలో తప్పులుగా ఎంటర్ చేశారు. ఎన్నికల సంఘం నుంచి నియోజకవర్గం, మండలాలు, గ్రామాల వారీగా ఓటరు జాబితా రాగానే వార్డుల వారీగా విభజన చేయాలని ఒకే కుటుంబం అంతా ఒకే వార్డు పరిధిలో ఉండేలా విభజన చేయాలని ప్రధానంగా ప్రభుత్వం ఆదేశించింది.ఇందుకోసంప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వం సిద్ధం చేయాలి.

-సింగు.లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

### జయ తీరు సరికాదు

**ఇటీవలి** పార్లమెంటులో జయ బచ్చన్ ఛైర్మెన్‌తో వాగ్యుద్ధం చేసింది.ఇది ముమ్మాటికీ మంచి పద్ధతికాదు. ఆమెను జయ బచ్చన్‌గా సంబోధించాలని తీవ్రంగా వాదించడంతప్పే. ఇది సభా మర్యాదను ఉల్లంఘించడం.అసలు ఆమె చిన్న అనవసర విషయంపై అంత రాద్ధాంతం చేయడం ఎందుకు? ఒక గౌరవ రాజ్యసభ సభ్యురాలైన ఆమె సభాధ్యక్షుడితో అలా మాట్లాడటం విజ్ఞతకాదు. ఎన్నో ముఖ్యమైన ప్రజలకు అవసరమైన విషయాలపట్ల చర్చలుచేయాలి. వాదించాలి తప్పు లేదు. కానీ ఇలాంటి పనికిమాలిన వాటికి సభా సమయాన్ని గౌరవాన్ని పాడు చేయడం ఆమెకు తగినది కాదు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### సీరియల్ నెంబర్ ముద్రించాలి

రేషన్ కార్డులపై సీరియల్ నెంబర్ ముద్రించాలి. ప్రతి నెలా రేషన్‌కార్డుదారుల సెల్‌నెంబర్‌కు ఫలానా నెంబర్ నుండి ఫలానా నెంబర్‌వరకు ఈ తేదీలో రేషన్ ఇవ్వబడును అని ప్రతిరేషన్ డీలర్ నుండి వారి కార్డుదారులకు ఎస్‌ఎమ్‌ఎస్‌ల ద్వారా తెలియచేయడం వలన ఆయా తేదీలలో కార్డుదారులకు సులభంగా రేషన్ తీసుకోగలరు. పై పద్ధతులు ద్వారా రద్దీని తగ్గించవచ్చు.

-సి.ఎన్.నారాయణ, హైదరాబాద్

### పూర్తిస్థాయిలో అందించాలి

రాష్ట్రంలోని పలు జిల్లా ఆస్పత్రుల్లో గుండె పరీక్షలకు ఉపయోగించే యంత్రాలు,టెక్నీషియన్లు, స్పెషలిస్టులు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంటున్నాయి. కొన్ని చోట్ల లక్షలు పెట్టి తెప్పించిన అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేయడానికి సరైన గదులు లేక వినియోగించలేని పరిస్థితినెలకొంది. అందువల్ల పరీక్షలకు ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి రావడం, వ్యయంతో కూడుకోవడమేకాకుండా వైద్యంలోజాప్యానికి కూడా కారణమవుతుంది. పాడైన వైద్యపరికరాలను బాగు చేయడం, అత్యాధునిక వైద్యపరికరాల వినియోగం కోసం టెక్నీషియన్లు, స్పెషలిస్టులను నియమించడం వంటి చర్యలు తీసుకొని, రోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో పూర్తిస్థాయిలో ఉచితవైద్యసేవలు అందించాలి.అన్ని చికిత్సలు అందుబాటులో ఉంచాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అక్రమ శిక్షల నుండి రక్షణ

**జులై** ఒకటి నుండి అమలులోకి వచ్చిన కొత్త చట్టాలలో మానవీయతను జీవించే హక్కును అక్రమ శిక్షల నుండి రక్షణ పొందే హక్కును కల్పించాలి. కానీఅలా కాకుండా అమానవీయత కేంద్రీకృత శిక్షల వ్యవస్థకు నాంది ప్రస్తావనగా ఉన్నాయి. అది రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛలను హరించడమే అవుతుంది. కానీ సుప్రీంతీర్పుల ప్రకారం పుట్టుస్వామి,మేనకాగాంధీ లాంటి కేసులలో ఇచ్చిన స్వేచ్ఛను కాలరాయడమే అవుతుంది. అసలు హెబియస్ కార్పస్ అనే ప్రాణధార రిట్‌కు అర్థమే లేకుండాపోయింది. ఇంకా చెప్పాలంటే ప్రజలందరి మీద ప్రభావం చూపే విధానాలు రూపకల్పన చేసినప్పుడు పౌర భాగస్వామ్యం అనేది తక్షణ ప్రాణావసరం.

-భారత అవినాష్, జనగామ

### డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలి

**ఉభయ** రాష్ట్రాల్లో అనేక మార్లు బస్‌లలో ప్రయాణించిన వారు బస్ అతివేగం, డ్రైవర్ విశ్రాంతి కొరత వల్ల విగత జీవులుగా మారిన దుర్ఘటనలు అనేకం.వేగపరిమితి లేకుండా గమ్యం చేరడమే ముఖ్యం కాదని తెలిసినా, డ్రైవర్లు పోటీ, ఇతర కారణాల వల్ల కొన్నిచోట్ల రహదారుల దుస్థితివల్ల ప్రమాదాలు కోరి తెచ్చుకునే రీతిలో ఉంటున్నాయి. రవాణా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి,నిబంధనలు పాటించని వారిపై చర్య తీసుకోవచ్చు. మానవ తప్పిదం కన్నా, అతినమ్మకం దీనికి మూలం కారణం. బస్‌డ్రైవర్లకు ఆ విధంగా సూచనలు ఇవ్వాలి.

-బి. మధు, విశాఖపట్నం

# అన్యాయం జరిగిన ప్రాంతాలకు న్యాయం చేయండి!

వి.శంకరయ్య

బ్రిటిష్ వలస పాలకుల విభజించి పాలించే విధానాల వలన కావచ్చు లేదా అనివార్య చారిత్రక కారణాలు కావచ్చు.స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచినా అవశేష ఆంధ్రప్రదేశ్‌లో నేటికీ ప్రాంతీయ అసమానతలు వెర్రితలలు వేస్తున్నాయి.రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నాయి. తుదకు రాష్ట్ర విభజన చట్టం కూడా రాజముద్ర వేసింది. ప్రాంతీయ అసమానతలు ప్రాంతీయవాదం కవల పిల్లలని మరచిపోకూడదు. దీని దుష్ఫలితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒక మారు చవిచూసింది. గత పాలకులు అయిదేళ్ల కాలంలో ప్రాంతీయ అసమానతల నిర్మూలన పేరుతో మూడు రాజధానుల సిద్ధాంతం తెరమీదకు తెచ్చిన ప్రాంతీయ భావోద్వేగాలు, విద్వేషాలు మరింతగా పెంచారు తప్ప వెనుకబడి ప్రాంతాల్లో ఆర్థిక సామాజిక భౌతిక రంగాల్లో అభివృద్ధి ఏమాత్రం సాధించలేదు. అయితే గత ప్రభుత్వం అమలు జరిపిన సంక్షేమ పథకాలే ప్రాంతీయాభివృద్ధిని సాధించి ఉంటే గత అయిదేళ్లకాలంలో బటన్ నొక్కి పంచిన నిధులతో రాయలసీమలో వలస బతుకులు నివారింపబడి ఉండాలి. శ్రీకాకుళం జిల్లా నుండి మత్స్యకారులు చేపలవేటకు గుజరాత్‌కు వెళ్లేవారు కాదు. తత్ఫలితంగానే మొన్నటి ఎన్నికల్లో వైఎస్సార్‌సిపి పార్టీ ఓటమి పాలయ్యింది. ఈ అనుభవం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి గుణపాఠంగా ఉండాలి. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సాధించే క్రమంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో సమానంగా పురోగతి సాధించేందుకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా నిధులు కోరే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కూడా వెనుకబడిన జిల్లాలు అభివృద్ధి చెందిన జిల్లాలతో సమానంగా పురోగతి సాధించేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగానిధులు కేటాయించి ప్రత్యేక దృష్టి సారించినప్పుడే ప్రాంతీయ అసమానతల నిర్మూలన సాధ్యమవుతుంది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల ప్రజల మనోభావాలు డిమాండ్ల ఆశలు, ఆకాంక్షలు తుదకు ఆహారపు అలవాట్లు ఒకటిగాలేవు.కోస్తా జిల్లాల్లో పంట కాలువల్లో గుర్రపుడెక్క తొలగించాలని పండిన పంటకు గిట్టుబాటు ధరలు లభించాలని లేకుంటే పంట హాలీడే ప్రకటించుతామని ఆక్రోశానికి మరిన్ని రాయితీలు కావాలని కోరుతుంటారు. కానీ రాయలసీమ ఉత్తరాంధ్ర పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది. రాయలసీమలో పంట కాలువలే లేవు. క్రాప్‌హాలిడే అనే మాట కొత్తగా ఉంటుంది. వర్షాధారం పంటల సాగు జూదంలా మిగిలింది. సీమలో ఎప్పుడూ క్రాప్ హాలిడేనే. సాగునీటికి కాదు కదా తాగునీటికి నేటికీ మహిళలు మైళ్ల కొద్దీ వెళ్లవలసి వస్తోంది. కోస్తా జిల్లాల్లో సంక్రాంతి పండుగ ముందు నెలల్లో యువకులే కాదు సగటుమనిషి కోడిపందేళ్లకు అవసరమైన కోడి పుంజుల పెంపకం మరీ శృతిమించితే క్యాజినోల నిర్వహణ కోసం సన్నాహాల్లో బిజీగా ఉంటే పండుగ పూటైనా ఆనందంగా గడిపేందుకు ముందు నెలలనుండే రాయలసీమలో కుటుంబాలకు కుటుంబాలు బెంగళూరు, తదితర పట్టణ ప్రాంతాలకు వలసబోయి నాలుగు రాళ్లు సంపాదించుకొని తిరిగొచ్చే హడావుడిలోఉంటున్నారు. జూన్ మాసం మొదట్లో గోదావరి నుండి డెల్టాకు నీళ్లు అందాయి.అదే రాయలసీమలో రైతులు దిక్కులుచూస్తూ ఉండిపోయారు. పడిన నాలుగు చినుకులకు పొలంలో విత్తనంవేసి ఆకాశంకేసి చూడటం మిగిలింది. ఈ దుస్థితికి రాయలసీమ వాసులు కోస్తా జిల్లాల వాసులను చూసి ఈర్ష్యపడటం లేదు.అసూయ ఏమాత్రం లేదు. తాము కూడా రాష్ట్రంలో అభివృద్ధిచెందిన జిల్లా ప్రజలల్లాగా తలెత్తుకు తిరగాలని ఆశిస్తున్నారు. రాయలసీమలో విస్తారంగా ఉండే పొలాలకు అవసరమైన సాగునీరు అందించితే బంగారం పండించే కండబలం సీమ రైతులకుఉంది.వ్యవసాయం కుదటపడితే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లభిస్తుంది. వ్యవసాయం కుదట పడాలంటే పుష్కలంగా సాగునీరు కావాలి. అదే జరిగితే భూమి లేని వారికి కూడా ఉపాధి కలుగుతుంది. రాష్ట్రంలో ఎవరు అధికార పగ్గాలు చేపట్టినా తెలంగాణతో ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో వ్యవహరించితే తప్ప సీమ సాగునీటి ప్రాజెక్టులకు అన్యథా మార్గంలేదు. ఈ అంశంలో సీమ ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై గంపడాశలు పెట్టుకొన్నారు.రాష్ట్రంలో అంతర్గత నదులఅనుసంధానం దీర్ఘకాలిక ప్రయోజనాలతో కూడుకొన్నది. ఇదిలా ఉండగా 2024ఎన్నికల ఫలితాలు అన్ని రాజకీయ పార్టీలకు తుదకు రాజకీయ విశ్లేషకులతోపాటు అందరికీ సరికొత్త గుణపాఠాలను నేర్పాయి. మరి కొందరికి దిగ్భ్రాంతి కలుగచేశాయి. అమరావతి రాజధాని అని అరమరికలు లేకుండా చంద్రబాబు నాయుడు ప్రకటించినా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అంటే సంక్షేమ పథకాలు భావోద్వేగాలు మాత్రమే ఉత్తరాంధ్ర ప్రజల కోరుకోవడం లేదని తేలిపోయింది. తమ జీవితాల్లో వెలుగులు పొడచూపాలని బీడుబారిన భూములకు సాగునీరు అందాలనే దిశగా ఆలోచించారు. సూటిగా నిర్మొహమాటంగా చెప్పాలంటే ముఖ్యమంత్రిపైన కూటమిపైన బృహత్తర బాధ్యతనుపెట్టారు. రాజధాని విమానాశ్రయాలు నౌకాశ్రయాలు తక్షణ కర్తవ్యాలు కావని తేల్చి చెప్పారు.తాము పుట్టిన గడ్డలోనే గౌరవంగా బతకాలని కోరుకుంటున్నారు. విస్తారంగా ఉండే పొలాలకు సాగునీరు అందించగలిగితే అదే వారికి పదివేల వరహాలు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత తొలిసారి ఉత్తరాంధ్ర పర్యటన సందర్భంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైనా ఈలోపు ఎత్తిపోతల ద్వారా పోలవరం ఎడమ కాలువ ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని ప్రకటించడాన్ని స్వాగతించారు. ఉత్తరాంధ్ర సుజలస్రవంతి పట్టాలకెక్కించడం వంశధార నాగావళి అనుసంధానం పూర్తి చేస్తే కూటమి సర్కారుకు యాభైశాతం మార్కులు పడినట్లే. వెనుకబాటులో పోలికలున్నా నిత్యక్షామపీడిత ప్రాంతమైన రాయలసీమ పరిస్థితి ఉత్తరాంధ్రకు భిన్నంగా ఉంటుంది.2014-19మధ్య చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటూ పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను రాయలసీమ పొలాలను తడిపానని చేసిన ప్రకటనఅప్పట్లో సీమవాసులునమ్మలేదు.లేకుంటే 2019ఎన్నికల ఫలితాలు అలా ఉండేవికావు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ అంశం సదా విస్మరించకూడదు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసత్వంతో వచ్చిన జగన్మోహన్ రెడ్డిని సీమ ప్రజలు గుడ్డిగా నమ్మారు. అయితే అయిదేళ్ల అనుభవంతో 2019 ఎన్నికల్లో టిడిపికి 52 స్థానాలకు మూడు చోట్లమాత్రమే గెలుపు ఇస్తే2024ఎన్నికల్లో మొత్తం సీన్ రివర్స్‌చేశారు.చంద్రబాబు మీద ఎంతో నమ్మకం లేనిదే విజయం సాధ్యంకాదు కూడా. సీమవాసుల్లో రాజధాని లేక హైకోర్టుకావాలనే డిమాండ్ సమసిపోలేదు. చంద్రబాబు నాయుడు తనహయాంలో సీమవాసుల ఆకాంక్షలుపెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం తుదిదశకు తీసుకురాగలిగితే సీమబిడ్డగా జీవితం ధన్యమవుతుంది. విశ్లేషకుల అంచనాలకు కూడా అందని ఈవిలక్షణమైన తీర్పుకు సార్థకత ఏర్పడుతుంది. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# జార్ఖండ్‌లో మాయం.. ఢిల్లీలో ప్రత్యక్షం

## చంపయి సొరెన్ బిజెపిలో చేరికపై ఉత్కంఠ



**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** జార్ఖండ్ మాజీ సీఎం, జెఎంఎం సీనియర్ నాయకుడు చంపయి సొరెన్ ఆదివారం ఢిల్లీలో కనిపించడంపై పార్టీలో అంతర్గత ముసలం మొదలయిందన్న చర్చలు తారస్థాయికి చేరాయి. గడచిన రెండురోజుల నుంచి ఆయన బిజెపిలో చేరిపోతున్నట్లు కథనాలు వెలువడుతున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై చంపయి మాత్రం తాను ఎక్కడుండాలో అక్కడే ఉన్నానని చెపుతూ సమాధానాన్ని చాకచక్యంగా దాటవేస్తూ వస్తున్నారు. ఢిల్లీలో మీడియా కురిపించిన ప్రశ్నలకు కూడా ఇదే సమాధానం ఇచ్చారు. అయితే తాను తన కుమార్తెను కలుసుకునేందుకు వచ్చానని చెప్పాడు. ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే చుట్టుముట్టిన మీడియా అడిగి ప్రశ్నలకు సమాధానాలు దాటవేసారు. తాను తన వ్యక్తిగత పనుల నిమిత్తం ఢిల్లీకి వచ్చానని ఆయన చెపుతున్నారు. జార్ఖండ్ అసెంబ్లీకి ఈ ఏడాదిలో ఎన్నికలు జరగనున్న దృష్ట్యా బిజెపి పాగా వేసేందుకు అక్కడ విస్తృత కసరత్తులు ప్రారంభించింది. ఇందులో భాగంగానే హేమంత్ సొరెన్‌పై అసంతృప్తి ఉన్న నాయకులకు బిజెపి గేలం వేస్తోంది. ముఖ్యమంత్రిగా అతికొద్దికాలం మాత్రమే పనిచేసిన చంపయి సొరెన్ తనకు సీఎం పదవి ఇచ్చినట్లే ఇచ్చి లాగేసుకున్నారన్న అసంతృప్తిలో ఉన్నారు. అంతేకాకుండా జార్ఖండ్ ముక్తిమోర్చా వ్యవస్థాపకుడు శిబుసొరెన్‌కు అత్యంత వీర విధేయునిగా కొనసాగిన సొరెన్ పట్ల హేమంత్‌సొరెన్ వైఖరికి ఆయన అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. పైకి తనకు ఎలాంటి అసంతృప్తి లేదనిచెపుతున్నా ఆయన లోలోపల రగులుతున్నట్లు ఆయన సన్నిహితులే చెపుతున్నారు. పార్టీ మారి బిజెపిలో చేరితే తనకు విస్తృతప్రయోజనాలుంటాయని, మళ్లీ సీఎం పీఠం లభించినా ఆశ్చర్యం లేదని విశ్వసిస్తున్న చంపయి అనుచరులు ఆయన్ను అటువైపు ఆలోచించాలనికూడా చెపుతున్నట్లు సమాచారం. దీనికితోడు చంపయి కూడా హటాత్తుగా ఢిల్లీలో కనిపించడంతో ఆయన బిజెపిలో చేరేందుకు మార్గం సులువయిందన్న వార్తలు వెలువడ్డాయి. అంతేకాకుండా ఆదివారం ఆయన బిజెపి పెద్దలను కలుసుకుంటారని అనంతరం పార్టీలో చేరిక నిర్ణయంపై ఒక స్పష్టత ఇస్తారని చంపయి వర్గీయులు చెపుతున్నారు. అలాగే ఆయనతోపాటుగా మరికొందరు ఎమ్మెల్యేలు కూడా పార్టీ ఫిరాయించేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మాజీ సీఎం చంపయి బెంగాల్‌లోని బిజెపి నాయకుడు సువేందు అధికారిని కోల్‌కత్తాలో ముందురోజే కలిసారని చంపయితోపాటు నలుగురు ఇతర జెఎంఎం నాయకులు కూడా ఆయన వెంట వెళ్లారని తెలుస్తోంది. అయితే వీటినిఖండించిన చంపయి ఈ ప్రచారంపై తనకు తెలియదని, తానెక్కడ ఉండాలో అక్కడే ఉన్నానని ఆయన అన్నారు. హేమంత్‌సొరెన్ అరెస్టుతో చంపయి సొరెన్ జార్ఖండ్ సీఎం పగ్గాలుచేపట్టారు. గత ఫిబ్రవరిలో బాధ్యతలు స్వీకరించిన ఆయన కేవలం నాలుగు నెలలు వ్యవధిలోనే ఆ పదవికి రాజీనామాచేసి బెయిల్‌పై వచ్చిన హేమంత్ సొరెన్‌కు తిరిగి పగ్గాలు అప్పగించేసారు. మాజీ ఎమ్మెల్యేలోబిన్ హెంబ్రోచ్ ఇటీవలే జెఎంఎం నాయకులతో సంప్రదింపులు జరుగుతున్నట్లు సమాచారం. అలాగే బిజెపినాయకులతో కూడా టచ్‌లో ఉన్నారని తెలుస్తోంది. అయితే చంపయి మాత్రం ఈ కలయికను కొట్టిపారేస్తున్నారు. ఇదంతా రొటీన్ వ్యవహారమేనని తేలిగ్గా తేల్చిపారేశారు. ఇదిలా ఉంటే పార్టీ ఫిరాయింపుల చట్టం కింద జెఎంఎం ఎమ్మెల్యే లోబిన్ హెంబ్రోమ్‌ను ఇటీవల అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే.

బిజెపికి టచ్‌లో ఉన్న లోబిన్ జెఎంఎం నుంచి సాధ్యమైనంతగా నాయకులను బిజెపిలో చేర్చే లక్ష్యంతో ఉన్నారు. ఇప్పటికే బిజెపి జార్ఖండ్‌లో పార్టీ చైతన్య జాతాలను షురూ చేసింది. అసోం సీఎం హిమంతబిశ్వశర్మ, కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు జిల్లాల హెడ్‌లతో సమావేశాలు కూడా నిర్వహించారు. అయితే ఇప్పటి వరకూ ఎవరూ తమతో టచ్‌లోకి రాలేదని కేవలం మీడియా నుంచే వింటున్నామని హిమంత బిశ్వశర్మ అన్నారు. జార్ఖండ్ బిజెపి మాజీ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపి దీపక్ ప్రకాష్ కూడా ఇదే విధంగా వివరణ ఇచ్చారు. ఈ నిర్ణయం కేంద్ర నాయకత్వంపై ఉంటుందని తనకు కూడా మీడియా ద్వారానే సమాచారం అందిందని అన్నారు. జార్ఖండ్‌కు సేవలందించిన మంచి సీఎం అని ఆయన కితాబునిచ్చారు.



# భారత సంతతికి చెందిన ముగ్గురు కుటుంబీకులు మృతి

## అమెరికాలో కారుప్రమాదం

**టెక్సాస్, ఆగస్టు 18:** కారుప్రమాదంలో భారతీయ సంతతికి చెందిన ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారు మృతిచెందారు. వారికుటుంబంలోని 14 ఏళ్ల కుమారుడు మాత్రం మృత్యువు నుంచి బయటపడగలిగాడు. 45 ఏళ్ల అరవింద్ మణి ఆతని భార్యప్రదీపా అరవింద్‌లు 17 ఏళ్ల కుమార్తె ఆండ్రిల్ అరవింద్ వీరంతా ఒకే కారులో ప్రయాణిస్తున్నారు. హటాత్తుగా ఉదయం 5.45గంటలకు లాంపాస్ కౌంటీ వద్ద జరిగిన ప్రమాదంతో వీరు ముగ్గురుచనిపోగా కుమారుడు అడ్రియన్ మాత్రం మిగిలాడు. ప్రమాద సమయంలో ఆడ్రియన్ కారులో లేకపోవడమే ఆతడిని రక్షించింది. గోఫండ్‌మీ పేజిని సెటప్‌చేసి ఆ బాలుడిని ఆదుకోవాలన్న విజ్ఞప్తుల మేరకు ఆతడికి సహాయార్థం వెనువెంటనే ఏడు లక్షల డార్లు అందాయి. కుటుంబసభ్యులను పోగొట్టుకున్న ఆండ్రిల్ అరవింద్‌ను ఆదుకోవాలని గోఫండ్‌మీ పేజ్ ఏర్పాటు చేసారు. అందుకు తగినట్లుగానే ఆ బాలుడి సహాయార్థం విరాళాలు కూడా అందాయి. నార్త్ టెక్సాస్‌లో ఉన్న కుమార్తె కళాశాలకు అరవింద్ భార్య ప్రదీప కుమార్తెలు కలిసి వెళుతున్నారు. డల్లాస్ యూనివర్సిటీకి వెళ్లి అక్కడ కంప్యూటర్ సైన్స్ చదివేందుకు కుమార్తెను చేర్పించేందుకు తీసుకెళుతున్నారు. ఈలోపే కారు ప్రమాదం జరిగి మొత్తం అక్కడే ముగ్గురూ చనిపోయారు. కారు అత్యంత వేగంగా అంటే 160 కిలోమీటర్ల వేగంతో వెళుతున్నందున ప్రమాదం జరిగిందని చెపుతున్నారు. తనముందు నుంచే ఆకారు దూసుకువెళ్లిందని అప్రాంతానికి చెందిన వాహనదారుడు ఒకరు చెప్పారు. ఒక కాంక్రీటు గోడవైపు దూసుకుని పోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని చెపుతున్నారు.


# జమ్మూ కాశ్మీర్ మాజీ సిఎం గులాంనబీ ఆజాద్‌కు షాక్

## కాంగ్రెస్ గూటికి తాజ్ మొహియుద్దీన్!



**శ్రీనగర్, ఆగస్టు 18 :** జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ సిఎం గులాంనబీ ఆజాద్.. డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీకి షాక్ తగిలింది. ఈ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీమంత్రి తాజ్ మొహియుద్దీన కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించారు. 'కొన్ని రోజుల్లో నేను కాంగ్రెస్ పార్టీలో చేరుతాను. ఆజాద్ సాబ్ నాకు పార్టీలో చాలా గౌరవం ఇచ్చారు ఆజాద్ కూడా మళ్లీ కాంగ్రెస్‌లోకి రావాలని కోరుకుంటున్నా. అప్పుడు నేను పూర్తి స్థాయిలో సంతోషంగా ఉంటాను. నాకు కాంగ్రెస్ పార్టీతో సుమారు 45 యేళ్ల అనుబంధం ఉంది. నేను మళ్లీ నా సొంత గూటికి చేరుకోబోతున్నా. అయితే నేను నా కార్యకర్తల అభిప్రాయాలను బట్టి ఈ నిర్ణయం తీసుకున్నా. వారంతా నేను కాంగ్రెస్‌లో చేరాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. అందుకే నేను మళ్లీ కాంగ్రెస్‌లో చేరనున్నాను' అని అన్నారు. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలోని ఉరీ అసెంబ్లీ సెగ్మెంట్ మాజీ ఎమ్మెల్యే అయిన మొహియుద్దీన్ 2022 ఆగస్టులో ఆజాద్‌కు మద్దతుగా కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. అనంతరం ఆజాద్ పెట్టిన డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీలో చేరారు. గులాంనబీ ఆజాద్‌కు చెందిన డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (డిపిఎపి) కాంగ్రెస్‌లో విలీనం అవుతుందని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. శనివారం తాజ్ మొహియుద్దీన్ కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించడంతో ఊహాగానాలు మరింత ఎక్కువ అయ్యాయి. అయితే ప్రచారాన్ని డిపిఎపి అధికార ప్రతినిధి సల్మాన్ నిజామీ ఖండించారు. గులాంనబీ ఆజాద్ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టినప్పటి నుంచి ఆయనకు ఏ కాంగ్రెస్ నాయకుడు నేరుగా లేదా టెలిఫోన్ ద్వారా సంప్రదించలేదని స్పష్టం చేశారు. ఈ పుకార్లు పూర్తిగా నిరాధారమైనవి, అబద్ధం మాత్రమే అని అన్నారు. గందరగోళాన్ని సృష్టించి తమ పార్టీని విచ్ఛిన్నం చేయడానికి ఇలాంటి ప్రచారం జరుగుతోందని తెలిపారు ఈ ట్రాప్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు చిక్కు కోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక.. జమ్మూకాశ్మీర్‌లో సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1న, హర్యానా లో అక్టోబరు 1న అసెంబ్లీ జరుగుతాయని, రెం డు రాష్ట్రాల్లో అక్టోబరు 4న ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఇసి వెల్లడించిన విషయం తెలిసిందే. జమ్మూ కాశ్మీర్‌లో మొదటి దశలో 24 సీట్లకు, రెండో దశలో 26 సీట్లకు, మూడో దశలో 40 సీట్లకు ఎన్నికలు జరుగుతాయి. ఇక్కడ చివరి సారిగా 2014 నవంబరు–డిసెంబరులో ఐదు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.

# తృణమూల్ ఎంపీ క్షమాపణలు



**కొల్‌కత్తా, ఆగస్టు 18:** కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటన గురించి సోషల్‌మీడియా పోస్టు చేస్తూ మృతురాలి పేరు బహిర్గతం చేసినందుకు టీఎంసీ పార్టీ ఎంపి రచన బెనర్జీ క్షమాపణ చెప్పారు. కోల్‌కతాలోని ఆర్జీ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన పై ఆమె ఇటీవల సోషల్ మీడియా షేర్ చేశారు. ఇందులో మృతురాలి పేరును ఆమె బహిర్గతం చేశారు. దీంతో హత్యాచారానికి గురైన అమ్మాయి పేరును ప్రస్తావించినందుకు నెటిజన్లు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలకత్తా హైకోర్టు న్యాయవాది సచిన్ బసు ఆమెపై కోర్టులో ఫిర్యాదు దాఖలు చేశారు. ఎంపీ షేర్ చేసిన వీడియోలో బాధితురాలి పేరును పలుమార్లు ప్రస్తావించారని, దీనివల్ల ఆమె కుటుంబం పడుతున్న బాధ మరింత తీవ్రమవుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆమె తన తప్పును అంగీకరించి బహిరంగ క్షమాపణలు చెప్పారు. సోషల్ మీడియా నుంచి ఆ వీడియోను డిలీట్ చేసినట్లు పేర్కొన్నారు. 'ఇది కచ్చితంగా నా తప్పే. అలా చేసి ఉండకూడదు. వీడియో తీస్తున్నప్పుడు భావోద్వేగానికి గురయ్యాను. అలా మాట్లాడు తుండగా అనుకోకుండా ఆమె పేరు వచ్చింది. ఇందుకు క్షమాపణలు కోరుతున్నాను అని పేర్కొన్నారు. మరోవైపు ఇదే నేరానికి సంబంధించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారే ఆరోపణలపై బీజేపీ నేత లాకెట్ ఛటర్జీ, మరో ఇద్దరు ప్రముఖ వైద్యులకు కోర్టుసమన్లు జారీ చేసింది. ఆదివారం లాల్‌బజార్‌లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

# ఉక్రెయిన్, రష్యాల మధ్య కాల్పుల విరమణ చర్చలు వాయిదా




**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** ఉక్రెయిర్ రష్యాలమధ్య జరుగుతున్న యుద్ధకాండను నిలిపివేసేందుకు ఖతార్ మధ్యవర్తిత్వ చర్చలుప్రారంభించింది. ఇరుదేశాలమధ్య జరుగుతున్న దాడులు తీవ్రతరం కావడం ప్రత్యేకించి ఇంధనరంగం, విద్యుత్‌మౌలికవనరులు, అణు వ్యవస్థలపై జరుగుతున్న దాడులు ఆందోళనకరమని ప్రపంచ దేశాలు భావిస్తున్న తరుణంలో ఖతార్ మధ్యవర్తిత్వానికి ముందుకురావడం దోహాలో ఇందుకు సంబంధించి చర్చలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఉన్నట్లుండి ఈ వారంలోనే ఉక్రెయిన్‌సేనలు రష్యా పశ్చిమప్రాంతంలోని కర్స్క్ ప్రాంతంలోకి చొచ్చుకురావడం రష్యాకు ఆందోళన కలిగించింది. దీనిపై దౌత్యపరమైన మధ్యవర్తిత్వంలో ఉక్రెయిన్ మాస్కోలు రెండూ కూడా కాల్పుల విరమణపై చర్చించేందుకు ముందుకు వచ్చినట్లు సమాచారం. రెండుదేశాలు కూడా ఒకరిపై ఒకరు అవిశ్రాంతంగా దాడులుచేసుకోవడంవల్ల ఇంధన గ్రిడ్‌లు దెబ్బతింటున్నాయి. దీనివల్ల రెండువైపులా కూడా ఆర్థికసంక్షోభం తలెత్తుతున్నదని ఇరుదేశాలు కూడా అంగీకరించాయి. అయితే ఉక్రెయిన్ సేనలు రష్యాలోని కర్స్క్‌ప్రాంతంలోకి చొరబడటం తన మిలిటరీ కార్యకలాపాలను ఉధృతం చేయడంతో ఈ చర్చలు పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ మాట్లాడుతూ తమ దళాలు కర్స్క్‌లో అప్రమత్తంగా ఉన్నాయని, 11రోజులుగా ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ సేనలకు ఈప్రాంతం కీలకంగా నిలిచిందని, ఇదే తీరుతో ముందుకుపోతామని ప్రకటించారు. రష్యాకు చెందిన సరఫరా రూట్లను, దళాల కదలికలను దెబ్బతీసేందుకు ఈప్రాంతం కీలకంగా నిలిచింది. ఈవాదనలకు తోడుగానే రష్యా ఇటీవలే ఉక్రెయిన్ తమకు కీలకమైన వంతెనను ధ్వంసంచేసిందని ఆరోపణలుకూడా చేసింది. దీనితో రష్యా అధికారులు ఉక్రెయిన్ చొరబాట్లకు పాల్పడుతోందని, అందువల్ల ఖతారి మధ్యవర్తులతో తమ భేటీ వాయిదా వేసుకున్నట్లు సమాచారం అందించింది. అయితే రష్యా బృందం అధికారికంగా ఈ చర్చలను రద్దుచేస్తున్నట్లు ప్రకటించలేదు.

మరింత గడువు కావాలని మాత్రమే కోరింది. దీనితో తప్పనిసరి పరిస్థి తుల్లో ఖతార్ చర్చలను కొంతమేర జాప్యం చేస్తు న్నట్లు వెల్లడించకతప్పలేదు. గతంలో ఇస్తాం బుల్లోను, ఐక్యరాజ్యసమితిలో కూడా ఇలాంటి చర్చలకు ప్రయత్నాలు జరిగాయి. అయితే ఇవన్నీ గోప్యంగా ఉంచారు. ఈ చర్చలు కూడా వాయిదా పడ్డాయి. రెండుదేశాలమధ్య దాడులు భీకర రూపం దాల్చడంతో ఆనాడు కూడా చర్చలను వాయిదా వేసారు.

# రష్యా తూర్పుతీరంలో భూకంపం

## 7.0 తీవ్రతతో ప్రకంపనలు



**మాస్కో, ఆగస్టు 18:** రష్యాలోని తూర్పుతీరంలో షివెలక్ అగ్నిపర్వతం బద్దలవడంతో ఒక్కసారిగా భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై 7.0 అయస్కాంత శక్తితో ఈభూకంపం సంభవించిందని చెపుతున్నారు. రష్యాకు తూర్పుతీరంలో ఈ అగ్నిపర్వతం వద్ద సంభవించిన ఈభూకంపం సముద్ర మట్టానికి ఎనిమిది కిలోమీటర్ల లోతున సంభవించింది. అంతేకాకుండా ఈ అగ్నిపర్వతం బద్దలు కావడంతో లావా, అందుకు సంబంధిన దుమ్ము ఈప్రాంతాన్ని చుట్టుసింది. కోస్తాతీరంలో ఉన్న పెట్రోపావ్లోవ్స్క్ కమంచాట్‌స్కీ నగరానికి 280 మైళ్ల దూరంలో ఈ షివలెక్ అగ్ని పర్వతాలున్నాయి. సుమారు 1.81 లక్షలమంది జనాభా ఉన్న ఈ నగరం రష్యాలోని కమ్‌చట్క కిందకు వస్తుంది. అమెరికా జియలాజికల్ సర్వే నివేదికలప్రకారం చూస్తే భూకంపం కేంద్రం ఈ నగరానికి 55 మైళ్ల దూరంలోసంభవించిందని, 30 మైళ్ల లోతున వచ్చినట్లు వెల్లడించింది. అయితే ఎలాంటి తీవ్రస్థాయి నష్టం జరగలేదని, భవనాలు ఎక్కడా కూడా దెబ్బతిన్న సమాచారం రాలేదని అధికార యంత్రాంగం వెల్లడించింది. అయితే ఈప్రకంపనలపై రష్యా సునామి కేంద్రం కూడా ఎక్కడా సునామి హెచ్చరికలు జారీచేయలేదు. అయితే అమెరికా సునామి కేంద్రం మాత్రం ప్రమాదకరమైన సునామీ తరంగాలు ఈ భూకంపంనుంచి రావచ్చని అంచనావేసింది. భూకంప కేంద్రానికి 300 కిలోమీటర్ల పరిధి వరకూ భూమి కంపించవచ్చని, సునామి రావచ్చని వెల్లడించింది. ప్రకంపనలు తీవ్రస్థాయిలో రావడంతో ఈనగర వాసులు ఇళ్లను వదిలి వెళ్లిపోయారు. ఫర్నిచర్ ఊగిపోతూ కిందపడిపోయాయి. వంటపాత్రలు కూడా చెల్లాచెదురయినట్లు చెపుతున్నారు. అనేక గ్లాస్ పాత్రలు ఈ భూకంపం కారణంగా దెబ్బతిన్నట్లు చెపుతున్నారు.

# ఆసుపత్రులకు బాంబు బెదరింపులు

**జైపూర్, ఆగస్టు 18:** రాష్ట్ర రాజధాని జైపూర్‌లోని రెండుప్రముఖ ఆసుపత్రులకు బాంబు బెదిరింపుకాల్స్ వచ్చాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఆయా ఆసుపత్రులకు చేరుకున్నారు. బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తోంది. రోగులను ఆసుపత్రినుంచి బయటకు తరలించి



వైద్యసేవలు అందిస్తున్నారు. జైపూర్‌లోని సికె బిర్లా, మోనిలెక్ ఆసుపత్రుల్లో బాంబులు ఉన్నాయనే సమాచారం అందుకోగానే పోలీసు బృందం సంఘటనాస్థలానికిచేరుకుంది. ఆ ఆసుపత్రుల్లో పెద్ద సంఖ్యలో రోగులు, వారి బంధువులున్నారు. దీనితో పోలీసులు రోగులను బయటకు తరలించారు. వైద్యులు బయటనే రోగులకు చికిత్సలు అందుతున్నాయి. ఇందుకు సంబంధించి విడియోలు వైరల్ అయ్యాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని ఆసుపత్రులకు ఇటీ వలి కాలంలో బాంబు బెదిరింపు కాల్స్ వస్తు న్నాయి. తనిఖీల అనంతరం అవి ఫేక్ అని తేలుతోంది. అయితే ఇలాంటివదంతులవల్ల సామాన్యులు, ఆసుపత్రుల్లోనిరోగులు తీవ్రఇక్కట్ల పాలవుతున్నారు.



# యుపిలో ఘోర రోడ్డు ప్రమాదం.. 10 మంది మృతి

**లక్నో, ఆగస్టు 18;** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందారు. బులంద్‌షహర్ జిల్లాలలో వ్యానును బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనాస్థలిలోనే పది మంది మృతిచెందగా మరో 27 మందికి గాయాలయ్యాయి. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అధికారులు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.


# చికిత్సకోసం వచ్చి డ్యూటీ డాక్టర్‌పై దాడి..నిందితులు పరార్

**ముంబయి, ఆగస్టు 18:** గాయాలతో ఆసుపత్రికి వచ్చిన వ్యక్తికి చికిత్స చేస్తున్న మహిళా వైద్యురాలిపై దాడి జరిగింది. రోగితోపాటు మరో ఐదారుగురు వ్యక్తులు దాడిచేసి డాక్టర్‌ను గాయపరిచారు. ముంబయిలోని సియోన్ ఆసుపత్రిలో ఆదివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. రోగితోసహా అందరూ మద్యం మత్తులో ఉన్నారని, డాక్టర్‌ను తిడుతూ అల్లరిచేసారని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. కోల్‌కత్తా వైద్యురాలిపై హత్యాచారం ఘటననేపథ్యంలో డాక్టర్లకు రక్షణ కరువైందని దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తుండగా ఈఘటన చోటుచేసుకోవడంపై వైద్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముంబయిలోని సియోన్ ఆసుపత్రికి ఆదివారం తెల్లవారు జామున ఒక వ్యక్తిముఖంపై గాయాలతో రక్త మోడుతూ వచ్చాడు. ఆతనితోపాటు ఐదారుగురు వ్యక్తులు తోడుగా వచ్చారు. వారంతా మద్యం మత్తులో ఉన్నారు. వైద్యురాలి కేకలతో సెక్యూరిటీ సిబ్బంది అక్కడికి చేరుకునేలోగా నిందితులు అందరూ పారిపోయారు.

# కమలా హారీస్ నవ్వు భయంకరంగా ఉంటుంది

## రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 18:** కమలా హారిస్‌పై ట్రంప్ తీవ్రస్థాయిలో వ్యక్తిగత విమర్శలు చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన పెన్సిల్వేనియా లోని విల్కేస్ –బారేలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కమలా హారిస్‌పై తీవ్ర స్థాయిలో వ్యక్తిగత విమర్శలు చేశారు. దీంతో పాటు అమెరికాలోని ప్రధాన పత్రికలను కూడా తప్పు పట్టారు. కమలా మారిస్ నవ్వడంపై నిషేధం ఉందని వ్యాఖ్యానించారు. దీంతో ఆమె నోరుమూసుకుని తిరుగుతోందని ఆమె నవ్వాలని తాను కోరుకుంటున్నానని వెటకారంగా పేర్కొన్నారు. టైమ్ మ్యాగజైన్ వద్ద కమలా హారిస్ ఫొటోలే లేవని ఎద్దేవా చేశారు. వారి కళాకారులు మాత్రమే డ్రాయింగ్ వేస్తారన్నారు. కమలా ఏ విషయాన్నైనా చెత్తగా చెబుతారని ట్రంప్ విమర్శించారు. ఆమె మాటల్లోనే అబద్ధాలు దొరికిపోతాయని పేర్కొన్నారు. అమెరికాలో ఉద్యోగాలను పెంచడానికి విదేశాలపై టారిఫ్‌లు విధిస్తామన్నారు. కమలా హారిస్ మార్క్సిస్ట్‌పాలసీలను అనుసరిస్తారని ఆమె తండ్రి కూడా మార్క్సిస్ట్ ఎకనామిక్ ప్రొఫెసర్‌రన్నారు. అమెరికా కవలను జో బైడెన్–హారీస్ చంపేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను బైడెన్‌కు వ్యతిరేకంగా బరిలోకి దిగానని హఠాత్తుగా ఏమైందో కానీ ఇప్పుడు హారిస్‌పై పోటీ చేస్తున్నారన్నారు. అమెరికాలోని ఏబీసీ సంస్థ ఎన్‌బీసీ,సీబీసీ , సీఎన్‌ఎన్ కంటే దారుణమైందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఇక సీఎన్‌ఎస్ ఊళ్లో రెండో ప్రపంచ యుద్ధం వచ్చినా.. అంతా బాగుగానే ఉందని చెబుతుందన్నారు. ఆ సంస్థ విలేకరిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు.




# దేశంలో గంటకు నలుగురిపై అత్యాచారం

## మెజారిటీ ఘటనల్లో అయినా వారే నిందితులు

## పని ప్రాంతాలలో మహిళలకు లోపించిన భద్రత

## మహిళలపై లైంగిక దాడులకు సంబంధించి ఎన్‌సిఆర్‌బి సంచలన నివేదిక



**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కోల్‌కతాలో పిజి వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ ఘటనకు కారకుడైన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినా దేశంలోని అన్ని ప్రాంతాల వైద్యులు తమ ఆందోళనను ఇంకా కొనసాగిస్తూనే వున్నారు. కోల్‌కతాలో పిజి వైద్యురాలిపై జరిగిన దా రుణ ఘటన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, హింసలు, వేధింపులకు సంబంధించి జాతీయ నేర గణాంకాల బ్యూరో (ఎన్‌సిఆర్ బి) విడుదల చేసిన ఓ నివేదికలో అనేక సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఎన్‌సిఆర్‌బి వెల్లడించిన నివేదిక ప్రకారం దేశంలో ప్రతీ గంటకు నలుగురు మహిళలపై అత్యాచారాలు జరుగుతుండగా ఇందులో అయిన వారు, బాధితులకు బాగా తెలిసిన వారే నిందితులుగా వుంటున్నారు. దీంతోపాటు పనిచేసే ప్రాంతాలలో మహిళలకు భద్రత కరువవుతోంది. దేశంలో 2017 నుంచి 2022 వరకు సగటున ప్రతీరోజు 86 అత్యాచార ఘటనలు జరిగినట్లు ఎన్‌సిఆర్‌బి తన నివేదికలో పేర్కొంది. ఈ లెక్కన ప్రతీ గంటకు నలుగురు మహిళలు అత్యాచారానికి గురవుతున్నారు. ఇక అత్యాచార కేసుల్లో ప్రతీ నాలుగు కేసుల్లో మూడు ఘటనలకు బాధితుల బంధువులు, తెలిసినవారు, స్నేహితులే నిందితులుగా వుంటున్నారు. 2017 నుంచి 2022 మధ్యన ఐదేళ్ల కాలంలో దేశ వ్యాప్తంగా లక్షా 89 అత్యాచార ఘటనలు జరిగినట్లు ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. వీటిలో లక్షా 91 మంది బాధితులు వున్నారు. మొత్తం కేసుల్లో లక్షా 79 ఘటనల్లో నిందితులు బాధితులకు తెలిసిన వారు లేదా స్నేహితు లు, బంధువులుగా వున్నారని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. మరో 9670 కేసుల్లో బాధితులకు తెలియని వారు నిందితులుగా వున్నారు. అత్యాచార ఘటనల్లో 60 శాతం కేసుల్లో బాధితుల వయస్సు 18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల మధ్య వుందని ఎన్‌సిఆర్‌బి నివేదిక చెబుతోంది. లక్షా 80 వేల కేసుల్లో లక్షా 13 వేల మంది ఈ వయస్సు వారేనని ఎన్‌సిఆర్‌బి పేర్కొంది. మిగతా కేసుల్లో బాధితుల వయస్సు 30 ఏళ్లకంటే ఎక్కువగా వుందని ఎన్‌సిఆర్‌బి తెలిపింది. నిత్యం జరిగే 86 అత్యాచార ఘటనల్లో 52 మంది బాధితులు 18 ఏళ్ల నుంచి 30 ఏళ్లలోపు వారే కావడం గమనార్హం.

**పని ప్రదేశాలలో మహిళలకు అంతంత మాత్రం భద్రత:** ఇక దేశవ్యాప్తంగా పని ప్రదేశాలలో మహిళలకు భద్రత అంతంత మాత్రంగానే వుందని ఎన్‌సిఆర్‌బి తన నివేదికలో పేర్కొంది. విదేశాలతో పోలిస్తే భారత్‌లో పని ప్ర దేశాలలో భద్రత కొంత మెరుగ్గానే వున్నా వేధింపుల కేసులు మాత్రం కొంత ఎక్కువగానే వున్నట్లు ఎన్‌సిఆర్‌బి చెబుతోంది. ప్రతీ రోజు ఒక మహిళ ఈ తరహా సమస్యను ఎదుర్కొంటున్నట్లు ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. 2014 నుంచి 2022 మధ్య పనిచేసే ప్రాంతాలలో మహిళలపై జరిగే వేధింపులకు సంబంధించి మొత్తం మీద 4231 కేసులు నమోదు కాగా వీటిపై విచారణ చేబట్టిన పోలీసులు నిందితులను అరెస్టు చేసినా వేధింపులు మాత్రం ఆగడం లేదు. ఇక పనిచేసే ప్రాంతాలలో యజమానులు లేదా సహచర ఉద్యోగుల చేత లైంగిక దాడులకు గురైన మహిళల సంఖ్య కూడా ఎక్కువగానే వుంది. 2014 నుంచి 2016 వరకు ఎన్‌సిఆర్‌బి సేకరించిన వివరాల ప్రకారం పని చేసే ప్రాంతాలలో యజమానులు లేదా సహచర ఉద్యోగులు 1795మంది మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారు.

# గురుకుల ఉపాధ్యాయుల భర్తీలో నిరుద్యోగులకు అన్యాయం చేయకండి

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు 2024 సంవత్సరంలో నిర్వహించిన వివిధ గురుకుల ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ పరీక్షల కోసం వేల సంఖ్యలో నిరుద్యోగ అభ్యర్థులు పోటీ పడ్డారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ క్రమంలో నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై ఒక ప్రకటన విడుదల చేశారు. ఖాళీల భర్తీలో 1:2 నిష్పత్తిలో మెరిట్ అభ్యర్థులను ఎంపిక చేశారన్నారు. తరువాత జాబితా తయారు చేసి వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగ నియామకం ప్రక్రియ చేపట్టారన్నారు. అయితే డిసెన్డింగ్ ఆర్డర్ విధానంలో డి- ఎల్ జె ఎల్ పిజిటి టిజిటి జరిగితే వివిధ రకాల క్యాడర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు పెద్ద క్యాడర్ ఉద్యోగాన్ని ఎంపిక చేసుకుని మిగితా కేడర్ ఉద్యోగాలకు రిలిన్క్విష్మెంట్ లెటర్ ఇవ్వడం ఒక అభ్యర్థి అనేక ఉద్యోగాలకు ఎంపికైనా కూడా ఆ స్థానాలు ఖాళీగా ఉంచకుండా తరువాత మెరిట్ అభ్యర్థులతో నింపడం వల్ల ఎలాంటి ఖాళీలు ఉండవన్నారు. దీని వల్ల విద్యా సంవత్సరంలో విద్యార్థులకు బోధన కుంటుపడకుండా అధ్యాపకుల పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటారన్నారు. దీనివల్ల నాణ్యమైన విద్య విద్యార్థికి అందుతుందన్నారు. అదేవిధంగా మెరిట్ అభ్యర్థి నష్టపోకుండా తనకి ఉద్యోగ అవకాశం కూడా దక్కుతుందన్నారు.

అలా కాకుండా డిసెండింగ్ ఆర్డర్ విధానంలో వివిధ కేడర్ పోస్టులకు రిలింక్విష్మెంట్ తీసుకోకుండా తరువాతి మెరిట్ అభ్యర్థులను ఎంపిక చేయకపోతే ఏర్పడే ఈ ఖాళీలను భర్తీ చేయడానికి మరొక నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల తరువాత మెరిట్‌లో ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీపడడంతో అనుకూల పరిస్థితుల్లో నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం గతంలో ఏరకంగానైతే డిసెండింగ్ ఆర్డర్ విధానంలో నియామక ప్రక్రియ చేపట్టి రిలింక్విష్మెంట్ విధానంలో ఖాళీలు ఏర్పడకుండా మెరిట్ అభ్యర్థులకు అవకాశం ఇస్తూ నియామకం చేపట్టారో, అదేవిధంగా ఇప్పుడు కూడా ఇదే విధానంలో నియామక ప్రక్రియ చేపట్టి, దాదాపు 3000 మంది నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్‌కుమార్ కోరారు.

# కోనసీమ ద్రావిడ సంఘం మాజీ అధ్యక్షుడు అనుపిండి రామచంద్రరావు కన్నుమూత



రామచంద్రరావు (ఫైల్)

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 18, ప్రభాతవార్త:** కోనసీమ ద్రావిడ సంఘం పూర్వ అధ్యక్షుడు అనుపిండి రామచంద్రరావు ఆదివారం ఉదయం నగరంలో తన నివాసగృహంలో మృతి చెందారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు వివరించారు. ఆయన మృతి చెందడం పట్ల సంఘం ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు బాలామణి, ఆధిభట్ల కామేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి బండి శ్రీనివాస్, కందాళ రామచంద్ర, పేరి భీమశంకరం, డిఎవ్వీ.సత్యనారాయణ, కర్రా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని పబ్‌లు, బార్లమీద దాడులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు

# నగరంలో పబ్‌లపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

## పబ్‌లు, బార్లలో డ్రగ్స్ పరీక్షలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 18, ప్రభాతవార్త:** వారాంతాల్లో నగరంలోని పబ్‌లు, బార్లమీద అధికారులు, పోలీసుల దాడులను ముమ్మరం చేశారు. గతకొన్ని రోజులుగా నగరంలో వారాంతాల్లో పబ్బులు, బార్లలో డ్రగ్స్ వినియోగం పెరుగుతుందనే ఆరోపణలు వస్తుండడం, తరచూ డ్రగ్స్ సంఘటనలు వెలుగు చూస్తుండడంతో డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక బ ృందాలు దాడులు చేపట్టాయి. ఇందులో భాగంగా శనివారం సైతం నగరంలోని పలు పబ్‌లు, బార్ల మీద ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగం ఆధ్వర్యంలో దాడులు చేశారు. మొత్తం 25 బ ృందాలుగా ఏర్పడి నగరంలోని 25 పబ్‌లు, బార్లమీద ఏకకాలంలో శనివారం రాత్రి ఆకస్మిక దాడులు చేశారు. ఈ సందర్భంగా పబ్బుల్లో పాల్గొన్న కస్టమర్లకు డ్రగ్స్ టెస్టులు నిర్వహించారు. హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ మహమ్మారి నుంచి ప్రజలను కాపాడేందుకు, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఎక్సైజ్ ఎన్‌పోర్స్‌మెంటు విభాగం కొన్ని రోజులుగా దాడులు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఈ వారాంతం శనివారం రాత్రి సైతం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని మొత్తం 25 పబ్‌లు, బార్ల మీద దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ ఎన్‌పోర్స్‌మెంటు డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు జాయింట్ కమీషనర్ ఖురేషీ, అడిషనల్ కమీషనర్లు ఆర్.కిషన్, అనీల్‌కుమార్‌రెడ్డి, ఆడిషనల్ ఎస్పీ భాస్కర్‌ల ఆధ్వర్యంలో మొత్తం 25 బ ృందాలుగా ఏర్పడి ఈ దాడులు కొనసాగించారు. హైదరాబాద్‌లో 12, రంగారెడ్డి జిల్లా పరిధిలో 13 పబ్‌లు, బార్లలో శనివారం రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 1గంటల వరకు దాడులు చేపట్టారు. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పరిధిలోని రేజం పబ్‌లో టిజి నాబ్ అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ పబ్‌లో మొత్తం 17మందిపై 12 ఫ్యానెల్ డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌లతో పరీక్షలు చేశారు. నగరంలో డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు ముందు జాగ్రత్తగా ఏ ప్రాంతంలోనైనా, ఎప్పుడైనా పబ్‌లు, బార్లమీద దాడులు నిర్వహిస్తామని డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో డిఎస్‌పిలు తుల శ్రీనివాసరావు, తిరుపతి యాదవ్, రంగారెడ్డి హైదరాబాద్ ఏఈఎస్ జీవన్ కిరణ్‌లతో పాటు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఇన్స్‌పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి



అమ్మవారి దర్శనం చేసుకుంటున్న బండి సంజయ్

## 75 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు

## కేంద్ర హోంశాఖ సహయమంత్రి బండి సంజయ్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రైతు రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో చండియాగంలో బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాకపోవడంతో రైతులు రోడ్డెక్కి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను కాల్చేస్తున్నా పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో 75 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపారు. రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీలపై చర్చను పక్కదారి పట్టించేందుకు విలీన డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు కలిసి ఆడుతున్న డ్రామాలుగా పేరొన్నారు. రుణ మాఫీపై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పిందని రాష్ట్రంలో 64 లక్షల మంది రైతులు రుణాలు తీసుకుంటే కేవలం 22 లక్షల మందికి మాఫీ చేశారని తెలిపారు. రైతులందరికి రుణాలు మాఫీ చేస్తామని హామీఇచ్చి ఎన్నికల్లో 40 వేల కోట్లను మాఫీ చేస్తామని చెప్పి బడ్జెట్‌లో 26 వేల కోట్లు కేటాయించి 17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేస్తారా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేసిందని ఆరోపించారు. దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వం కూడ రెండు లక్షల రుణమాఫీ చేసినట్లు చెబుతూ మోసం చేస్తుందని మండిపడ్డారు. రైతులకు వెంటనే బ్యాంకుల నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ ఇప్పించాలని బండి డిమాండ్ చేశారు. రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకుల నుంచి క్లియరెన్స్ సర్టిపికేట్ రాకుంటే భవిష్యత్తులో ఎలాంటి రుణం పొందలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. కళ్యాణలక్ష్మీ లక్ష రూపాయలు, తులం బంగారం సహ ఆరు గ్యారంటీలు ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. 30 వేల ఉద్యోగాలని 12 వేల ఉద్యోగాలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, కాంగ్రెస్ అద్దాల మేడలో కూర్చోని ప్రజలకు అన్ని చేశామని అనుకుంటుందని విమర్శించారు. రైతు భరోసా, బోనస్, రుణమాఫీ చేస్తామని చేయలేదని అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రైతులు అమాయకులు కాదని వారు దుఃఖంలో ఉన్నారని వారికి భరోసా కల్పిండంతో పాటు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒక ఎకరానికి 20 వేల రూపాయల సహకారం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారని, ఇంకెంత మందికి రుణమాఫీ అందలేదనే విషయంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆడెపు రవీందర్, అన్నల్‌దాస్ వేణు, మోర రవి, గుడ్ల విష్ణు, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, శ్రీదర్‌రావు, రాజాసింగ్, గరిపెల్లి ప్రబాకర్ తదితరులున్నారు.

# ఇంజినీరింగ్ బి-కేటగిరి సీట్లకు ముగిసిన దరఖాస్తు గడువు

## 29లోపు అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా(బీ కేటగిరి) సీట్ల భర్తీ ప్రక్రియకి సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. ఈ నెల 1 నుంచి 9 వరకు రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు బీ కేటగిరి సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్‌ను జారీ చేశాయి. దరఖాస్తు గడువు ఆదివారంతో ముగిసినట్టు తెలుస్తోంది.

నోటిఫికేషన్‌ను జారీ చేసిన తరువాత ప్రైవేటు కాలేజీలు 6 రోజుల పాటు దరఖాస్తులను స్వీకరించడానికి అవకాశం కల్పించారు. ఉన్నత విద్యా మండలి జారీ చేసిన మార్గదర్శ దర్శకాల మేరకు రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు బీ కేటగిరి సీట్ల భర్తీ కోసం పత్రికల్లో నోటిఫికేషన్‌ను జారీచేశాయి. అనంతరం దరఖాస్తులను స్వీకరించాయి. బీ కేటగిరికి సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఇప్పటికే జారీ చేసింది. బీ కేటగిరి సీట్ల భర్తీ కోసం తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ లీడింగ్ పత్రికల్లో నోటిఫికేషన్‌ను ఈ నెల 9 లోపు జారీ చేయాలని సూచించింది.

విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి కనీసం 6 రోజులు అవకాశం కల్పించాలని ఉన్నత విద్యా మండలి సూచించింది. అడ్మిషన్ల ప్రక్రియను ఈ నెల 29లోపు పూర్తి చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం బీ కేటగిరి సీట్లలో చేరిన విద్యార్థుల వివరాలను సెప్టెంబర్ 10 లోపు సమర్పించాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి పేర్కొంది. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేశాయి. ఇంజనీరింగ్ సీట్లలో మేనేజ్‌మెంట్ కోటాలో 30 శాతం సీట్లు అందుబాటులో ఉంటాయి. రాష్ట్రంలోని 156 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొత్తం సీట్లు 1,12,069 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో కన్వీనర్ కోటాలో 86,509 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## ఇంటర్ పూర్తి చేసిన వారు అర్హులు

## బిసి గురుకుల డిగ్రీ కాలేజీల్లో బిఎ యానియేషన్ కోర్సు దరఖాస్తు గడువు 24కు పెంపు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలో కొత్త కోర్సును ప్రారంభించనున్నారు. బీఏ లో యానిమేషన్ కోర్సును ప్రారంభించనున్నట్టు తెలిపిన బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు.. దరఖాస్తు గడువును పొడిగించినట్టు తెలిపారు. బీసీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న బీసీ గురుకుల ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి బీఏ యానియమేషన్ కోర్సును ప్రారంభిస్తున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 17 వరకు స్వీకరించనున్నట్టు ఈ నెల 2న ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం దరఖాస్తు గడువును ఈ నెల 24 వరకు పొడిగించినట్టు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీఏ యానిమేషన్ కోర్సులో ప్రవేశం పొందడం కోసం ఇప్పటికే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు బీఏ యానిమేషన్ కోర్సులో చేరడానికి సొసైటీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, భర్తీ చేసిన ఫారమ్‌ని స్కాన్ చేసి ఎంపీజే యానిమేషన్45 యట్‌ది రేట్ జీమెయిల్‌కి మెయిల్ చేయాలని సూచించారు. మెయిల్ పంపించిన దరఖాస్తు ఫారమ్‌ను కాలేజీ అడ్రస్‌కి రిజిస్టర్ పోస్ట్ పంపించాల న్నారు. పూర్తి వివరాలకి 903264 4463, 9063242329 నంబర్‌లో సంప్రదించాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు ప్రకటనలో పేర్కొన్నారు.

## భారతీయ సంస్కృతి వారసత్వానికి ప్రతిరూపం

# 'కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్'

## గరుడాద్రి ఇప్పుడు జూబ్లీహిల్స్ రోడ్‌నంబర్ 36లో..

## కాంచీపురం వరమహాలక్ష్మి 61వ షోరూమ్ ప్రారంభోత్సవంలో చాగంటికోటేశ్వరావు



**హైదరాబాద్, ఆగస్టు 18,ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి వారసత్వంకు ప్రతిరూపం 'కాంచీపురం వరలక్ష్మి సిల్క్' ఇప్పటికి సాంప్రదాయ దుస్తులకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునికతను మేళవించి మగువల అభిరుచికి అనుగుణంగా నాణ్యతగల కంచి పట్టుచీరలు వేలాది ఇతర రకాలను అందిస్తుందని బ్రహ్మ శ్రీ చాగంటి కోటేశ్వరావు అన్నారు. ఆదివారం సంప్రదాయం,నాణ్యత సోయగాలతో కూడిన కంచిపట్టు వేలాది వెరైటీ పట్టు చీరలు ఉండే "కాంచీపురం వరమహాలక్ష్మీ సిల్క్" జూబ్లిహిల్స్‌లోని రోడ్ నెంబర్ 36లో బ్రహ్మ శ్రీ చాగంటి కోటేశ్వరావు చేతులమీదుగా సగర్వంగా ప్రారంభించడమైంది. ఈ సందర్భంగా చాగంటి మాట్లాడుతూకాంచీపురం వరలక్ష్మిబ్రాండ్ భారతీయ నాగరికథలో భాగమైన పట్టువస్త్రాల నేతకళను ప్రోత్సహించడంతోపాటు గతకాలం నాటివైభవంను కూడా సంరక్షిస్తున్నదని ఆయన కొనియాడారు.

అందమైన మహిళలు తమ అందానికి మెరుదిద్దడానికి అనుగుణంగా అత్యంత గొప్ప అనుభవజ్ఞులైన నిపుణులు చీరలను ఆకర్షించే డిజైన్లలో నేయడం జరుగుతందని ఆయన తెలిపారు.

సాయిసిల్క్ కళా మందిర్ లిమిటెడ్ కాంచీపురం వరలక్ష్మీ సిల్క్ ప్రతినిధి ఎస్‌జి సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఆరణి, ఇక్కత్, బనారస్, కోరా ఉప్పాడ, పటోల, పైథాని,గద్వాల,టస్సార్, లెనిన్, కాటన్, కుప్పడం,ఖాదీ, కళంకారీ, చందేరి, పావడాస్ , స్టాప్‌సిల్క్, డిజైనర్ దోతీ డిజైనర్, డిజైనరీ ఫ్యాన్సీ సారీస్ వాతావర్ణ పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక ఆడంబరమైన వస్త్రాలు మా వద్ద లభిస్తాయని తెలిపారు. దేశవ్యాప్తంగా మహిళలు కోరుకొనే అత్యంత అందమైన మెత్తటి, అనుకూలమైన పట్టుచీరలు కేవలం మా కాంచీపురం వరలక్ష్మీ బ్రాండ్‌లోనే లభ్యం అవుతాయని ఎన్ని షాపులు తిరిగినా చివరికి ఇక్కడే చీరలు కొనుగోలుకు మక్కువ చూపుతారని ఆయన బలంగాచెప్పుకొచ్చారు.కాంచీపురం వరమహాలక్ష్మీ అద్భుతమైన పట్టుచీరలు తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహిళలకు అందుబాటులో ఉంచేందుకు దక్షిణ భారత దేశంలోనే 61 షోరూమ్‌లను ప్రారంభించామని తెలిపారు.




గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు రాఖీ కడుతున్న మహిళా కార్పొరేటర్లు, ఇతర నేతలు

# రక్షాబంధన్ దేశ ఐక్యతకు చిహ్నం

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (ఉప్పల్), ఆగస్టు 18, ప్రభాతవార్త :** రక్షాబంధన్ పండుగ దేశ ప్రజల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పేర్కొన్నారు. అఖండ భారతదేశంలో వివిధ వర్గాల మధ్య ఐక్యతను పెంచే విధంగా రక్షాబంధన్ పండుగ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ మినీ శిల్పారామంలో ఎస్‌జి పౌండేషన్ వ్యవస్థాపకులు సుధాకర్ గాంధే, సురక్ష భారత్ పౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాఖీ పండుగ వేడుకల్లో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, వనవాసి కల్యాణాశ్రమం నిర్వహకులు కె.రామచంద్రయ్య, జాతీయ సాహిత్య పరిషత్ సంఘటన్ కార్యదర్శి ఎం.సూర్యనారాయణమూర్తి, ప్రముఖ కవి పి.భాస్కర్‌యోగి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ భారత దేశం పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచే విధంగా ఉంటాయని, సంస్కృతి, సాంప్రదాయలను దేశ ఔనత్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. భారతదేశం ఎప్పుడు ఇతర దేశాలను అక్రమించేందుకు ప్రయత్నించలేదని, ప్రజలంతా సుంఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటుందని తెలిపారు. విభిన్న వర్గాల ప్రజలతో నిండిన భారత దేశం చారిత్రాత్మక వారసత్వాన్ని, సంస్కృతిని గౌరవిస్తుందని తెలిపారు. దేశ ప్రజలు ధర్మో రక్షితః రక్షిత సూత్రాన్ని పాటిస్తారని, రామాయణంలో కూడా పది రోజుల యుద్ధంలో రాముడు నీతి, నిజాయితీ వైపు నిలిచారని పేర్కొన్నారు. అఖండ భారత దేశం మన దేశ సంస్కృతికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ భారత దేశం త్వరలోనే ప్రపంచలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం ఐదో స్థానంలో ఉందని తెలిపారు. ఇతర దేశాలు మన దేశాన్ని చూసి ఈర్ష పడుతున్నాయని, మన మధ్య వైషమ్యాలు పెంచేందుకు ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. రక్షాబంధన్ పండుగ ప్రజల మధ్య సురక్షితంగా ఉండే సంప్రదాయాన్ని పెంచుతుందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను దేశ ప్రజలు ఎంతో గౌరవిస్తున్నారని తెలిపారు.

# గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న

## జయంతి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** బడుగుల రాజ్యాధికారం కోసం గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని అణగారినవర్గాలకు చెందిన నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీభవన్‌లో పిసిసి కల్లు గీత కార్మిక విభాగం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలు నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పొన్నం ప్రభాకర్, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, రాజ్యసభసభ్యుడు అనిల్‌కుమార్‌గౌడ్, కల్లు గీత కార్మిక విభాగం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బడుగులను ఐక్యంచేసి పోరాటం చేయడానికి సర్వాయి పాపన్న స్ఫూర్తి ప్రస్తుత సమాజంలో అవసరమని అన్నారు. సర్వాయి పాపన్న కేవలం ఒక కులం ప్రతినిధిగా కాకుండా అణగారిన ప్రజల ఆర్థికస్వావలంభన కోసం పోరాటాలు చేశారని ఆయన తెలిపారు.

**బిజెపి కార్యాలయంలో..**

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ సర్వాయ్ పాపన్న జయంతి 374 జయంతి ఉత్సవాలు బిజెపి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపి డా.లక్ష్మణ్, మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్‌లు పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల నాయకులు గౌడ ముద్దుబిడ్డ జలా షాపూర్ కోట మొదలు గొల్కొడం కోటను స్వాధీనం చేసుకుని పరిపాలించిన మొట్టమొదటి బిడ్డ అన్నారు. బడుగుల సత్తా చాటి చక్రవర్తిగా ఎదిగిన తీరు బడుగు, బలహీన వర్గాల ప్రజలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయాలను సాధించే విధంగా అందరం ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, ఉపాధ్యక్షులు సంజయ్, మాజీ మేయర్ సుభాష్ చందర్‌జీ, భరత్‌గౌడ్, పటేల్, వెంకటేష్, కిరణ్‌కుమార్‌గౌడ్, తిరుమల గౌడ్, వీరయ్యగౌడ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# కొత్తగా రాష్ట్రానికి ఎవరిని ఇన్‌చార్జిగా నియమించలేదు

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఇంచార్జ్‌గా అభయ్‌పాటిల్‌ను నియమించినట్లు వార్తలు వస్తున్నాయని, అయితే కొత్తగా రాష్ట్రానికి ఎవరిని ఇన్‌చార్జిగా పార్టీ నియమించలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర పార్టీ ఇంచార్జ్‌గా కేంద్ర పార్టీ నియమిస్తుందన్నారు. అభయ్‌పాటిల్‌ను పార్లమెంటు 2024 ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్‌గా కేంద్ర పార్టీ నియమించిందన్నారు. ఇప్పటి వరకు కేంద్ర పార్టీ ఎవరిని నియమించలేదని స్పష్టం చేశారు.



లలితా జ్యుయెలర్స్ బ్రాంచ్‌ని ప్రారంభిస్తున్న ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, లలితా జ్యుయెల్లర్స్ యజమాని ఎం.కిరణ్‌కుమార్‌తదితరులు

# సుచిత్రలో లలితా జ్యుయెలర్స్ బ్రాంచ్ ప్రారంభం

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), ఆగస్టు 18, ప్రభాతవార్త:** సుచిత్రలో లలితా జ్యుయెలర్స్ 56వ బ్రాంచ్ ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. లలితా జ్యుయెలర్స్ యజమాని ఎండి ఎం.కిరణ్‌కుమార్ నేతృత్వంలో ప్రారంభోత్సవంలో ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, కూన శ్రీశైలంగౌడ్, స్థానిక కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డితోపాటు సినీనిర్మాత బండ్ల గణేశ్ ఆయా పార్టీల శ్రేణులు పాల్గొని ప్రారంభించారు. బంగారు భవిష్యత్‌కు నమ్మకమైన పెట్టుబడి బంగారమని జ్యుయెలర్స్ రంగంలో అతి తక్కువకాలంలో విశేష ఆదరణ పొందిన లలిత జ్యుయెలర్స్ ఒకటని ఇదే నమ్మకంతో మరింత ముందు కెళ్లాలని యాజమాన్యాన్ని అభినందించారు.

# సంగారెడ్డిలో రహదారుల విస్తరణ.. ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** తెలంగాణలో పదేళ్లు పాలించిన ప్రభుత్వం చేతగానితనం వల్ల సంగారెడ్డి నియోజకవర్గంలోని అనే రోడ్లలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడానికి రహదారులను విస్తరించలేదని దీనితో ఆ రోడ్లపై ప్రయాణం నిత్యం ప్రమాదభరితంగా మారిందని వెంటనే ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రోడ్ల విస్తరణ చేస్తామని ఆర్ అండ్ బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నివాసంలో కలుసుకొని నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొమటిరెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి ప్రాంతంలోని పలురహదారులు ఔటర్ రింగ్ రోడ్‌కు అనుసంధానం అవుతుండంతో ట్రాఫిక్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే అని మంత్రి ఒప్పుకొని వాటి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే ఇచ్చిన ప్రతిపాదనలకు వెంటనే అంచనా వ్యయాలపై పూర్తి నివేదికను సిద్ధం చేయాలని అధికారులను కొమటిరెడ్డి ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం గత ప్రభుత్వం వలే కాకుండా రోడ్ల విస్తరణ మరమ్మతులపై దృష్టిపెట్టిందని రోడ్లపై సురక్షిత ప్రయాణం చేయాలనే సంకల్పంతోనే మా ప్రభుత్వం ఉందని తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలు ఉండటంతో రోడ్లు దెబ్బ తిన్నాయని ఆయన అన్నారు. ట్రాఫిక్‌రద్దీ దెబ్బతిన్న రోడ్లుకారణంగా ఆయా ప్రాంతాల్లో ఉండే ప్రజలు ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు.

ఎమ్మెల్యే కోరిన విధంగా పటాన్‌చెరు శంకర్‌పల్లి రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరిస్తామని ఆయన తెలిపారు. దీనికి కనీసం 70 కోట్లరూపాయలు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. కిష్టారెడ్డిపేట, దౌల్తాబాద్ వయా రామేశ్వరం బండ రోడ్ సింగిల్ లైన్ నుంచి డబుల్ రోడ్‌కు విస్తరించానలి దీని కోసం ఐదు కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మల్కాపూర్ రోడ్ల మరమ్మతుకోసం 5.25 కోట్లరూపాయలు కేటాయించాలని ఎమ్మెల్యే ఇచ్చిన వినతిలో కోరారు. బిహెచ్ఇఎల్ మెయిన్‌గేట్ నుంచి ఎన్‌హెచ్9 వయా వెల్మలా రోడ్డు రిపేర్‌కు రూ.2.1 కోట్లు కేటాయించాని కోరారు. గుమ్మడిదలనుంచి నూతనకల్ వయా కనుకుంట రోడ్ విస్తరణఖు రూ.6.82 కోట్లు శివనగర్ నుంచి కంజెర్ల రోడ్ విస్తరణఖు రూ.2 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన మంత్రికి వివరించారు.

# ఎస్సీ వర్గీకరణపై భిన్న స్వరాలు!

హర్షం వ్యక్తం చేస్తున్న మాదిగ సామాజికవర్గం

వ్యతిరేకిస్తున్న మాల సామాజికవర్గం

సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసిన మాల సామాజికవర్గం

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** జనాభాలో 17 శాతం ఉన్న షెడ్యూల్ క్యాస్ట్(ఎస్సీ) వారికి విద్య, ఉద్యోగాల్లో 17 శాతం రిజర్వేషన్లను కొనసాగిస్తున్నారు. అయితే ఎస్సీ రిజర్వేషన్లలో మాల సామాజిక వర్గం వారే ఎక్కువశాతం రిజర్వేషన్లను పొందుతున్నారని.. ఈ నేపథ్యంలో ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ చేపట్టాలని మాదిగ సామాజిక వర్గం డిమాండ్ చేస్తూ వస్తోంది. ఎంఆర్పీఎస్ పోరాట ఫలితంగా ఎస్సీ రిజర్వేషన్లలో 2000 నుంచి 2004 వరకు ఉమ్మడి ఏపీలో ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ అమలు జరిగింది. ఆ తరువాత సుప్రీంకోర్టు తీర్పుతో .. 2004 నవంబర్లో సుప్రీం తీర్పు తరువాత నుంచి నిలిచి పోయింది. ఈ నెల 1న సుప్రీంకోర్టు తీర్పుతో మరోసారి ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ రాష్ట్రాల్లో అమలు జరిగే అవకాశం ఏర్పడింది.

**1994 నుంచి పోరాటం..**

1994 నుంచి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్పీఎస్) పేరుతో సంఘం ఏర్పడి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతూ వస్తోంది. 1994 జులై 27న ప్రకాశం జిల్లాలో 20 మంది యువకులతో మంద కృష్ణ మాదగ నేతృత్వంలో సంఘం ఏర్పడింది. ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ అమల్లోకి వస్తే మాదిగలకి జనాభా దామాషా ప్రకారం న్యాయం జరుగుతుందని మాదిగలు పోరాడుతున్నారు. ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్లలో మాదిగల షేర్ 2 శాతం మాత్రమే ఉందని.. అదే జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వస్తే మాదిగల షేర్ విద్య, ఉద్యోగాల్లో 10 నుంచి 12 శాతానికి పెరుగుతుందని ఎంఆర్పీఎస్ వాదిస్తోంది. ఎస్సీ వర్గీకరణ జరిగితే విద్యా, ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో జనాభాకి తగినంత అవకాశాలు మాదిగలకి లభించి అభివృద్ధిలోకి రావడానికి దారితీస్తుందని ఎంఆర్పీఎస్ నాయకులు వాదిస్తున్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణ అమలులోకి రాకముందు 50 ఏళ్ల కాలంలో ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల మాదిగలకి వచ్చిన ఉద్యోగాల సంఖ్య 18000 మాత్రమేనని.. అదే ఎస్సీ వర్గీకరణ జరిగిన నాలుగేళ్ల కాలంలోనే 25వేల ఉద్యోగాలు మాదిగలకి లభించాయని ఎంఆర్పీఎస్ వాదిస్తోంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ 2000 నుంచి 2004 వరకు కొనసాగింది. 2000 జూన్ 6 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు జరగడం ప్రారంభం కాగా.. 2004 నవంబర్ 5న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను రద్దు చేసేంత వరకు కొనసాగింది. తిరిగి ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకి అనుకూలంగా సుప్రీంకోర్టు ఈ నెల 1న తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఎస్సీ వర్గీకరణ సమర్థనీయమని పేర్కొన్న సుప్రీం ధర్మాసనం.. రాష్ట్ర ప్రభుత్వాలకి అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గతంలో 2004లో ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును రద్దు చేసింది.

**ఎస్సీ వర్గీకరణ 2000లో అమలు..**

ఎస్సీ వర్గీకరణలో భాగంగా గతంలో 2000 జూన్ 6 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు జరిగింది. అందులో భాగంగా ఎస్సీలను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించారు. ఎస్సీ రిజర్వేషన్లకి ఉన్న 15 శాతాన్ని గ్రూప్-ఏలో కొనసాగే రెల్లి ఇతర కులాలకి కి ఒక శాతం, గ్రూప్-బీలోని మాదిగతోపాటు మరికొన్ని ఉపకులాలకి 7 శాతం, గ్రూప్-సీలో కొనసాగే మాలతోపాటు ఇతర ఉపకులాలకి 6 శాతం, గ్రూప్-డీలోని ఆది ఆంధ్ర ఇతర కులాలకి ఒక శాతం రిజర్వేషన్లను అమలు చేశారు. ఇప్పుడు కూడా ఎస్సీలోని జనాభా వారీగా రిజర్వేషన్లను అమలు చేయనున్నట్లు తెలుస్తోంది.

**ఎస్సీ వర్గీకరణతో మాలలకి ..**

ఎస్సీల రిజర్వేషన్లను వెనుకబాటుతనం మూలంగా అమలు చేశారని మాల సామాజిక వర్గం నేతలు చెబుతున్నారు. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చేయడం వలన ఎస్సీలు రాజ్యాధికారానికి దూరం కావల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ వర్గీరణ జరిగితే గతంలో 2000 నుంచి 2004 వరకు ఉద్యోగాలు పొందిన వారు ఎవరైతే ఉన్నారు వారికి న్యాయం జరుగుతుందని.. బీ కేటగిరిలో ఉన్న మాదిగతోపాటు ఇతర ఉపకులాలకి కూడా న్యాయం జరిగే అవకాశం లేదనే వాదనలు మాలల నుంచి వస్తున్నాయి. ఎస్సీ వర్గీకరణ మూలంగా ఎస్సీలో ఉన్న అట్టడుగు వర్గాలు ఇంకా అట్టడుగుకి వెళ్లే ప్రమాదం ఉంటుందని మాల సామాజికవర్గం నుంచి వాదనలు వినపడుతున్నాయి. ఎస్సీ వర్గీకరణ లేకపోతే అన్యాయం జరుగుతుందనడానికి ఉస్మానాయి యూనివర్సిటీలోని ప్రొఫెసర్లలోని తేడానే ఉదాహరణగా చెబుతున్నారు ఎంఆర్పీఎస్ నేతలు.

ఉస్మానియా యూనివర్సిటీలో ప్రస్తుతం మాల సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్లు 65 మందికిపైగా ఉన్నారని.. అదే మాదిగ సామాజికవర్గానికి చెందిన ప్రొఫెసర్లు కేవలం 21 మంది మాత్రమే ఉన్నారని చెబుతున్నారు. గతంలో తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన ప్రొఫెసర్ల నియామకాల్లో 10 పోస్టులకి జరిగితే అందులో 9 మాలలకి.. ఒకటి మాత్రమే మాదిగలకి దక్కిందని ఎంఆర్పీఎస్ నేతలు చెబుతున్నారు. అదే ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ జరిగితే మాదిగలకి జనాభా దామాషా ప్రకారం న్యాయం జరుగుతుందని ఎంఆర్పీఎస్ వాదిస్తోంది.

## సఫాయి కర్మచారికి తొమ్మిది లగ్జరీ కార్లు

కోట్లలో ఆస్తులు కూడబెట్టిన వ్యవహారం

విచారణలో నోరెళ్లబెట్టిన అధికారులు



**రాజ్కోట్, ఆగస్టు 18:** గుజరాత్లోని రాజ్కోట్ జిల్లాలో గోండా మున్సిపాలిటీలో విదులు నిర్వహిస్తున్న ఓ పారిశుధ్య కార్మికుడు తొమ్మిది లగ్జరీ వాహనాలకు యజమాని అయ్యాడు. ఇన్నోవా, జైలోనుంచి మహీంద్ర స్కార్పియో ఇంకా మారుతి ఎర్టిగా వరకూ వాహనాలున్నాయి. భార్యపేరు మీద ఇన్నోవా, సోదరుడిపేరుమీద ఎర్టిగా రిజిస్టరుచేసాడు. కమిషనర్ ఆదేశాలమేరకు జరిపిన విచారణలో మొత్తం బండారం బయటకొచ్చింది. రవాణాశాఖలో పారిశుధ్య కార్మికుల పేరుతో తొమ్మిది వాహనాలు రిజిస్టరు అయినట్లు గుర్తించారు. అసిస్టెంట్ డివిజనల్ ట్రాన్స్పోర్టు కమిషనర్ (అడ్మినిస్ట్రేషన్) తన విచారణ నివేదికతోపాటు వాహనాల వివరాలను అదనపు కమిషనర్కు పంపించారు. ఆతని సంపాదనచూసి అధికారులు ఆశ్చర్యపోతున్నారు. ఇపుడు అధికారయంత్రాంగం స్వీపర్ఆ స్తుల వివరాలు బ్యాంకు ఖాతాల విచారణలో తలమునకలవుతోంది. నగర పోలీస్ ఏరియాలోని పోర్టర్గంజ్లోనివపిస్తున్న సంతోష్కుమార్ జైస్వాల్మున్సిపాలిటీలో స్వీపర్గా ఉన్నాడు. కొన్నేళ్లక్రితం సంతోష్ కమిషనర్ కార్యాలయానికి అటాచ్ అయ్యాడు. అక్కడ నిబంధనలు దాటేస్తూ నజీర్గా మారి ఫైళ్లను తారుమారుచేయడంప్రారంభించాడు. ఫైళ్లను తారుమారుచేసి కోట్లాదిరూపాయల ఆస్తిని సంపాదించాడు. ఆతడు తన కుటుంబసభ్యుల పేరుతో అనేక లగ్జరీ వాహనాలనుకూడా కొనుగోలుచేసాడు. సంతోష్ ఆటగురించి అధికారులకు తెలియకపోవడంతో ఎలాంటి ఆందోళనలేకుండా ఫైళ్లను ట్యాంపరింగ్చేస్తున్నాడు. ఎఫ్ఐఆర్ ఫైళ్లలో అవకతవకలున్నట్లు ఫిర్యాదురావడంతో అప్పటి కమిషనర్య ఓగేశ్వర్రామ్మిశ్రా విచారణజరిపించడంతో సంతోష్జైస్వాల్ దోపిడీ బట్టబయలయింది. నజీర్పదవిలో ఉంటూ స్వీపర్ సంతోష్ ఫైళ్లను మార్చేస్తున్నట్లు తేలింది. దీనితో జైస్వాల్ను సస్పెండ్చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసారు.

## మహిళల అభివృద్ధి, సంక్షేమంలో ఎక్కడా రాజీపడం: సిఎం రేవంత్రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి రాష్ట్రంలోని మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళ సాధికారతతో పాటు మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 గ్యాస్ సిలిండర్తో పాటు రెండు వందల యూనిట్ల ఉచిత గృహ విద్యుత్ పథకాలను ఇప్పటికే అమలు చేసిందని గుర్తు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం తగినంత చేయూతను అందిస్తుందని తెలిపారు. మహిళల రక్షణ,భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని,ఎక్కడ మహిళల అభివృద్ధి,సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడేదిలేదని అన్నారు. అక్కా చెల్లెళ్లందరికీ తమ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని,అందరి దీవెనలతో విజయవంతంగా ప్రజాపాలన సాగిస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

## ఎస్పీడిసిఎల్లో భారీగా 2,263 మందికి పదోన్నతులు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణ విద్యుద్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలో భారీగా పదోన్నతులు కల్పిస్తూ సంస్థ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సంస్థలో మొత్తం 2,263 మందికి పదోన్నతులు కల్పిస్తూ ఆదివారం ఆ సంస్థ సిఎండి ముషారఫ్ ఫారుఖీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో 2017 నుండి పెండింగ్లో ఉన్న పదోన్తులకు మోక్షం కలిగినట్లయింది. ప్రధానంగా ఇంజనీరింగ్ సర్వీస్లో 101 మందికి, అకౌంట్స్ సెక్షన్ 47 మందిరి. ఒ అండ్ ఎం సర్వీస్లో 2,099 మంది, పి అండ్ జి సర్వీస్లో 16 మంది అధికారులు, సిబ్బందికి పదోన్నతులు లభించాయి. ఈ పదోన్నతుల కారణంగా ఆ మేరకు ఏర్పడే ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కాగా 2017 నుండి పదోన్తులు పెండింగ్లో ఉండడం వల్ల చాలామంది పదోన్నతులు లేకుండానే పదవీ విరమణ చేశారు. విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు పదోన్నతులు కల్పించినట్లు సిఎండి ముషారఫ్ తెలిపారు.

## దళితులు ప్రవేశించకుండా ఆలయానికి తాళం



ఆలయం బయటనే పెళ్లి జరుపుకుంటున్న దళితులు

**కృష్ణ, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ఈ ఆధునిక కాలంలోనూ కొన్నిచోట్ల దళితుల పట్ల వివక్ష చూపుతూ సామాజిక దురాచారాలు కొన సాగిస్తున్నారు. అంటరానితనం వంటి దురాచారాలను ఎప్పుడో రూపు మాపారు. అయితే ఇప్పటికీ కొన్నిచోట్ల దళితులను ఆలయాల్లోకి అనుమతించకుండా కొందరు అడ్డుకోవడం జరుగుతుంది. తాజాగా నారాయణపేట జిల్లాలో ఇటువంటి ఘటనే చోటు చేసుకుంది. కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో దళితులు ఆలయంలోకి రాకుండా పూజారి అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ముడుమాల్ గ్రామంలోని శ్రీ యాదవేంద్ర స్వామి దేవాలయంలో దళితులు పెళ్లి చేసుకోవాలని ఏర్పాట్లు చేసుకున్న సందర్భంగా ఆదివారం దళితులందరు ఆలయానికి వెళ్లారు. అయితే ఆలయ పూజారి దళితులను ఆలయంలోకి ప్రవేశం లేదంటూ తాళం వేసుకుని వెళ్లిపోయారు. దీంతో దళితులు అక్కడ నిరసనకు దిగారు. చివరకు మూసి ఉన్న గుడి బయటనే పెళ్లి చేసుకుని నిరాశతో వెళ్లిపోయారు. అయితే తక్కువ కులం వారు ఎవరు గుడి లోపలికి వెళ్లరాదని ఈ గుడి మాకు సంబంధించిందని పూజారులు అంటున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ గుడి మొత్తం ఒక ప్రభుత్వ ఉద్యోగి ఆధ్వర్యంలోనే నడుస్తుందని ఆయన చెప్పిందే వేదమని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనను కుల నిర్మూలన పోరాట సమితి వ్యతిరేకిస్తుందని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని లేనిచో పెద్దఎత్తున ధర్నా, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## రాజ్యసభ అభ్యర్థి అభిషేక్ సింఘ్వీ హైదరాబాద్లో బిజీబిజీ

సిఎం నివాసానికి వెళ్లిన అభిషేక్ సంఘ్వీ, శాలువతో సత్కారం

**హైదరాబాద్, ఆగస్టు 18,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్యసభ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభిషేక్సంఘ్వీ ఆదివారం ఢిల్లీ నుంచి హైదరాబాద్కు రాగా శంషాబాద్ ఏయిర్పోర్టులో ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ స్వాగతం పలికినారు. అబిషేక్సింఘ్వీ ఆదివారం హైదరాబాద్లో బిజిబిజిగా గడిపారు. జూబ్లిహిల్స్లోని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇంటికి సాయంత్రం ఆరుగంటలకు చేరుకొని మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి అభిషేక్సింఘ్వీని శాలువతో సత్కరించారు. అబిషేక్సింఘ్వీ శంషాబాద్ నుంచి నేరుగా రాజ్యసభ సభ్యత్వంకు రాజీనామా చేసిన కె.కేశవరావు ఇంటికి నేరుగా సింఘ్వీ ఆయన సతీమణితో కలిసి వెళ్ళారు. హైదరాబాద్లో మాజీ రాజ్యసభ సభ్యులు కేశవరావు ఇంటి వద్ద సింఘ్వీకి టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్కుమార్గౌడ్, ఎంపి మల్లురవి తదితరులు స్వాగతం పలికారు.మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు సాగునీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి ఇంటికి సంఘ్వీ దంపతులు రాగా వారికి ఉత్తమ్కుమార్ రెడ్డి ఆయన భార్య కోదాడ ఎమ్మెల్యే పద్మావతి పుష్పగుచ్చాలు ఇచ్చి ఆహ్వానించారు. టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ కూడా అక్కడకు చేరుకొని సంఘ్వీని కలిశారు. ఆ దంపతులకు కర్మాన్ఘాట్ హనుమాన్ దేవాలయం ప్రసాదంను అందజేశారు. అక్కడ నుంచి మధ్యాహ్నం రెండుగంటలకు ప్రజాభవన్లోకి రాగా తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. సంఘ్వీ వెంట ఎంపి మల్లు రవి, హర్కర వేణుగోపాల్ ఉన్నారు.

## రాజులను చట్టసభలోకి తీసుకుని ఎమ్మెల్యేను చేస్తాం

ప్రభాస్ తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు

క్షత్రియ భవన్ నిర్మాణం కోసం సహకారం అందిస్తాం

అభినందన సభలో ముఖ్యమంత్రి రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18:** విజయానికి, నమ్మకానికి క్షత్రియులు మారుపేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం గచ్చిబౌలిలో క్షత్రియ సేవా సమితి నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. రాజులను చట్టసభల్లోకి తీసుకోవాలనే ఆలోచన ఉందని, తొలుత పార్టీలో అవకాశం ఇస్తామన్నారు. తర్వాత ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తామని మాట ఇస్తున్నానని స్పష్టం చేవారు. కష్టపడే గుణం వల్లే క్షత్రియులు ఎక్కడైనా విజయవంతమవుతారని అన్నారు, ఇదే సామాజిక వర్గానికి చెందిన ప్రభాస్ తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారన్నారు. కర్ణాటక,తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో బోసురాజు కీలక పాత్ర పోషించారని కొనియాడారు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ రాకపోయినా పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేశారని, పార్టీ కోసం కష్టపడిన



బోసురాజును రాహుల్గాంధీ గుర్తించారని తెలిపారు. వారి నిబద్ధతకు ప్రాధాన్యతనిస్తూ వారని మంత్రిని చేశారని, నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు ఉంటుందనడానికి బోసురాజు, శ్రీనివాసవర్మ ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివంగత సినీనటుడు కృష్ణంరాజుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్రెడ్డి గుర్తు చేసుకున్నారు. నాకంటే గొప్పవాళ్లు వేదిక ముందు వినయంగా ఉన్నారు.అదీ క్షత్రియుల గొప్పతనం,కొంపల్లిని పెద్ద నగరంగా చేసింది క్షత్రియులేనని తెలిపారు. మీడియాలో కూడా రాజులే రాణిస్తున్నారని, వారు ఏ రంగంలోకి వచ్చినా రాణిస్తారన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కో చైర్మన్గా శ్రీనిరాజును నియమించామన్నారు. ఇది క్షత్రియులపై మాకున్న నమ్మకానికి నిదర్శన మన్నారు. కృష్ణంరాజు పేరు లేకుండా తెలుగు సినిమా పేరు చెప్పలేమని, ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, బాలీవుడ్లో సత్తాచాటిన దర్శకుడు రామ్గోపాల్ వర్మ నాకు మంచి మిత్రుడు అని పేర్కొన్నారు. హాలీవుడ్ రేంజ్ సినిమా బాహుబలిని ప్రభాస్ లేకుండా ఊహించ లేమన్నారు. విశ్రాంత ఐఏఎస్ శ్రీనివాసరాజును ప్రభుత్వ సలహాదారుగా నియమించామని, వారి ద్వారా మీరు నన్ను కలవొచ్చన్నారు. అల్లూరి సీతారామ రాజు, కుమరంభీం స్ఫూర్తితో కొన్నేళ్లుగా పోరాడి ప్రభుత్వం ఏర్పాటు చేశామన్నారు. హైద రాబాద్ అభివృద్ధిలో క్షత్రియులు కూడా భాగస్వాములే అని క్షత్రియులకు గుర్తింపు ఉంటుందన్నారు.

## బ్యాంక్ బాకీలపై రైతుల నిరసనలు

రోజురోజుకూ ఆందోళనలు ఉధృతం

రోడ్డెక్కుతున్న అన్నదాతలు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** పంట రుణాల మాఫీపై రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. తమ పంట రుణాలను మాఫీ చేయాలంటూ రాష్ట్రంలోని ఖమ్మం, జగిత్యాల, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో రైతాంగం బ్యాంకులు తదితర వాటిని ముట్టడిస్తున్నారు. మాకు మాఫీ కాలేదంటే మాకూ కాలేదని అన్నదాతలు రోడ్డెక్కుతున్నాయి. మూడవ విడతలో కూడా తమకు రుణ మాఫీ కాలేదంటూ పెద్ద ఎత్తున నిరసనలకు పాల్పడుతున్నారు. రాస్తారోకోలు, బైఠాయింపులు చేస్తూ రహదార్లను దిగ్బంధనం చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు, జైనాథ్, బోథ్, భీంపూర్ మండలాల్లో పెద్ద ఎత్తున రైతులు ఆందోళనలు నిర్వహించారు. తలమడుగులో 500 మందికి పైగా రైతులు డప్పుల మోతతో నిరసన వ్యక్తం చేశారు. తదుపరి మహారాష్ట్ర బ్యాంకులోకి వెళ్లి అక్కడ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జైనథ్ మండలం గుమ్మలో రైతులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో పలువురు రైతులు కలెక్టరేట్ ఎదుట నిరసనకు దిగారు. రోడ్డపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ రోడ్డు వద్ద కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేశారు. రుణ మాఫీ జాబితాలో తమ పేర్లు లేవంటూ సుమారు 500 మంది రైతులు బ్యాంక్ ఎదుట ఆందోళన చేశారు. అలాగే తమకు రుణ మాఫీ కాలేదంటూ కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్నగర్ శాఖ ఇండియన్ బ్యాంక్ను రైతులు ముట్టడించి షట్టర్లను మూసివేశారు. తర్వాత అధికారులు, పోలీసులు రైతులకు నచ్చచెప్పి ఈ నెల 20న రైతు వేదికలో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ బ్యాంకు పరిధిలోని ఆరు గ్రామాలకు సంబంధించి సుమారు 1,250 మంది రైతులకు ఖాతాలు ఉండగా, కేవలం 430 మందికే రుణ మాఫీ జరిగిందని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నిజామాబాద్ జిల్లా 63వ నంబరు జాతీయ రహదారి వేల్పూర్ క్రాస్న రోడ్డు వద్ద రైతులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్, మోర్తాడ్ రహదార్ల వైపపు రాకపోకలు భారీగా నిలిచిపోయాయి. కాగా నల్లగొండ జిల్లాలో తమకు రుణ మాఫీ కాలేదంటూ వ్యవసాయ శాఖకు ఇప్పటి వరకూ 4 వేలకు పైగా ఫిర్యాదులు అందాయి. జనగామ జిల్లా కేంద్రం యూనియన్ బ్యాంక్ బ్రాంచీలో రుణాలు తీసుకున్న లింగాల ఘనపురం, రఘునాథపల్లి, జనగామ, దేవరుప్పల తదితర మండలాలలకు చెందిన 317 మంది రైతుల పేర్లు మాఫీ జాబితాలో లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. జగిత్యాల జిల్లాలో కలెక్టరేట్లో 1,145 మంది రైతులు తమకు రుణ మాఫీ కాలేదంటూ ఫిర్యాదు చేశారు. కామారెడ్డి జిల్లాలో రుణ మాఫీ కాలేదంటూ 2,898 ఫిర్యాదులు వచ్చాయి.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలకు కృషి చేయాలి

కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సలహాదారులు

**ఘట్కేసర్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** బహుజనుల ధీరుడు సర్దార్ పాపన్నగౌడ్ అందించిన సేవలు చిరస్మరణీయమని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సలహాదారులు సార శ్రీనివాస్గౌడ్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్గౌడ్లు అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పాపన్న చౌరస్తాలో ఆదివారం బహుజనుల ధీరుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతిని నిర్వహించారు. ఘట్కేసర్ గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం- కౌండిన్య యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిదులు, నాయకులు సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలదండవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్గౌడ్లు మాట్లాడుతూ ఔరంగజేబును ఎదురొంచి గొల్కొండ కోటను స్వాధీనం చేసుకొని బహుజనుల సంక్షేమానికి కృషి చేసిన పాపన్న ఆశయాలకు అనుగుణంగా అందరూ కృషి చేయాలని సూచించారు. సర్దార్ పాపన్న అందించిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్ర మంలో గౌడ సంఘం అధ్యక్షులు మదనగిరి సురేశ్గౌడ్, ఉపాధ్య క్షులు లగ్గోని రమేశ్గౌడ్, ప్రధానకార్యదర్శి అబ్బగౌని బాలకృష్ణగౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోస్ట్గార్డ్ డైరెక్టర్ జనరల్ గుండెపోటుతో కన్నుమూత

**చెన్నై, ఆగస్టు 18:** భారత కోస్ట్గార్డ్డైరెక్టర్ జనరల్ రాకేశ్పాల్ (59వ ఏట కన్నుమూసారు. గుండెపోటుకు గురైన ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కోస్ట్గార్డ్కు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొనేందుకు రక్షణ శాఖమంత్రి రాజ్నాథ్సింగ్తోపాటు వచ్చిన పాల్ తీవ్ర అసౌకర్యంతోచెన్నైలోని రాజీవ్గాంధీ ప్రభుత్వ ఆసు పత్రిలోచేరారు. ఈ క్రమంలోనే చికిత్సపొందుతూ మృతిచెందారు. ఈ విషయం తెలుసకున్న రాజ్నాథ్సింగ్ ఆసుపత్రికి చేరుకుని పాల్కు నివాళు లర్పించారు. ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీకి తరలించే ఏర్పాట్లు చేస్తు న్నారు. 34 ఏళ్లపాటు రాకేశ్పాల్ దేశానికి సేవలందించారు. కోస్ట్గార్డ్ రీజియన్(నార్త్వెస్ట్)కమాండ్, డిప్యూటి డైరెక్టర్జనరల్ పాలసీ అండ్ ప్లాన్స్, ఢిల్లీలోనికోస్ట్గార్డ్ప్రధాన కార్యాలయంలో అదనపు డైరెక్టర్జనరల్వంటి కీలకబాధ్యతలునిర్వర్తించారు.

## ఆరారార్కు అన్నీ 'బ్రేక్'లే!

>> ఖరాఖండిగా చెబుతుండటంతో భూసేకరణ ఇప్పట్లో కొలిక్కివచ్చే అంశంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉత్తర,దక్షిణబాగాలను కలుపుతూ 352 కి.మి రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంకు తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంది. లోక్సభలో ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర రహదారి రవాణశాఖ మంత్రి నితిన్గడ్కరి ప్రశ్నోత్తరాల సమయంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ""హైదరాబాద్కు రూ.17వేల కోట్ల విలువైన రింగ్రోడ్ మంజూరు చేశామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ తామే చేస్తామని ఆ వ్యయంలో 50శాతం భరిస్తామని చెప్పింది. ప్రభుత్వం మారాక కొత్త సిఎం వచ్చి దీనిపై చర్చించారు.వారు భూసేకరణ పూర్తిచేసిన వెంటనే రింగ్రోడ్ నిర్మిస్తామం"" కేంద్ర మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర భాగంలో భూసేకరణచేయడానికి ఇటీవల ప్రయత్నాలు చేస్తున్నా రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోన్నది. మరోవైపు గిరాయిపల్లి అటవీ గుండా రీజినల్ రింగ్ రోడ్ వెళ్ళుతుంది. మెదక్ జిల్లా నర్సాపూర్ రిజర్వు ఫారెస్టుకు చెందిన 79 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది.దీనికి గాను మహబూబాబాద్ జిల్లాలో 73.04హెక్టార్లు అంటే 160.68 ఎకరాలు తెలంగాణప్రభుత్వం అటవీ అభివృద్ధికి కేటాయించింది. శివంపేట, తూప్రాన్,నర్సాపూర్ మండలాల పరిధిలోని అడవి నుంచి రహదారి నిర్మాణంకు రూపొందించిన రేఖాచిత్రంకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి కూడా లభించింది. సేకరించాల్సిన భూమి రిజర్వు ఫారెస్టుకు సంబంధించింది కావడంతో కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ నుంచి కూడా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అటవీ భూసేకరణ అనుమతి కోసం అటవీశాఖకు రెవెన్యూ అధికారులు 2023 మార్చిలో ఆన్లైన్లో దరఖాస్తు చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన అటవీ అధికారులు ఇచ్చిన ప్రతిపాదనల్లో వివరాలు సమగ్రంలేదని మరోమారు అప్లోడ్ చేయాలని రెవెన్యూ అధికారులు అనుమతి కోసం పంపిన ప్రతిపాదనలు తిరస్కరించారు. అటవీశాఖ నిబంధనలమేరకు 90రోజుల వ్యవధిలో అప్లోడ్ చేయాల్సిఉండగా అలా చేయలేదు దీనితో రెండోసారి దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది. రీజినల్ రింగ్రోడ్కు ఉత్తరభాగంలో 158 కి.మి రోడ్డు నిర్మాణం చేయడానికి 1935 హెక్టార్ల భూమి సేకరణ చేయాల్సి ఉండగా 1459 హెక్టార్లు భూమి సేకరణ పూర్తైనదని జనవరి 16న త్రిపుల్ఆర్పై సమీక్ష చేసిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రకటించారు. ఇంకా 476 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉంది. నేషనల్హైవే అథారిటీతో తలెత్తిన చిక్కుముడుల కారణంగా 2023 ఏప్రిల్ నెలనుంచి నిలిచిపోయిన భూసేకరణ ప్రక్రియ ను వేగం చేసి మూడు నెలలో మొత్తం ప్రక్రియను ముగించాలని ఆయన అధికారులను ఆదేశించినా ఆగస్టు నెల మూడోవారం ప్రవేశించినా అధికారులు భూసేకరణ ప్రక్రియను ముగించలేదు. ఉత్తరభాగంలో భూసేకరణ ప్రక్రియ సంగారెడ్డి,గజ్వేల్, నర్సాపూర్ నియోజకవర్గాలలో భూసేకరణ చేయాల్సిఉంది. రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.సంగారెడ్డికి సమీపంలోనే ఉన్న పెద్దాపూర్లోనే 193 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఉత్తరభాగంలో రూ.5200కోట్లు భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించాల్సిఉంటుంది. అయితే బడ్జెట్లో రూ.1525కోట్లు కేటాయించారు. ప్రాంతీయ రింగ్రోడ్ కోసం భూసేకరణ ప్రక్రియ స్థానికులకు శాపంగా మారింది. యాదాద్రి జిల్లా భువనగిరి ఆర్డీవో పరిధిలో మెదక్ జిల్లా నర్సాపూర్లో చాలా మంది రైతులు మూడు సార్లు భూమిని అభివృద్ధి కార్యాక్రమాలకోసం కోల్పోయారు.

## రాష్ట్రాల పోలీస్ బాస్లకు కేంద్రహోంశాఖ ఆదేశాలు

## ప్రతి రెండుగంటలకు నివేదికలివ్వండి

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** కోల్కత్తాలోని ఆర్జికార్ మెడికల్కళాశాలలోట్రైనీ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్త ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈఘటనకు నిరసనగా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితులపై ప్రతి రెండు గంటలకు ఒకసారి నివేదిక సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పోలీసు ఉన్నతాధికారులు ప్రతి రెండు గంటలకు మెయిల్ ఫాక్స్, వాట్సాప్ ద్వారా కేంద్రానికి నివేదికలు పంపాలని హోంశాఖ ఆదేశించింది. వాటి ఆధారంగా పరిస్థితులను అంచనావేసి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. హత్యాచారం జరిగిన ఆసుపత్రిలో అధికారుల నుంచి సరైన సమాచారం, మద్దతు లేకపోవడం, పోలీసులు నిందితుడికి సహకరిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈకేసును కోర్టు సిబిఐకి అప్పగించిందని వెల్లడించింది. ఈ ఘటనలతో అన్ని వైద్య కళాశాలలకు నేషనల్ మెడికల్ కమిషన్ మార్గదర్శకాలు విడుదలచేసింది. జాతీయ స్థాయిలో డాక్టర్లు, వైద్య విద్యార్థులు, కళాశాల ఆసుపత్రి పరిసరాల్లోభద్రతకు తగిన విధానాన్ని రూపొందించాలని సూచించింది. ఈ చర్యలు ఒపిడి, వార్డులు, క్యాజువాలిటీ, హస్టల్స్ ఇతర నివాస ప్రాంతాలుసహా అన్ని బహిరంగ ప్రదేశాల్లోను ఉండేలా చూడాలని తెలిపింది. వైద్యులు సిబ్బంది కారిడార్లలో తిరిగే సమయంలోను భద్రత ఉండేలా రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఇదిలా ఉంటే సిబిఐ విచారణలో 40మంది పేర్లతో జాబితా రూపొందిం చుకుంది. వారిలో మాజీ ప్రిన్సిపాల్ను కూడా సుదీర్ఘంగా విచారిస్తోంది.

## ఆస్పత్రులు, మెడికల్ కళాశాలలు, హాస్టళ్లలో మహిళా వైద్యులు, సిబ్బంది రక్షణకు చర్యలు తీసుకోండి

మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదకు టి జూడాల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కళాశాలలు, హాస్టళ్లలో మహిళా వైద్యులు, వైద్య సిబ్బంది రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదకు టి.జూడా మహిళా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు కోల్కతాలో వైద్య విద్యార్థిని హత్య ఘటన నేపథ్యంలో ఆదివారం ఆమెకు వినతిపత్రం సమర్పించారు. ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల్లో మహిళా వైద్యులు, సిబ్బందికి ప్రత్యేకంగా విశ్రాంతి గదులు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. విధి నిర్వహణ సమయంలో స్త్రీ, పురుష కానిస్టేబుళ్లచే రాత్రి వేళల్లో రక్షణ కల్పించాలనీ, ఆ ప్రాంగణమంతా 24 గంటలపాటు సిసిటివి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మహిళల రక్షణకు సంబంధించి అలారంతో కూడిన ప్రత్యేక యాప్ను రూపొందించాలనీ, అలాగే, ఆసుపత్రులు, మెడి కల్ కళాశాలల్లోకి ప్రవేశించే వారికి సెక్యూరిటీ చెకింగ్, బ్రీత్ అనలైజింగ్ టెస్టులు నిర్వహించాలనీ ఏదైనా ఘటన జరిగిన పక్షంలో సంబంధిత బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకునేలా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. కాగా, టీ జూడాల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద రాష్ట్రంలో మహిళల రక్షణకు తగిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. అలాగే, మహిళా వైద్యులు, వైద్య సిబ్బందికి వారు పనిచేసే ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల్లో తగిన భద్రత కల్పించే అంశంపై ప్రభుత్వంతో చర్చించి వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు.



రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదకు వినతిపత్రం అందజేస్తున్న టి.జూడా మహిళా ప్రతినిధులు

# 'మిస్టర్ బచ్చన్' నా కెరీర్‌లో న్యూ చాప్టర్

## మ్యూజిక్ డైరెక్టర్ మిక్కీ జె మేయర్



మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్‌ల మాస్ మహా బ్లాక్ బస్టర్ 'మిస్టర్ బచ్చన్'. ప్రతిష్టాత్మకమైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ నిర్మించిన చిత్రం స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించి, ఈ నేపథ్యంలో ఈ మూవీకి చార్ట్ బస్టర్ మ్యూజిక్ అందించిన స్టార్ కంపోజర్ మిక్కీ జే మేయర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**మిస్టర్ బచ్చన్ మ్యూజిక్‌కి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇది మీకు క్లాస్ నుంచి మాస్ ట్రాన్స్ ఫర్మేషనా?**

మిస్టర్ బచ్చన్ మ్యూజిక్‌కి మంచి రెస్పాన్స్ రావడం హ్యాపీగా ఉంది. సాంగ్స్ అన్ని ఆడియోన్స్ కు నచ్చాయి. నేను మాస్,క్లాస్ అని ఆలోచించను. సాంగ్స్ అనేవి స్క్రిప్ట్‌ప్రకారమే వస్తాయి. మిస్టర్ బచ్చన్ ఇలాంటి మాస్ సాంగ్స్ చేసే అవకాశం వచ్చింది. ఇలాంటి మాస్ సాంగ్స్ చేయడం నాకేం షాకింగ్‌గా లేదు. నేను ఇలాంటి మాస్ సాంగ్స్ చేయగలనని నాకు తెలుసు.

**ఇందులో ఎక్కువ హిందీసాంగ్స్ వున్నాయి కదా.. ఇది ఎవరి ఆలోచన?**

అది మొత్తం డైరెక్టర్ ఐడియా. హరీష్ కిషోర్ కుమార్ బిగ్ ఫ్యాన్. నేను కూడా ఆ సాంగ్స్ విని పెరిగాను. అయితే ఆ పాటలన్నింటికి కొత్త బీట్స్, బ్యాకింగ్ యాడ్ చేసి కొంచెం యాంప్లిపై చేశాం.

**నాలుగు ట్యూన్స్ వన్ వీక్‌లో కంప్లీట్ చేశారని డైరెక్టర్ చెప్పారు?**

నేను చాలా ఫాస్ట్‌గా కంపోజ్ చేస్తాను. ఈ ఆల్బం కోసం హరీష్ సియాటిల్ వచ్చారు. అప్పటి వరకూ నేను ఎప్పుడూ మ్యూజిక్ సిట్టింగ్స్‌లో కూర్చోలేదు. ఆయనతో కూర్చుని వర్క్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. నాలుగు రోజుల్లో ట్యూన్స్ పూర్తి చేశాం. చాలా నైస్ ఎక్స్‌పీరియన్స్ ఇది.

**మీరు అమెరికాలో వుంటారు కదా. వర్క్ చేసే విధానం ఎలా ఉంటుంది?**

నేను బిగినింగ్ నుంచి అమెరికాలోనే వున్నాను. కథ ఫోన్‌లో చెప్తారు. జూమ్ కాల్స్ వుంటాయి. కథ విని ట్యూన్స్ ఇస్తాను. ఏవైనా మార్పులు చేర్పులు వుంటే మళ్లీ పంపిస్తారు. రీ రికార్డింగ్ మాత్రం ఇక్కడికి వచ్చి చేస్తాను.

**రవితేజ గారి సినిమాకి వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

డైరెక్టర్ సురేందర్ రెడ్డి రవితేజ గారితో చేసిన కిక్ సినిమా కోసం నన్ను కలిశారు. అయితే కొన్ని కారణాలవలన అది కుదరలేదు. అప్పటి నుంచి రవితేజతో వర్క్ చేసే అవకాశం కోసం ఎదురు చూశాను. ఇప్పుడు మిస్టర్ బచ్చన్‌కి మ్యూజిక్ చేయడం పెర్ఫెక్ట్ టైమింగ్ అనిపించింది.

**హరీష్‌శంకర్‌తో వర్క్ చేయడం ఎలా అనిపిం చింది?**

హరీష్‌కి మ్యూజిక్ సెన్స్ వుంది. తనకి ఎలాంటి మ్యూజిక్ కావాలో క్లారిటీ వుంది. మ్యూజిక్ సెన్స్ వున్న దర్శకులతో పనిచేయడం కంపోజర్‌కి ఈజీగా వుంటుంది. ఆయనతో వర్క్ చేయం చాలా మంచి ఎక్స్‌పీరియన్స్.

**కంపోజర్‌గా లాంగ్ కెరీర్ చూశారు కదా.. మీకు అనుకున్న స్టేజ్‌కి చేరుకున్నారనే హ్యాపీనెస్ ఉందా?**

డెఫనెట్లీ. నేను అనుకున్న దాని కంటే ఎక్కువ సక్సెస్ చూశాను. ఇది అమేజింగ్ జర్నీ. ఆడియెన్స్ గుర్తుపెట్టుకుని పాడుకునే హిట్స్ ఇచ్చారనే ఆనందంగా వుంది. మ్యూజిక్ స్టార్ట్ చేసినప్పుడు తెలుగులో ఒక్కపదం నాకు తెలీదు. కానీ మన ఇండస్ట్రీ గొప్పది. ట్యాలెంట్‌ని ఎంకరేజ్ చేయడంతో ముందుంటుంది. ఎవరికైన అవకాశాలుంటాయి. నా జర్నీ విషయంలో చాలా హ్యాపీగా వుంది.


నిధి అగర్వాల్

# 'ఛాంపియన్' ముహూర్తం షాట్‌కు క్లాప్ ఇచ్చిన నాగ్ అశ్విన్




యంగ్ హీరో రోషన్, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్‌క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్‌ల బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మించనున్న పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్ మూవీ 'ఛాంపియన్' కోసం నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ ప్రదీప్ అద్వైతంతో చేతులు కలిపారు. ఇప్పటికే ఆసక్తికరమైన ఫస్ట్‌లుక్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేసిన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ రోజు పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. కల్కి 2898 ఎపిక్ బ్లాక్‌బస్టర్‌ను అందించిన విజనరీ నాగ్ అశ్విన్ ఫస్ట్ షాట్‌కు క్లాప్ ఇచ్చారు. రోషన్‌ని కొత్త అవతార్‌లో ప్రజెంట్ చేయడానికి దర్శకుడు ప్రదీప్ అద్వైతం యూనిక్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. సినిమాలో డైనమిక్ రోల్ పోషిస్తున్న రోషన్ సినిమా కోసం కంప్లీట్ మేకోవర్ అయ్యారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో చరిస్మాటిక్‌గా కనిపించారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ఆర్ మధి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తోట తరణి ఆర్ట్‌డైరెక్టర్. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు.

# 'జ్యువెల్ థీఫ్' టీజర్ లాంచ్



కృష్ణసాయి - మీనాక్షి జైస్వాల్ జంటగా నటిస్తున్న సినిమా 'జ్యువెల్ థీఫ్'. శ్రీ విష్ణు గ్లోబల్ మీడయా బ్యానర్‌పై, పీఎస్ నారాయణ దర్శకత్వంలో, ప్రొడ్యూసర్ మల్లెల్ల ప్రభాకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కృష్ణ సాయితో పాటు సీనియర్ నటీనటులు .. ప్రేమ, అజయ్, 30 ఇయర్స్ పృథ్వీ, శివారెడ్డి, శ్రావణి, శేతారెడ్డి తదితరులు నటించారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను 30 ఇయర్స్ పృథ్వీ విడుదల చేశారు. ఈ సందర్భంగా పృథ్వీ మాట్లాడుతూ, హీరోగా కృష్ణసాయి 'జ్యువెల్ థీఫ్' సినిమాలో యాక్షన్ పార్టులు బాగా చేసాడు. ఈ మూవీలో నా రోల్ కూడా బాగుంది. సినిమా సూపర్ హిట్ అవుతుందన్న నమ్మకంఉంది. నేను, కృష్ణసాయి సూపర్‌స్టార్ కృష్ణగారి అభిమానులం. సమాజం కోసం కృష్ణసాయి ఇంటర్నేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా కృష్ణసాయి ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. మంచితనం, మానవత్వం కలబోసినవ్యక్తి, గతంలోనే కృష్ణసాయి డ్రగ్స్ మీద అవగాహన వీడియోలు చేశారు. నిజ జీవితంలోనూ రియల్ హీరో కృష్ణసాయి అని చెప్పుకొచ్చారు. హీరో కృష్ణసాయి మాట్లాడుతూ, నేను సూపర్‌స్టార్ కృష్ణ అభిమానిని. ఆయన స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చాను. 'జ్యువెల్ థీఫ్' ఓ సస్పెన్స్ థ్రిల్లర్. ఈ తరం ప్రేక్షకులకు బాగానచ్చుతుంది. ఇక ఎంఎం శ్రీలేఖ అందించిన మ్యూజిక్ బాగుందన్నారు. ప్రొడ్యూసర్ మల్లెల ప్రభాకర్ మాట్లాడుతూ, కృష్ణసాయి తగ్గకథ ఇది. సినిమా నటీనటులు, చిత్ర యూనిట్ అందరు బాగా చేశారు. అందరిని ఆకట్టుకునే సినిమా ఇది. త్వరలోనే సినిమాను థియేటర్‌లలో విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. హీరోయిన్ మీనాక్షి జైస్వాల్ మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో రూపొందిన 'జ్యువెల్ థీఫ్' సినిమాలో నటించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# సుధీర్‌బాబు 'జటాధర' ఫస్ట్‌లుక్ విడుదల



నవదళపతి సుధీర్ బాబు పాన్ - ఇండియా సినిమాటిక్ యూనివర్స్‌లో తన కెరీర్‌ను న్యూ హైట్స్‌కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో శివన్ నారంగ్‌తో పాటు ప్రముఖ నిర్మాత ప్రేరణా ఆరోరా నిర్మిస్తున్న ఈ మూవీతో సూపర్ నేచురల్ ఫాంటసీ వరల్డ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీకి 'జటాధర' అని ఏ పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. జటాధర ఇప్పటికే తెలుగు, బాలీవుడ్ రెండింటిలోనూ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ల్యాండ్ మార్క్ ప్రాజెక్ట్, మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఫస్ట్‌లుక్ పోస్టర్ సుధీర్‌బాబుని పవర్‌ఫుల్, స్ట్రాంగ్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. సుధీర్ బాబు తన చేతిలో త్రిశూలంతో శివుని రూపం ముందు నిలబడి ఉన్నారు. సిక్స్ -ప్యాక్ అబ్స్‌తో మాచోనలా కనిపిస్తు న్నారు. రుస్తోమ్, టాయిలెట్ : ఏక్ ప్రేమ్‌కథ, ప్యాడ్ మ్యాన్, పరి లాంటి సూపర్ హిట్స్ అందించిన విజనరీ ప్రొడ్యూసర్ 'ప్రేర్ణ ఆరోరా' నిర్మాణ భాగస్వామిగా వున్న ఈ ఎక్సయిటింగ్ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రేర్ణ ఆరోరా, శివిన్ నారంగ్, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. జటాధర 2025 మహాశివరాత్రికి గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'లో 'అల్లు ఫ్యామిలీలో పుట్టా..' అని చెప్పే రోల్ చేశా

## - అంకిత్ కొయ్యా ఇంటర్వ్యూ



రావు రమేష్ కథానా యకుడిగా రూపొందిన 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'లో ఆయన కుమారుడిగా అంకిత్ కొయ్యా నటించారు. క్రియే టివ్ జీనియస్ సుకుమార్ భార్య తబిత సమర్పణలో విడుదలవుతున్న ఈ సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' రావు రమేష్ కథానాయకుడు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు.. ఈ సందర్భంగా అంకిత్ కొయ్య మీడియాతో మాట్లాడారు.

**అంకిత్.. మీరు చాలా సినిమాల్లో నటించారు. ఫస్ట్‌టైమ్ ఇంటర్వ్యూ ఇస్తు న్నారు. మీ గురించి చెప్పండి?**

మాది విశాఖ. గీతం యూనివర్సిటీలో బీటెక్‌చేశా. స్కూల్ డేస్ వరకు సాధారణంగా ఉన్నాను. గ్రూమింగ్ అంటే కూడా తెలియదు. దీపక్ సరోజ్ అని నాకు ఓ ఫ్రెండ్ ఉన్నాడు. తను చైల్డ్‌ఆర్టిస్ట్. చాలా సినిమాల్లోనటించాడు. అతనివల్ల నాకు కూడా యాక్టింగ్ మీద ఇంట్రెస్ట్‌పెరిగింది. కాలేజీ కల్చరల్ యాక్టివిటీస్‌లో పార్టిసిపేట్ చేయడం స్టార్ట్ చేశాం. అక్కడి నుంచి మెల్లగా యాడ్స్, సినిమాల్లోకి వచ్చాను కాలేజీలో ఉండగా.. అల్లు అర్జున్‌తో ఓఎల్ఎక్స్ యాడ్‌లో నటించే అవకాశం వచ్చింది. అడిషన్ చూసి బన్నీ స్వయంగా నన్ను ఎంపిక చేశారు.

**సినిమాలోకి వెళతానని అన్నప్పుడు మీ పేరెంట్స్ ఏమన్నారు?**

మా నాన్న టీచర్. మా తాతయ్య హెడ్‌మాస్టర్‌గా రిటైర్ అయ్యారు. సో, సినిమాల్లోకి వస్తానన్నప్పుడు నోఅన్నారు. నాకు ఓ అన్నయ్య ఉన్నాడు. నా బీటెక్ అయ్యేసరికి హైదరాబాద్‌లో జాబ్ చేస్తున్నాడు. అప్పుడు నాన్నతో అన్నయ్య హైదరాబాద్‌లో ఉన్నాడు కదా రెంట్ కట్టే అవసరం లేదు. తినడానికి ఇబ్బంది ఉండదు. వన్ ఇయర్ ట్రై చేస్తా. అవకాశాలు రాకపోతే మీరు చెప్పిటనట్టు ఉద్యోగం చేస్తా' అని చెప్పాను. సరే అన్నారు. ఏడాదిలోపే 'మజిలీ' చేసే ఛాన్స్ వచ్చింది. అది విడదలయ్యే టైమ్‌కి మరో రెండు నెలల్లో 'జోహార్' చిత్రీకరణకు వారణాసి వెళ్లాలని కబురొచ్చింది. నాగశౌర్యగారి 'అశ్వత్థామ'లో నటించాను. రైటింగ్ డిపార్టెంట్‌లో కూడా వర్క్ చేశా. ఆ తర్వాత 'తిమ్మరుసు', 'శ్యామ్ సింగరాయ్', 'సత్యభామ', రీసెంట్ 'ఆయ్'తో పాటు ఇంకొన్ని సినిమాల్లో నటించాను.

**'ఆయ్'కి అల్లు అరవింద్ ప్రజెంటర్. ఆయన్ను కలిసినప్పుడు 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' గురించి అడిగారా?**

ఇటీవల అల్లు అరవింద్‌ని కలిశా. ఆయన 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' ట్రైలర్ చేశారు. అందులో నేను అరవింద్ కొడుకుని చెబుతాను కదా! ఏవయ్యా నా కొడుకు అని చెప్పుకొని తిరుగు తున్నావ్ అంట తెలిసింది అని సరదాగా అన్నారు. అల్లుఅర్జున్ తో 'ఓఎల్ఎక్స్' యాడ్ చేశాం. అల్లు అరవింద్ బ్యానర్‌లో 'ఆయ్' చేశాం. ఈ 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' సినిమాలో అల్లు ఫ్యామిలీ మెంబర్ అని చెప్పే రోల్ చేశాం.

# శివన్న 131 గ్రాండ్ లాంచ్

కరుణడ చక్రవర్తి శివరాజ్ కుమార్ 131వ మూవీ పూజా కార్యక్రమంతో ఘనంగా ప్రారంభమైయింది. కార్తీక్ అద్వైత్ దర్శకత్వం వహిస్తున్న ఈ హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ కన్నడ తెలుగు బైలింగ్వల్‌ని పద్మజ ఫిలింస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సమర్పణలో భువనేశ్వరి పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్‌రెడ్డి, సుధీర్ పి నిర్మిస్తున్నారు. శివరాజ్‌కుమార్‌ని పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేసే ఈ మూవీపై అభిమానులలో భారీ అంచనాలు వున్నాయి. హై -బడ్జెట్‌తో రూపొందనున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. సామ్ సిఎస్ సంగీతం సమకూరుస్తున్నారు.



# జి.ఓ.ఎ.టి (గోట్) నుంచి లిరికల్ వీడియో విడుదల

ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జి.ఓ.ఎ.టి(గోట్) అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న



ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ల నిర్మాత. ప్రస్తుతం చిత్రం చిత్రీకరణ దశలో వుంది. కాగా ఇటీవలీ చిత్రం నుంచి విడుదలైన అయ్యే పాపం సారు.. అనే ఎ బ్యూటిఫుల్ లిరికల్ వీడియో చార్ట్ బస్టర్‌గా నిలిచి శ్రోతలను విపరీతంగా ఆకట్టుకుంది. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి హీరో ఇంట్రడక్షన్ సాంగ్‌గా .. హీరో క్యారెక్టర్ గురించి చెప్పే 'బాసేహే నీలా వుండే లక్కు మాకే లేదురా.. సెలబ్రిటీ నీకన్న ఎవదురా' అనే లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. చిత్ర యూనిట్. ప్రముఖ గీత రచయిత కాసర్ల శ్యామ్ సాహిత్యం అందిచిన ఈ పాటకు లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. హీరో సుధీర్ చిత్రీకరించిన ఈ పాటను ఇటీవల పుష్ప.. పుష్ప.. పుష్పరాజ్ అంటూ పుష్ప-2లోని టైటిల్ సాంగ్‌ని పాడి పాపులైన దీపక్ బ్లూ ఈ పాటు ఆలపించడం విశేషం.

# ఘనంగా 'తంగలాన్' సక్సెస్ మీట్




చియాన్ విక్రమ్ హీరోగా నటించిన పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్' ఈ నెల 15 థియేటర్స్‌లోకి వచ్చి బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా.. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీతిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. 'తంగలాన్' సినిమా సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిరిక్ రైటర్ భాస్కరభట్ల రవికుమార్ మాట్లాడుతూ, 'తంగలాన్' సినిమాలో మనకి మనకి పాట రాయకుంటే ఎంతో మిస్ అయ్యేవాడిని అనిపించింది. బలహీన వర్గాలకు బలమైన గొంతు పా రంజిత్. ఏ పాత్రలోకైనా మారిపోయే గొప్ప నటుడు చియాన్ విక్రమ్. తారాజువ్వ లాంటి సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్‌కుమార్. ఇలాంటి వారితో 'తంగలాన్' లాంటి గొప్ప సినిమాకు పాట రాసే అవకాశం రావడం సంతోషంగా ఉంది అన్నారు.

# ఖర్చుకు అడ్డుకట్ట వేయాలి..



ఆన్‌లైన్‌లో తగ్గింపు అని కనిపించినా, సరదాగా బయటికి వెళ్లినా ఒకటో రెండో డ్రెస్సులు వెంట బెట్టుకొచ్చేస్తారు. అప్పటికే బోలెడు క్రీములు ఇంట్లో ఉన్నా.. ఎవరో సిఫారసు చేశారనో, తక్కువకే వస్తున్నా యనో మరిన్ని తెచ్చేస్తుంటారు. అప్పుడు అమ్మల నుంచి ఎదురయ్యే ప్రశ్న ఇప్పటికే ఉన్నాయిగా? మళ్లీ ఇవన్నీ ఎందుకు? దండగ ఖర్చు కాకపోతే' అనే కదూ! నిజంగానే ఎందుకిలా కొనేస్తాం?

కొన్ని వస్తువులు, దుస్తులు ఎంత నచ్చినా ఆర్థిక పరిస్థితి అనుకూలించక కొనలేరు కొందరు. అతలా మనసులో నాటుకుపోతుందేమో.. సొంతంగా సంపాదించడం మొదలు పెట్టాక తెలియకుండానే అలా ఖర్చు చేస్తుంటారు. కొందరికి ఆర్థిక పరిస్థితులు బాగున్నా అలమరాలు నింపేస్తారుగా అంటే.. దానికీ కారణముంది అంటున్నాయి కొన్ని పరిశోధనలు. ఆత్మ విశ్వాసంగా కనిపించడానికి అమ్మాయిలు ఎంచుకునే మార్గాల్లో దుస్తులూ ఒకటి. వాళ్ల వ్యక్తిత్వం, స్టైల్‌ని వాటి ద్వారా వ్యక్తపరుస్తారట. అందుకే ఎన్ని ఉన్నా తాజా ధోరణులను తెలుసుకుని మరీ వేసుకున్నా వేసుకోకపోయినా దుస్తులు, చెప్పులు వగైరా కొంటూనే ఉంటారు. ఇంకొందరైతే అలా కొనడం ద్వారా ఒత్తిడి దూరమైనట్లుగా భావిస్తారు. అందుకే 'ఎందుకింత ఖర్చు' అన్నా తీరు మాత్రం మార్చుకోలేరు.

బ్యూటీ ఉత్పత్తుల మాటేంటి? ముఖ్యమైన సందర్భం.. అందంగానో, నలుగురిలో ఉత్తమంగానో కనిపించాలనుకుంటారు. తీరా ఏ కాటుకో, మరేదో కనిపించదు.. చూసేవాళ్లకు చిన్నగానే కనిపిస్తుంది. మనసులో ఆ లోటు వాళ్లకి తెలుస్తూనే ఉంటుంది. సందర్భమేదైనా 'పర్‌ఫెక్ట్'గా ఉండాలనుకునే అమ్మాయిలే ఎక్కువ. అలాంటివాళ్లు వీటినెలా తట్టుకుంటారు చెప్పండి. అందుకని ముందుగానే సిద్ధంగా ఉండాలన్న తాపత్రయంలో తెలియకుండానే ఇలా ఖర్చు చేస్తుంటారు.. ఈ తీరు ఇబ్బంది కదా! అంటే.. అవుననే అంటున్నాయి అధ్యయనాలు. ఖర్చు పెట్టే స్థోమత ఉందన్న ధైర్యం, అందుబాటులో ఉన్న క్రెడిట్ కార్డు అనవసర ఖర్చేమో అన్న ఆలోచనే రానీయడం లేదట. కాబట్టి, నెలకి దుస్తులు, సౌందర్య ఉత్పత్తులకు ఇంత అని బడ్జెట్ పెట్టుకోవాలి. దాన్ని తు.చ. తప్పకుండా పాటించడమే దీనికి సరైన పరిష్కారం అంటున్నారు నిపుణులు. ఒకవేళ దానిలో మిగిలితే మరుసటి నెలకు బదిలీ చేసుకోవచ్చు. పరిధి దాటితే మాత్రం అడ్డుకట్ట వేసుకోవడం ఒక్కటే మార్గం. ప్రయత్నిస్తారా మరి?

# బంధాలు, అనుబంధాల ప్రతీక 'రాఖీ'

**మన పురాణాలు, ఇతిహాసాల కాలం నుంచి కూడా భారతదేశం పండుగలకు పెద్దపేట వేసిందనే చెప్పాలి. ఏ పండుగ అయినా మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా చెప్పవచ్చు. ప్రతినెల మనకు ఏదో ఒక పండుగ వస్తూనే ఉంటుంది. ఈ పండుగలతో నప్రతి ఇంట ఆనందోత్సాహాలు వెల్లి విరుస్తాయి.**

మామిడి తోరనాలు, పసుపు, కుంకుమ, రంగవల్లులతో కళకళలాడుతుంటాయి. బంధువులు, కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి ఆ పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేస్తారు. అందునా శ్రావణమాసంలో వచ్చే పండుగలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. ఈ శ్రావణమాసంలో మనందరికీ ప్రతిరోజు పండగనే చెప్పాలి. ఈ మాసంలో వచ్చే రక్షాబంధన్ అంటే రాఖీపౌర్ణమి అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. రాఖీ పండుగ అంటే చాలు ఒకలాంటి ఉత్సాహం, ఉల్లాసం ఉరకలు వేస్తుంది. ఇది అక్కా చెల్లెళ్ల, అన్నదమ్ముల మధ్య ఉండే ప్రేమ ఆప్యాయతలకు ఆకాశమంత పీట వేసి, భూదేవంత అభిమానాన్ని పంచుతూ, ఈ ప్రపంచమంత అండాదండగా ఉంటుందనే చెప్పాలి. ఇంకా చెప్పాలంటే బంధాలు-అనుబంధాలకి ప్రతీక. ఈ ఆగస్టు నెల వచ్చిందంటే చాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులంతా రాఖీ పండుగకోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. రక్తసంబంధం ఉన్నా లేకున్నా అక్కాతమ్ములుగా, అన్నా చెల్లెళ్ళుగా బంధాలని పంచి పెంచే ఒక గొప్ప పండుగ ఈ రాఖీ పండుగ. దీనినే 'రాఖీ పౌర్ణమి' అని 'రక్షాబంధన్' అని కూడా పిలుస్తారు. రాఖీ పౌర్ణమి అంటే సోదరుడి యొక్క యశస్సు, అభిమానాన్ని కోరుకునే సందర్భంగా స్త్రీ చూపించేటువంటి ప్రేమని వ్యక్తపరిచే సుదినముగా మనం చెప్పుకుంటాం.



అలాగే అలెగ్జాండర్‌ని మనం గొప్ప వీరుడిగా చెప్పుకుంటాం. అంతటి గొప్ప వీరుడుని ఓడించినటువంటి హిందూ దేశపు రాజు పురుషోత్తముడు ఓడించడానికి ముందే పురుషోత్తముడి శక్తి సామర్థ్యాలు తెలుసుకున్న అలెగ్జాండర్ భార్య 'రుక్సానా' అలెగ్జాండరుతో యుద్ధం చేయడానికి కంటే ముందుగానే పురుషోత్తముడి దగ్గరకి వెళ్లి రాఖీ కట్టింది. దానికి ప్రతీకగా సోదర సమానురాలైనటువంటి రుక్సానాని 'నీకేం కావాలమ్మా' అని అడిగాడు పురుషోత్తముడు. అప్పుడు రుక్సానా 'యుద్ధంలో ఓడిపోయిన పర్వాలేదు. నా భర్తని సజీవంగా ఉంచండి' అని చెప్పింది. అంటే తన భర్తని ప్రాణాలతో ఉంచండి. అని వేడుకొంది. అందుకే యుద్ధంలో ఓడించి ప్రాణాలతో నిలపగలిగాడు పురుషోత్తముడు. ఇలా ఓటమి భారంతో వెళుతూ వెళుతూ భారతదేశం యొక్క గొప్పతనాన్ని తెలుసుకొని వెళ్లారు అలెగ్జాండర్. ఇలా అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి గొప్ప ప్రతీకగా ఈ రాఖీ పౌర్ణమిని చెప్పుకోవచ్చు.



అలాగే యోగాలలో కెల్లా గొప్పది 'ఆయుష్మాన్ యోగం సోదరి అయినా తనకు అండదండగా ఉండే పుట్టింటి వాళ్లు చిరకాలం ఉండాలని కోరుకుంటుంది. భర్త, అత్తమామలు ఎంత ప్రేమగా చూసుకున్నా ఆడపిల్లలకి పుట్టింటి వారి నుంచి వచ్చే చిన్న మాట సహాయమే ఎంతో గొప్పగా ఉంటుంది. అది వేరే ఎవ్వరు తీర్చలేనిది. చిన్ని మాట సహాయాన్ని ఇచ్చే అన్నదములు కలకాలం ఆయుష్షుతో ఉండాలంటే ఈ రోజు కూడా 'ఆయుష్మాన్ యోగం' ఉంటుంది. ఈ ఆయుష్మాన్ యోగం ఉండగా సోదరి సోదరునికి రాఖీ కడితే గండములు, ఏ ఆపదలైనా ఇట్టే తొలగిపోతాయి. సోదరుని ఉన్నతి పెరుగుతుంది. శ్రావణమాసంలో వచ్చే రాఖీ పౌర్ణమిని శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తారు. జంధ్యాల పౌర్ణమి అంటే పురుషులు తమ మెడలోని పాత జంధ్యాలని తీసి కొత్త జంధ్యాలకు పూజ చేసి వీటిని ధరిస్తారు. అలాగే ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధితో కళకళ్ళాడాలని కోరుకుంటారు అమ్మవారిని. ఈ రోజున సోదరు లందరూ ప్రతి ఒక్క పనిలో విజయం సాధించాలని కోరుతూ వారి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ ఒక ఎర్రటి దారాన్ని (రాఖీని) తయారు చేసి సోదరీమణుల చేత కట్టించుకుంటారు సోదరులు. రాఖీ కట్టేటప్పుడు' ఏన బందో బలీరాజా దానవేంద్రో మహాబలహః/ తేనత్వా మభి పద్నామి రక్షే మాచల మాచల' అంటూ రాఖీ కడితే ఆప్యాయతాను రాగాలు రెట్టింపవుతాయి. అదే సమయంలో ఏదైనా తీపి పదార్థాన్ని తినిపించి నుదిటిన తిలకం పెడతారు. ఆ తర్వాత హారతి ఇచ్చి వారికి క్షమాన్ని కోరుకుంటారు. సోదరులు సైతం తమ సోదరి జీవితం ఎల్లవేళలా రక్షణగా ఉండాలని ఆ సమయంలో మేము మీకు అండగా ఉంటామని ఒక మాట అనేది ఇచ్చి వారికి మంచి జరగాలని కోరుకుంటారు. అలాగే పెళ్లయిన ఆడపడుచులు కూడా తమ పుట్టింటికి వెళ్ళి రాఖీ కట్టి సోదరుల ఆశీస్సులు తీసుకుంటారు. శ్రావణ పౌర్ణమి రోజున కేవలం రాఖీ పండుగే కాదు, దేశవ్యాప్తంగా ఎన్నో పండుగలు జరుగుతాయి. పశ్చిమబెంగాల్, ఒరిస్సా రాష్ట్రాల్లో రాధాకృష్ణ విగ్రహాను ఊయలలో ఉంచి ఊపుతారు. ఈ పండుగను వారు 'చలన్ పౌర్ణమి' అంటారు. ఉత్తర భారతదేశంలో కొన్ని రాష్ట్రాలలో 'గజినీ పౌర్ణమి' పేరుతో ఈ రోజు గోధుమ నాట్లను వేస్తారు. ఇక మహారాష్ట్ర, కేరళలో అయితే 'నరాళి పౌర్ణమి' పేరుతో సముద్ర దేవతకి పూజలు చేస్తారు. కానీ ఏ రాష్ట్రంలో ఎలాంటి ఆచారాలున్నా దేశమంతా జరుపుకునే పండుగ మాత్రం రక్షాబంధన్ మాత్రమే. ఇలా అన్నా-చెల్లెళ్ళు, అక్క- చెల్లెళ్ల, అక్క-తమ్ముళ్ళ మధ్య బంధాలను గుర్తు చేస్తూ అనుబంధాన్ని ఇనునడింపజేస్తూ, దగ్గరున్నప్పుడు తెలియని ఆత్మీయతను దూరమైనా చెరగని వాత్సల్యాన్ని పంచుతుంది. ప్రతి ఇంట అనుబంధాల వెలుగులను పెంపొందిస్తూ రక్తసంబంధీకులు. తోబుట్టువుల మధ్య అనురాగాలను ద్విగుణీకృతం చేస్తూ తరాలు మారినా, యుగాలు గడిచిన ఏనాటికి వన్నె తరగతని ఈ రాఖీ పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని కోరుకుంటూ సోదర సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు,

**- పింగళి భాగ్యలక్ష్మి**

## ఇలా చేయరాదు



తగ్గాలని రాత్రిపూట భోజనానికి బదులు ఆయిల్ లేని చపాతీలు, రోటీలు తింటుంటారు. అయితే అవి మెత్తగా రావాలని పెనంమీద కాసేపు వేడి చేసి తరవాత నేరుగా స్టవ్ మంటపై కాలుస్తుంటారు. దీని గురించి తాజా పరిశోధన ఏమంటోందంటే. ఇలా నేరుగా పెద్ద మంటపై కాలచ్చడంవల్ల రోటీలోని కర్బన పదార్థాలు విచ్ఛిన్నమై కొద్దిస్థాయిలో హానికర అమైన్లూ హైడ్రోకార్బన్లూ ఉత్పత్తవుతాయి. వీటివల్ల శ్వాసకోశ సమస్యలు, గుండె జబ్బులు, క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది అంటున్నాయి. తాజా పరిశోధనలు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ విషయమై హెచ్చరిక చేస్తోంది. మీరూ ఇలా చేస్తున్నారా.. కాబట్టి జాగ్రత్త.

# తియ్యటి రాఖీలు

అన్నయ్య మీద మాటలకందని మమకారం. చిట్టి తమ్ముడి మీద చెప్పలేనంత అనురాగం. ఆ ప్రేమకి సాక్ష్యమే రక్షాబంధనం. రాఖీలు తియ్యటి పండ్లు, మిఠాయిల రూపం దాలిస్తే ఇక చెప్పాల్సిందేముంది. మాధుర్యానికి మచ్చుతునకలు. నచ్చితే మీరూ ఇలాంటివి ప్రయత్నించండి.



















# హాస్యాన్నే కెరియర్‌గా..

వేయి సూక్తులు విన్నా చలించని వాళ్లు ఉంటారేమో కానీ, హాస్యాన్ని ఆస్వాదించని వారుండరంటే అతిశయోక్తి కాదు!

అందుకే 'నవ్వని రోజు వృథా అయినట్టే'అని చార్లీ చాప్లిన్ అంటే, జీవితమంటే అలా బతికేయడమే కాదు, అందులో కొంత హాస్యం కూడా ఉండాలంటారు అమెరికా రచయిత్రి మయా ఏంజెలో. అమ్మాయంటే ఇలానే నవ్వాలి. అనే రోజుల నుంచి హాస్యాన్నే తమ కెరియర్‌గా మలుచుకుంటోన్న అమ్మాయంటే ఇలానే నవ్వాలి. అనే రోజుల నుంచి హాస్యాన్నే తమ కెరియర్‌గా మలుచుకుంటోన్న అమ్మాయిలూ పెరిగారు. ఫటాఫట్ పంచులు వేసినా, స్టాండప్ కామెడీ చేసినా.. వారి అంతిమ లక్ష్యం ఎదుటివారి ముఖంలో నవ్వులు పూయించడమే.



సాధారణంగా మనమెవరైనా తప్పులు చేశామనుకోండి అందులో ఫన్‌కి పెద్దగా ఆస్కారం ఉండదు. కానీ యూట్యూబర్లు, నటీనటులు, న్యూస్ రీడర్లు..లాంటి వాళ్ల వీడియో రికార్డింగ్ చేసేటప్పుడు దొర్లే తప్పులు అవేనండీ బ్లూపర్స్.. అందరినీ కడుపుబ్బా నవ్విస్తాయి. సైకాజికల్‌గా చెప్పాలంటే.. ఇలా సరదా తప్పులకు నవ్వే పద్ధతిని బినైన్‌వయొలేషన్ థియరీ అంటారు. నిజానికి వాళ్లు చేసే ఆ కార్యక్రమాన్ని ఎంతమంది చూస్తారో తెలియదు కానీ, బ్లూపర్ వీడియోలు మాత్రం తెగ వైరల్ అవుతుంటాయి. మిలియన్ల కొద్దీ వీక్షణలు సొంతం చేసుకుంటుంటాయి. ఉదాహరణకు ఓ న్యూస్ రీడర్ సీరియస్‌గా వార్తలు చదువుతున్నప్పుడు మధ్యలోవాళ్ల బాబు లేదా పాప వచ్చి డిస్టర్బ్ చేస్తే ఏమవుతుందో ఒకసారి ఉహించుకోండి. లైవ్ ఆగిపోయిందనుకుని యాంకర్ మరేదో

## ఆ నాలుగు ..



కూర గాయలు కోసుకోవడానికి చాకూ, చాపింగ్ బోర్డూ అందరి ఇళ్లలోనూ ఉంటాయి. సాధారణంగా పండ్లూ, కూరగాయలు, మాంసాహారం అన్నింటికీ దాన్నే ఉపయోగించేస్తుం టారు చాలామంది. అలాంటప్పుడు పండ్ల ముక్కలు నీచు వాసన వచ్చాయనుకోండి. అసలు నోట్లోనే పెట్టుకోలేం కదా. అలాంటి ఇబ్బందులేమీ లేకుండా ఉండాలంటే హాయిగా ఈ సెట్టును వాడుకోవచ్చు. చికెన్, మాంసం, కూరగాయలూ, పండ్లూ.. ఇలా వేటిక గా ప్రత్యేకం గా కోసుకు నేలా వీటిని తయారు చేశారు. నాలుగు వేర్వేరు రంగుల్లో ఉంటాయి. కాబట్టి.. ఏ పనికి వాడాల్సిన దాన్ని దానికే వాడొచ్చు. పైగా దీనికి ఉండే కరెంటు కనెక్షన్‌తో అరగంటలో ఆరబెట్టు కోవచ్చు కూడా.

# సంగీతంతో పెరుగును హృదయ స్పందన

కొన్ని పాటలు శరీరంలో పులకలు తెప్పిస్తాయి. మరికొన్ని చల్లటిగాలేదో చుట్టు ముట్టిన భావనని కలిగిస్తాయి. కొన్ని వ్యక్తం చేయలేని శోకాన్నేదో కలిగిస్తే.. మరికొన్ని తెలియని ఆనందాన్ని పుట్టిస్తాయి. ఎందుకు జరుగుతోందిలా? అన్న ప్రశ్నకి సంగీతం మనసులో తెచ్చే స్పందనలే ఇందుకు కారణమని చెబుతూ వచ్చారు ఇంతకాలం. కానీ ఒక్క మనసే కాదు శరీరమూ సంగీతానికి రకరకాలుగా స్పందిస్తోందని తాజాగా తేల్చారు శాస్త్రవేత్తలు. ఇందుకోసం 528 మందితో ఓ అధ్యయనం నిర్వహించారు. వాళ్లకి వినిపించడానికి కొన్ని వాయిద్య సంగీత భాగాల్ని ఎంచుకున్నారు. వాళ్ల ముందు మానవ శరీరభాగాలతో ఉన్న టచ్‌స్క్రీన్ బొమ్మని ఉంచారు. ప్రతిసారీ సంగీతాన్నీ విన్న పది సెకన్ల తర్వాత వాళ్ల శరీరంలో ఏ భాగం స్పందిస్తోందో దాన్ని టచ్‌స్క్రీన్‌లోని బొమ్మని తాకి చెప్పమన్నారు. దాదాపు అందరూ కొన్ని పాటలతో తమ హృదయ స్పందన పెరుగుతోందనీ, మరికొన్నింటితో ఉదర భాగంలో ఏదో కదులుతున్నట్టు భావించామనీ చెప్పారట! దీన్నిబట్టి సంగీతం అన్నది మనసుపైనే కాదు శరీరంమీదా ప్రభవాన్ని చూపుతోందని తేల్చారు శాస్త్రవేత్తలు. ముఖ్యంగా పాట మొదలైనప్పటి నుంచీ చివరిదాకా సాఫీగా సాగే మెలడీ ఉదర(గట్) భాగాల్లో అవ్యక్తాను భూతికి కారణమైతే.. అక్కడక్కడా మలుపులున్న సంగీతం హృదయ స్పందనల్నీ పెంచుతోందని విశ్లేంచారు.



# డైట్‌లో ఇవి తప్పకుండా ..

**అధిక బరువుతో బాధపడుతున్న మహిళలు, యువతుల డైట్‌లో ఓట్స్ తప్పకుండా ఉండాల్సిందే.. కాలక్రమేణా ఈ జాబితాలోకి మ్యూజ్లీ చేరింది. చిరుతిండిగానూ దీన్ని తింటున్నారు. అయితే బరువు తగ్గాలంటే ఈ రెండింటిలో ఏదీ తింటే మంచిది అంటే..**

ప్రొటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలను అందించడంలో ఓట్స్, మ్యూజ్లీ రెండే దేనికవే సాటి కానీ బరువుతగ్గాలనుకునేవాళ్లు మాత్రం ఓట్స్‌ను అల్పాహారంలో తీసుకుంటే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయంటు న్నారు నిపుణులు.



- తృణ ధాన్యాల్లో గ్లూటెన్ లేనివి ఓట్స్ మాత్రమే. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో పుష్కలంగా ఉన్నాయి. మ్యూజ్లీలో పాల, పండ్లు , డ్రైఫ్రూట్స్, గింజలు అధికంగా ఉంటాయి. అందువల్ల దీనిలో కెలోరీలు ఎక్కువ.
- ఓట్ మీల్క్ ఎక్కువసేపు కడుపు ను నిండుగా ఉంచుతుంది. అల్పా హారంలో దీన్ని తినడం వల్ల ఆకలినీ నియంత్రిస్తుంది. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యం గా ఉంచడానికి సహాయపడు తుంది. మ్యూజ్లీ జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది.
- రోజూ ఒకే రకమైన అల్పాహారం తిని విసుగనిపించే వాళ్లు మిల్క్, వెజిటబుల్ ఓట్స్ మాత్రమే కాకుండా ఇడ్లీ, దోవ, వడ లాంటివీ దీంతో చేసుకుని తినొచ్చు. మ్యూజ్లీతో అది సాధ్యం కాదు. పైగా చాలామంది దీన్ని చక్కెరతో కలిపి తినడానికి ఇష్టపడతారు.
- ఓట్స్ రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండె సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కాబట్టి బరువు తగ్గాలంటే రెండింటిలో ఓట్స్ బెటరన్నమాట.

# చమ్ చమ్ మీఠా

**కావలసినవి :** చిక్కటి పాలు-5 కప్పులు, చమ్ చమ్ మీఠావి మిల్క్ పౌడర్-అర కప్పు, కొబ్బరి తురుము-అర కప్పు, మైదా పిండి-పావు కప్పు, పంచదార-ఒకటిన్నర కప్పు,నెయ్యి, కుంకుమపువ్వు పాలు, నిమ్మరసం-2 చెంచాలు చొప్పున, పంచదార పొడి-టేబుల్ స్పూన్, టూటీ ఫ్రూటీ-పావు కప్పు, యాలకుల పొడి-అర చెంచా.

**తయారీ :** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పాలను మరిగించి నిమ్మరసం వేయాలి. విరిగిన పాలను పల్చని వస్త్రంతో వడకట్టాలి. నీళ్లు తీసేసి పక్కనుంచాలి. అరగంట తర్వాత అందులో మైదా పిండి వేసి బాగా



కలపాలి. అందులో యాలకుల పొడి వేసి.. సన్న సెగ మీద ఉంచాలి. అందులో చమ్ చమ్‌లు వేసి.. మూత పెట్టి పావుగంట ఉడికించాలి. కడాయిలో నెయ్యి, పావు కప్పు పాలు, పాల పొడి వేసి తిప్పాలి. కొంచెం గట్టగా అయ్యాక కుంకుమపువ్వు పాలు, పంచదార పొడి వేసి కలియ తిప్పుతూ ముద్దలా అయ్యాకదించేయాలి. చల్లగా అయ్యాక చమ్ చమ్‌లను ఒక్కొక్కటీ తీసుకుని, మధ్యలో కోసినట్లు చేసి అందులో ఈ మిశ్రమాన్ని ఉంచి. సమంగా సర్దాలి. వాటిని కొబ్బరి తురుములో రోల్ చేసి, టూటీ ఫ్రూటీ పలుకులు అద్దితే సరి.. చకనకటి చమ్ చమ్ మీఠా తయార్.

## 32 యేళ్ల తర్వాత..
# భారత్, ఆస్ట్రేలియా మధ్య టెస్ట్ సిరీస్
### దేశవాళి క్రికెట్‌కు కెప్టెన్ కమ్మిన్స్ దూరం

**ఢిల్లీ:** భారత్ జట్ల మధ్య జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి మంచి క్రేజ్ ఉంది. షాషెస్ సిరీస్ తర్వాత అత్యధిక ఫాలోయింగ్ ఉండే సిరీస్ ఇదే. ఏడాదికి ఒకసారి జరిగే ఈ సిరీస్ కోసం ఇరు జట్ల భిమానులు ఎంతో ఆతృత, ఆసక్తితో ఎదురు చూస్తుంటారు. ఈ సారి టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్ జరుగనుండటం 32 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి చివరిగా 1991-92 సంవత్సరంలో ఆస్ట్రేలియా-భారత్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరిగింది. గత రెండు పర్యాయాలు కంగారులను వారి సొంత గడ్డపై ఓడించిన టీమిండియా, ఇప్పుడు హ్యాట్రిక్ కొట్టాలని పట్టుదలతో ఉంది. మరోవైపు ఈ సారి భారత్‌పై ఎలాగైనా టెస్టు రిసీస్ విజయం సాధించి తమ 9 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలని ఆస్ట్రేలియా భావిస్తోంది. అయితే ఆస్ట్రేలియాకు



ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ తీసుకున్న కీలక నిర్ణయం ఆసిస్ జట్లుకు భరీ షాక్ అయింది. ఆస్ట్రేలియా టెస్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తీసుకున్న సంచలన నిర్ణయం ఇప్పుడు చర్చ నీయాంశమైంది. స్వదేశంలో టీమిండియాతో టెస్టు సిరీస్‌ను దృష్టిలో పెట్టుకుని కమ్మిన్స్ ఎనిమిది వారాల పాటు దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండాలని భావిస్తున్నాడు. ఇందులో భాగంగా దాదాపు రెండు నెలల పాటు దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌ల్లో బౌలింగ్ చేయకూడదని నిర్ణయించుకున్నాడు. తొలుత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి సన్నద్ధమయ్యేందుకు దేశీవాళీ క్రికెట్‌లో కమ్మిన్స్ ఆడనున్నాడని వార్తలు వినిపించాయి. కానీ గత కొంత కాలంగా విశ్రాంతి లేకుండా క్రికెట్ ఆడుతుండటంతో దేశీవాళీ టోర్నీకి దూరంగా ఉండాలని కమ్మిన్స్ భావిస్తున్నాడు. ఇదే సందర్భంగా కమ్మిన్స్ తనపై జరుగుతున్న చర్చకు తెరదించే ప్రయత్న చేస్తున్నాడు. దాదాపుగా 18 నెలల కాలం అంటే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ నుంచి ఇప్పటి వరకూ కంటిన్యూగా బౌలింగ్ చేస్తున్నానని కమిన్స్ వివరణ ఇచ్చాడు. బాగా అలసి పోయానని, ప్రస్తుతం తాను విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలియచేశాడు. దాదాపు ఏడు నుండి నిమిది వారాల పాటు ఎటువంటి క్రికెట్ ఆడకూడదని బలమైన సంకల్పంతో ఉన్నట్లు చెప్పాడు.





# అంతర్జాతీయ క్రికెట్‌కు సీనియర్లు దూరం
### అద్భుతంగా రాణించినా వయసే అడ్డంకి
### 30 దాటిన టాప్ ఫైవ్ క్రికెటర్లలో సూర్య

**ఢిల్లీ:** ఏ దేశమైనా యంగ్ క్రికెట్ ప్లేయర్లను భవిష్యత్‌గా భావిస్తూ, అటు వంటి వారికే ఎక్కువ అవకాశాలు ఇచ్చి ప్రోత్సహిస్తుంది. ఈ నేపథ్యంలో భారత్‌తో సహా వివిధ దేశాలు చాలా కాలంగా డొమెస్టిక్ క్రికెట్ ఆడుతున్న సీనియర్లను పక్కనపెడుతున్నాయి. వారి వయస్సు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం చేస్తోంది, అయినా ప్రతిభ, సంకల్పం విషయంలో వయస్సుతో సంబంధం లేదని చరిత్ర చెబుతోంది. ప్రతిభకు, వయస్సుకు సంబంధం లేదని చాలా మంది నిరూపించారు. క్రికెట్‌లో దాదాపు 30 ఏళ్లకు జాతీయ జట్టుకుఎంపికై, అద్భుత గుర్తింపు సాధించిన ప్లేయర్లు ఉన్నారు. అటువంటి వారిలో టాప్ 5 ప్లేయర్లను గూర్చి తెలుసుకుంటే టీమిండియాలో సూర్యకుమార్ యాదవ్ (33) జర్నీ చాలా ప్రత్యేకం. డొమెస్టిక్ క్రికెట్, ఐపీఎల్‌లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ, అతనికి జాతీయ జట్టు నుండి పిలుపు మాత్రం రావడం లేదు.

2018 నుండి 2020 వరకూ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడాడు. దీంతో 2021లో చివరికి భారత్ టీ 20 జట్టులో చోటు దక్కింది. ఇప్పుడు అతను టి 20లలో 165 స్ట్రైక్ రేట్‌తో 39 యావరేజ్‌తో ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. అలాగే మిస్టర్ క్రికెట్‌గా గుర్తింపు పొందిన మైఖేల్ హస్సీ చాలా ఆలస్యంగా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 30 సంవత్సరాల వయస్సులో ఆస్ట్రేలియా తరపున అవకాశం అందుకున్నాడు. కెరీర్‌లో 79 టెస్ట్ మ్యాచ్‌లు, 185 వన్డేలు ఆడాడు. మొత్తం 12,000 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లోనూ అదరగొట్టాడు. 2013లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆరెంజ్ క్యాప్ గెలిచాడు. అత్యుత్తమ క్రికెటర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక సయీద్ అజ్మల్ 31 సంవత్సరాల వయసులో పాకిస్థాన్ తరపున అరంగేట్రం చేశాడు. అప్పటికీ చాలా మంది బౌలర్ల కెరీర్ ముగింపు దశకు చేరుకుంది. అతడి ఆఫ్ స్పిన్ బౌలింగ్, వేరియేషన్లను ఎదుర్కోవడం బ్యాటర్లకు సవాలుగా మారింది. పాకిస్తాన్ 2009 టీ 20 ప్రపంచ కప్ విజయంలో సయీద్ కీలక పాత్ర పోషించాడు.

టెస్ట్ మ్యాచ్‌ల్లో 28 సగటుతో 178 వికెట్లు తీశాడు. అప్పుడప్పుడు బౌలింగ్ యాక్షన్‌లో సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ, అజ్మల్ గొప్ప పాక్ క్రికెటర్లలో ఒక్కడిగా గుర్తింపు పొందాడు. కాగా ర్యాన్ హారీస్ 29 ఏళ్ల వయసులో అరంగేట్రం చేశాడు. అతని ఖచ్చితత్వం, బంతిని స్వింగ్ చేసే సామర్థ్యం అతడ్ని తిరుగులేని టెస్ట్ బౌలర్‌గా నిలిపాయి. గాయాలతో అతని కెరీర్ కాస్త దెబ్బతిన్నప్పటికీ, ఇంగ్లాండ్‌తో జరిగిన 2013 యాషెస్ సిరీస్‌లో 19.58 సగటుతో 24 వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా 27 టెస్టుల్లో 113 వికెట్లు, 21 వన్డేల్లో 44 వికెట్లు తీశాడు. అలాగే క్రిస్ రోజర్స్ 31 సంవత్సరాల ఏజ్‌లో అరంగేట్రం చేశాడు. అతని టెస్ట్ కెరీర్‌లో చాలా సార్లు జట్టులోకి వస్తూ, పోతూ ఉన్నాడు. అయితే 2013లో మాత్రం తనకొచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. మొత్తం 25 టెస్టులు ఆడిన క్రిస్ 42 యావరేజ్‌తో కెరీర్ ముగించాడు.

# అలకరాజ్ అనూహ్య పరాజయం
### ఫ్రాన్స్ చేతిలో ఓటమితో విరిగిన రాకెట్



**ఢిల్లీ:** నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లత స్పెయ్ సంచలనంగా మారిన కార్లోస్ అల్‌కరాజ్ సిన్సినాటి ఓపెనల్‌లో ఘోరంగా పరాజయం చెందాడు. ఈ ఓటమిని ఏ మాత్రం జీర్ణించులోనేకపోయాడు. దీంతో కోర్టులోనే ఈ ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్ తన రాకెటన్‌ను విరగ్గొట్టేశాడు. సిన్సినాటిలో జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్లో రెండో సీడ్ అల్‌కరాజ్ 6-4, 6-7 (5/7), 4-6తో ఫ్రాన్స్‌కు చెందిన గేల్ మోన్‌ఫిల్స్ చేతిలో పరాజయం చవిచూశాడు. తొలుత ఒక రోజు ముందు జరగాల్సిన ఈ మ్యాచ్ వర్షం కారణంగా నిలిచిపోయింది. తొలి సెట్ గెలుపొందగా, రెండో సెట్ టైబ్రేక్‌కు దారితీసింది. ఈ దశలో వర్షంతో మ్యాచ్ ఆగిపోయిన మ్యాచ్ మరుసటి రోజు టైబ్రేక్‌లో పుంజుకుని మ్యాచ్‌ను వరుస సెట్లలోనే ముగించవచ్చని అల్‌కరాజ్ భావించాడు. కానీ 37 ఏళ్ల వెటరన్ మోన్‌ఫిల్స్ పట్లుదలగా ఆడటంతో రెండో సెట్ అతని వశమైంది. అదే జోరుతో ఆఖరి సెట్‌నూ నెగ్గిన మోన్‌ఫిల్స్ ఈ వ న్యా చ్ లో గెలుపొందాడు. దీంతో తన ప్రదర్శన, మ్యాచ్ ఫలితంతో నిరాశ చెందిన స్పెయిన్ స్టార్ అల్‌కరాజ్ తన రాకెట్ బద్దలు కొట్టాడు. తన కెరీర్‌లో ఇదో చైత మ్యాచ్ అని, దీన్ని త్వరగా మర్చిపోయి అమెరికా ఓపెన్‌పై దృష్టిపెట్టాలనుకుంటున్నట్లు చెప్పాడు, కాగా న్యూయార్క్‌లో ఈ నెల 26వ తేదీ నుండి యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోరీన జరగనుంది.




# మహిళల అండర్ 19 టి 20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల
### జనవరి 19న వెస్టిండీస్‌తో భారత్ తొలి మ్యాచ్

**ఢిల్లీ:** మలేషియాలో జరగబోయే మహిళల అండర్ 19 టీ 20 వరల్డ్ కప్-2025 షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆదివారం దీనికి సంబంధించిన షెడ్యూల్ వివరాలను వెల్లడించింది. ఈ టోర్నీ 2025 జనవరి 18వ తేదీ నుండి ప్రారంభమై ఫిబ్రవరి 2వ తేదీన జరిగే ఫైనల్‌తో ముగియనుంది. ఈ మెగా ఈవెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొంటాయి. నాలుగు జట్లు ఓ గ్రూప్‌గా విభజించబడి పోటీలు జరగుతాయి. ఈ టోర్నీ డిఫశ్రీండింగ్ ఛాంపియన్ భారత్ రోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. భారత్ గ్రూప్-ఎలో వెస్టిండీస్, శ్రీలంక, మలేషియాలతో పోటీ పడనుంది. గ్రూప్-బిలో ఇంగ్లండ్, పాకిస్థాన్, ఐర్లాండ్, అమెరికా జట్లు ఉన్నాయి. గ్రూప్-సిలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆఫ్రికా క్వాలిఫయర్, సమోవా దేశాలు పోటీ పడనున్నాయి. గ్రూప్-డిలో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఆసియా క్వాలిఫయర్, స్కాట్లాండ్ జట్లు పోటీ పడనున్నాయి. టీమిండియా జనవరి 19వ తేదీన వెస్టిండీత్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

# టెస్ట్ సిరీస్ దక్షిణాఫ్రికా వశం
### సొంతగడ్డపై వెస్టిండీస్‌కు ఘోర పరాభవం

**ఢిల్లీ:** సొంతగడ్డపై వెస్టిండీస్‌కు ఘోర పరాభం జరిగింది. రసవత్తరంగా జరిగిన రెంటో టెస్టులో దక్షిణఫ్రికా ఘన విజయం సాధించి 1-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలి టెస్టును అతికష్టం మీద డ్రా చేసుకున్న విండీస్ ఈసారి కనీస పోరాటం చేయడంలో వైఫల్యం చెందింది. కగిసో రబడ (3/50), కేశవ్ మహరాజ్ (3/37)ల ధాటికి టాపార్డర్ చేతులెత్తేయగా, టెయిలెండర్లు పట్టుదల ప్రదర్శించారు. అయినా సరే ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. జైడన్ సీల్స్ 27 పరుగులు చేసే సమయానికి మహరాజ్ ఔట్ చేయడంతో 40 పరుగుల తేడాతో తెంబా బావుమా బృందం జయభేరీ మోగించింది. గయాన వేదికగా జరిగిన రెండో టెస్టులో విండీస్ చేజేతులా ఓడింది. 262 పరుగుల ఛేదనలో ఆది నుండి తడబడి మ్యాచ్‌ను వెస్టిండీస్ దక్షిణాఫ్రికాకు అప్పగించేసింది.

రబడ (3/50) బుల్లెట్ బంతులతో హడలెత్తించగా, మహరాజ్ 3/37) మరోసారి తిప్పేశాడు. దాంతో 103 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన వెస్టిండీస్ జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ సమయంలో వెస్టిండీస్‌ను జైడన్ సీల్స్ 27 పరుగులు, గుడకేశ్ మోతీ 45 పరుగులతో ఆదుకున్నారు. వీళ్లు మొండిగా పోరాడి 77 పరుగులు జోడించారు. అయితే మోతీని ఎల్బీగా ఔట్ చేసిన మహారాజ్ సఫారీలకు బిగ్ బ్రేకిచ్చాడు. 27 పరుగులు చేసి తదుపరి పరుగులు చేసేందుకు సిద్ధమైన జైడన్ సీల్స్‌ను మహరాజ్ ఔట్ చేయడంతో 40 పరుగుల తేడాతో తెంబా బవుమా బృందం జయభేరి మోగించింది. కాగా తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను విండీస్ 160 పరుగులతో కట్టడి చేసింది. అనంతరం నంద్ర బర్గర్ (3/49), మల్దర్ (4/32) విజృంభణతో విండీస్ కూడా కుప్పకూలింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో సఫరీ జట్టు భారీ స్కోర్ చేయలేకపోయింది. కైల్ వెర్రెయెన్నె 59 పరుగులు, ఎడెన్ మర్‌క్రమ్ 51 పరుగులతో అర్ధ శతకాలతో రాణించినా మిగతావాళ్లు విఫలమయ్యారు. జైడన్ సీల్స్ (6/61) ఆరు వికెట్లతో చెలరేగడంతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌటయింది.

# ఐపిఒకు బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్

**ముంబై, ఆగస్టు 18:** బజాజ్ ఫైనాన్స్ అనుబంధ సంస్థ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒగా రానుంది. ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం కంపెనీ విలువను రూ.56వేల కోట్ల నుంచి రూ.59వేల కోట్ల మధ్య లెక్కగట్టాలని భావిస్తోంది. ఐపిఒ ద్వారా దాదాపు రూ.7వేల కోట్లు సేకరించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అనేకసంవత్సరాల తర్వాత బజాజ్ గ్రూప్ నుంచి ఐపిఒ రానుంది. ఈ ఐపిఒను సెప్టెంబర్ మొదటి అర్ధభాగంలో తీసుకొచ్చే అవకాశం ఉంది. జూన్‌లో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ ద్వారా రూ.7వేల




కోట్లు సేకరించడానికి సెబీకి ముసాయిదా పత్రాలను దాఖలుచేసింది. ఇందులో రూ.4వేల కోట్ల విలువైన కొత్త షేర్లు, రూ.3వేల కోట్ల ఆఫర్‌ను అమ్మకానికి పెట్టారు. మార్కెట్ రెగ్యులేటర్ ఈ నెల ప్రారంభంలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒకి అనుమతి ఇచ్చింది. ఇష్యూ పరిమాణం రూ.6300 కోట్ల నుంచి రూ.6,600 కోట్లకు ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ మార్కెట్ విలువ వరుసగా రూ.4లక్షల కోట్లు, రూ.2.46 లక్షల కోట్లుగా ఉంది. కోటాక్ మహీంద్రా కేపిటల్, బోఫా సెక్యూరిటీస్, యాక్సిస్ కేపిటల్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, గోల్డ్‌మన్ శాక్స్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్లు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌లుగా ఉన్నాయి. సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్ హౌసింగ్ ఫైనాన్షియర్‌కు న్యాయ సలహాదారుగా ఉన్నారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం నోటిఫై ఇచ్చిన ఎన్బీఎఫ్సీలు మూడు సంవత్సరాలలో స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కావాలి. అంటే బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సెప్టెంబర్ 2025లోపు లిస్ట్ చేయాలి. సెప్టెంబర్ 30, 2022న, ఎన్‌బిఎఫ్‌సిల కోసం స్కేల్ బేస్డ్ రెగ్యులేషన్ కింద 16 ఎన్‌బిఎఫ్‌సిలజాబితాను ఆర్‌బిఐ ప్రకటించింది. ఫ్రేమ్‌వర్క్ ఎన్‌బిఎఫ్‌సిలను బేస్ లేయర్, మిడిల్ లేయర్, అప్పర్ లేయర్, టాప్ లేయర్‌లో వర్గీకరించింది. టాప్ లేయర్‌లో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్‌తో పాటు, జాబితాలో టాటా సన్స్, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్, టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆదిత్య బిర్లా ఫైనాన్స్, షాంఘ్వీ ఫైనాన్స్ ఉన్నాయి. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ కూడా ఐపిఒగా తీసుకొచ్చే అవకాశం ఉంది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ దేశవ్యాప్తంగా 76.5 మిలియన్‌ల కంటే ఎక్కువమంది వినియోగదారులకు అందించే విభిన్నమైన ఎన్‌బిఎఫ్‌సిగా ఉంది. పుణెలో ఉన్న ఇది గృహాలు లేదా వాణిజ్య స్థలాల కొనుగోలు, పునరుద్ధరణ కోసం వ్యక్తులతో పాటు కార్పొరేట్ సంస్థలకు అప్పులు ఇస్తోంది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్‌రూ.91,370 కోట్ల ఆస్తులను కలిగి ఉంది.

# యేడాదిలో పెట్టుబడులు డబుల్ చేసిన స్టాక్స్

**ముంబై, ఆగస్టు 18:** శ్రీ అధికారి బ్రదర్స్ టెలివిజన్ నెట్‌వర్క్ యేడాదిలో 30,759శాతం పెరుగుదల సాధించింది. కార్పొరేట్ డేటాబేస్ ఏస్ ఈక్విటీ ప్రకారం ఆగస్టు 2023న రూ.145 నుంచి ఆగస్టు 2024 నాటికి రూ.447.45కి పెరిగింది. యేడాది క్రితం ఈ స్టాక్‌లో ఇన్వెస్ట్ చేయాలనే దూరదృష్టి ఉన్న ఇన్వెస్టర్లు ఇప్పుడు ఊహకందని లాభాలను సాధించారు. బెంచ్‌మార్క్ ఎన్ఎస్ఇ నిఫ్టీ50 గత యేడాదిలో 24శాతం లాభపడగా, నిఫ్టీ తదుపరి 50 ఇండెక్స్ 63శాతం ర్యాలీ చేసింది. అయితే ఇదే కాలంలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 150, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 సూచీలు కూడా వరుసగా 49 శాతం, 52శాతానికి పెరిగాయి. వైస్రాయ్ హోటల్స్ మైండ్‌బాగ్లింగ్ రిటర్న్‌లను అందించాయి. ఇదే సమయంలో ఈ కంపెనీ షేర్లు రూ.2.40 నుంచి రూ.118.24కి పెరిగాయి. అలాగే షేఖావతి ఇండస్ట్రీస్ స్టాక్స్ కూడా గత యేడాది ఆగస్టు 14న, రూ.0.45గా ఉన్న కంపెనీ షేర్లు ఆగస్టు 13, 2024న 1,627 శాతానికి పెరిగి రూ.7.77కి చేరుకున్నాయి. ఆర్‌బిఎం ఇన్‌ఫ్రాకాన్, స్కై గోల్డ్, ఎలక్ట్రోథర్మ్, సహానా సిస్టమ్, వెబ్‌సోల్ ఎనర్జీ సిస్టమ్, కోర్ డిజిటల్, వీ2 రిటైల్ షేర్లు కూడా ఇదే కాలంలో 600-1,000శాతం పెరిగాయి. దీర్ఘకాలంలో పెట్టుబడిదారులకు తయారీ, ఎలక్ట్రానిక్స్, ఐటి, సేవలు, పునరుత్పాదక, ఆరోగ్య సంరక్షణ, ఇ-కామర్స్, మౌలిక సదుపాయాలు, రియల్‌ఎస్టేట్, వ్యవసాయం, వినియోగం వంటి రంగాల్లో పెట్టుబడి పెడితే మంచి రాబడి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ యేడాదిలో ఒరియానా పవర్, మాక్‌పవర్ సిఎన్‌సి మెషీన్స్, ఆర్ఎస్ సాఫ్ట్ వేర్, యూనిటెక్, శక్తి పంప్‌లు, గాయత్రీ రబ్బర్స్, కెమికల్స్, జోడియాక్ ఎనర్జీ, క్రౌన్ లిఫ్టర్స్, వండర్ ఎలక్ట్రికల్స్, నెట్‌వర్క్ పీపుల్ సర్వీసెస్ టెక్నాలజీస్, కొచ్చిన షిప్‌యార్డ్, ఎస్ అండ్ ఎస్ పవర్ స్విచ్‌గేర్ 500 శాతానికిపైగా రాబడిని అందించాయి. అలాగే బ్రోకరేజ్ విస్తృత మార్కెట్లలో ఇండియన్ హోటల్స్, అశోక్ లేలాండ్, గోద్రెజ్ ప్రాపర్టీస్, కెఇఐ ఇండస్ట్రీస్, పిఎన్‌బి హౌసింగ్, సెల్లో వరల్డ్, కళ్యాణ్ జ్యుయెల్లర్స్, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, ఏంజెల్ వన్, మెట్రో బ్రాండ్‌లు ఇన్వెస్టర్లను ఆకట్టుకున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.



## వాణిజ్యం

# ట్యాక్స్‌లెస్ దేశాలివే..

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** దుబాయ్, అబుదాబి తమ పన్ను స్నేహపూర్వక విధానాలకు ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ వ్యక్తిగత ఆదాయపు పన్ను లేదు. ఇది ప్రవాసులు, వ్యాపారవేత్తలకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతుంది. అటువంటి 17 దేశాల గురించి తెలుసుకుందాం..

ఆంటిగ్వా, బార్బుడా: సున్నా ఆదాయపు పన్ను, సంపద, మూలధన లాభాలు, వారసత్వంపై మినహాయింపులతో ఆంటిగ్వా, బార్బుడా కూడా అంతర్జాతీయ వ్యాపార కంపెనీలకు 50 సంవత్సరాల పన్ను మినహాయింపును అందిస్తాయి. ఇది ప్రధాన పన్ను స్వర్గధామంగా మారింది.అయినప్పటికీ పరిమిత పన్ను ఒప్పందాలు అంటే విదేశీ పెట్టుబడిదారులు ఇప్పటికీ వారి స్వదేశాలలో పన్నులు చెల్లించవలసి ఉంటుంది. సెయింట్ కిట్స్, నెవిస్: నివాసితులకు ఆదాయం, డివిడెండ్‌లు, రాయల్టీలు లేదా వడ్డీపై పన్నులు లేవు. సెయింట్ కిట్స్, నెవిస్‌లను పన్నుస్వర్గధామం. సుందరమైన ద్వీపాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తాయి. బహ్రెయిన్: బహ్రెయిన్ ఎటువంటి ఆదాయపు పన్నును అందించదు. కార్పొరేట్ పన్నులు చమరు, గ్యాస్ రంగానికి మాత్రమే 46శాతం వర్తిస్తాయి. దాని 10శాతం వ్యాట్, పెట్టుబడి ద్వారా నివాసం కోసం ఎంపిక పన్ను ప్రయోజనాలను కోరుకునే వారికి ఆకర్షణీయంగా ఉంటుంది.

యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్: యుఎఇ వ్యక్తిగత ఆదాయం, మూలధన లాభాలు, వారసత్వం లేదా ఆస్తి పన్నులనువిధించదు. ఎఇడి3,75,000 కంటే ఎక్కువ సంపాదించే కంపెనీలకు మాత్రమే తక్కువ 9శాతం కార్పొరేట్ పన్నును కలిగి ఉంటుంది. పన్ను ప్రయోజనాలు, ఆధునిక సౌకర్యాలను అందించడం ద్వారా పెట్టుబడి ద్వారా రెసిడెన్సీని పొందవచ్చు. బహామాస్: దాని వెచ్చని వాతావరణం, విశ్రాంతి జీవనశైలికి ప్రసిద్ధి చెందిన బహామాస్‌కు ఆదాయం లేదా కార్పొరేట్ పన్నులు లేవు. 3శాతం వరకు మాత్రమే టర్నోవర్ పన్ను ఉంటుంది. బెర్ముడా: ఆదాయం లేదా విలువ ఆధారిత పన్నులు లేకుండా, బెర్ముడా కార్పొరేట్ పన్ను




వాటా మూలధన స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. అలాగే ఆస్తి పన్ను వార్షిక అద్దె విలువపై ఆధారపడి ఉంటుంది. కేమాన్ దీవులు: ఎలాంటి ఆదాయం, కార్పొరేట్, విలువ ఆధారిత పన్నులు కేమాన్ దీవులను పన్నుల స్వర్గధామంగా మార్చలేదు. 7.5శాతం స్టాంప్ డ్యూటీ వర్తిస్తుంది. పెట్టుబడితో రెసిడెన్సీని పొందవచ్చు. వనాటు: వ్యక్తిగతఆదాయం, వారసత్వం, మూలధన లాభాలు, మూలధన ఎగుమతులుపై ఎటువంటి పన్నులను అందించకుండా, వనాటు 300 డాలర్ల వార్షిక రుసుముతో 20సంవత్సరాల పాటు కార్పొరేట్ పన్నుల నుంచి కంపెనీలను మినహాయించింది.

# ఆతిథ్య పరిశ్రమ భేష్

**ముంబై, ఆగస్టు 18:** ఆతిథ్య పరిశ్రమలో సందడి వాతావరణం నెలకొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలంలో ఈ రంగంలోని కంపెనీలకు ఒక్కో గది వారీ ఆదాయం 4.8శాతం మేర అధికంగా సమకూరింది. రోజువారీ సగటు రూమ్ ధరల పెరుగుదల ఇందుకు అనుకూలించినట్లు 'జెఎల్ఎల్ హోటల్ మూమెంటమ్ ఇండియా' నివేదిక వెల్లడించింది. కానీ ఈ యేడాది జనవరి-మార్చి త్రైమాసికంతో పోలిస్తే జూన్ త్రైమాసికంలో ఆక్యుపెన్సీ స్వల్పంగా తగ్గినట్లు తెలిపింది. కార్పొరేట్ ప్రయాణాలు తగ్గడాన్ని కారణంగా పేర్కొంది. హోటళ్ల రోజువారీ సగటు రేటు(ఎడిఆర్) గోవాలో స్వల్పంగా క్షీణించగా, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్ మార్కెట్లలో ఎడిఆర్‌లో చెప్పుకోదగ్గ వృద్ధి కనిపించినట్లు, ముఖ్యంగా హైదరాబాద్ ఈ విషయంలో ముందున్నట్లు జెఎల్ఎల్ నివేదిక వెల్లడించింది. హైదరాబాద్ ఆతిథ్య పరిశ్రమలో గదుల సగటు ఆదాయం మిగివలిన నగరాలతో పోలిస్తే మెరుగ్గా నమోదైనట్లు జెఎల్ఎల్ నివేదిక తెలిపింది. క్రితంయేడాది ఇదేకాలంతో పోలిస్తే ఈ యేడాది ఏప్రిల్-జూన్‌లో 11.9శాతం మేర ఆదాయం పెరిగింది. ఆ తర్వాత ఢిల్లీలో 11.8శాతం, బెంగళూరులో 10.4శాతం చొప్పున వృద్ధి నమోదైంది. క్రితం యేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే ఆక్యుపెన్సీ రేటు స్థిరంగా ఉంది. రోజువారీ సగటు ధరల పెరుగుదలే రూమ్ వారీ సగటు ఆదాయంలో వృద్ధికి తోడ్పడింది.



# నెట్‌వర్కింగ్ దిగ్గజం 'సిస్కో'లో లేఆఫ్స్!

**ముంబై, ఆగస్టు 18:** జీతాల పెంపు, ప్రమోషన్లు అంటూ ఎన్నో ఆశలు పెట్టుకున్న టెక్కీల పరిస్థితి నానాటికీ ఇబ్బందికరంగా మారుతోంది. స్టార్టప్‌ల నుంచి మల్టీ నేషనల్ కంపెనీల వరకు ఎప్పుడు లేఆఫ్ ఇస్తాయో తెలియని సందిగ్ధం నెలకొందఇ. రోజులు గడుస్తున్నా ఈ విషయంలో మాత్రంఎటువంటి మార్పు కనిపించడంలేదు. ఖర్చులు తగ్గింపు, ఎఐ వంటి ఇతరటెక్నాలజీల్లో పెట్టుబడుల సాకుతో ఆయా సంస్థలు ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి. ఈ పోకడ కాస్తా కొత్తగా ఐటి రంగంలోకి రావాలనుకునే వారిలో భయాందోళక కలిగిస్తోంది. నెట్‌వర్కింగ్ దిగ్గజం సిస్కో తన గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో 7శాతం మందిని తొలగించనున్నట్లు ప్రకటించి షాక్ ఇచ్చింది. సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీలపై దృష్టిసారంచడమే ఇందుకు కారణమని తెలిపింది. ఆ రంగాలలో అధిక వృద్ధిని సాధించవచ్చు అని తాము భావిస్తున్నట్లు పేర్కొంది. ఇప్పటికే ఒసారి ఉద్యోగులపై వేటు వేయగా ఈ యేడాదిలో ఇది రెండో సారి కావడం విశేషం. తొలగించనున్న ఉద్యోగుల సంఖ్యను సిస్కో అధికారికంగా వెల్లడించలేదు. అయితే కంపెనీకి ప్రపంచ వ్యాప్తంగా 84,900 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో 7శాతం అంటే దాదాపు 6వేల మందిపై దీని ప్రభావం ఉండనుంది. గతంలో ఫిబ్రవరిలోనూ 4వేల మందికి కంపెనీ వీడ్కోలు పలికింది. సంస్థ త్రైమాసిక ఆదాయం కూడా 10శాతం మేర క్షీణించడంతో ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఏఐ స్టార్టప్స్‌లో పెట్టుబడులు పెట్టడానికి జూన్‌లో ఇప్పటికే ఒక బిలియన్ డాలర్లను సిస్కో కేటాయించింది. సైబర్‌సెక్యూరిటీ సంస్థ స్లంక్‌ను 28 బిలియన్ డాలర్లకు ఇటీవలే కొనుగోలు చేసింది. పునర్ నిర్మాణంలో భాగంగా తన సెక్యూరిటీ, నెట్‌వర్కింగ్, కొలాబరేషన్ విభాగాలను కలిపి ఒకే సంస్థగా మార్చాలని భావిస్తోంది. ఈ మేరకు తన ప్రణాళికలను ఎస్ఇసి ఫైలింగ్‌లో వెల్లడించింది. ఈ విషయం తెలుసుకున్న ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.